ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
రాజమహేంద్రవరం
fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
10-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 312 పేజీలు: 12 వెల: 6.50

రాయితీలకంటే ఆ రెండు దేశాలు విలీనమే మేలు: ట్రంప్

5లో

బంగ్లాదేశ్‌లో చిన్మయ్ కృష్ణదాస్‌పై మరో కేసు

# రోడ్ల అభివృద్ధికి పిపిపి

## రహదారుల ఆధునీకరణపై సిఎం ఫోకస్



**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని నగర పాలక సంస్థల పరిధిలో రహదారుల మరమ్మత్తులు, నిర్వాహణ, నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.ఎక్స్ వేదికగా ఆయన తెలిపిన సమాచారాన్ని అనుసరించి పిపిపి విధానంలో రహదారుల అభివృద్ధిని చేపడతారు.16 నగరపాలక సంస్థల్లో మొదటి విడతగా 642 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధికి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు రూపొందిస్తున్నారు. విశాఖలో అత్యధికంగా 253 కిలోమీటర్లు మిగతా చోట్ల కనిష్ఠంగా 5, గరిష్ఠంగా 83 కిలోమీటర్ల మేర రోడ్లు అభివృద్ధి చేయనున్నారు. ప్రభుత్వ ఆమోదం లభించగానే టెండర్లు పిలుస్తారు.

పిపిపి విధానంలో టెండర్లు దక్కించుకున్న ఖాతాదారులు రోడ్ల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి తద్వారా వాటిపై పదేళ్లలో వచ్చే ఆదాయం తీసుకునేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది. ఇతరత్రా రుసుములపై సైతం వారికే హక్కు ఉంటుంది. రోడ్ల అభివృద్ధితో పాటు పదేళ్ల వరకు వాటి నిర్వహణ బాధ్యత కూడా కాంట్రాక్టర్లుకు ఉంటుంది. రోడ్డు నిర్వహణ సమయంలో కాంట్రాక్టరులే ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్లుపై ఏర్పడే సమస్యల బాధ్యతను వారికే వస్తుంది. గత పాలకుల అలసత్వంతో ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణ రహదారులు అస్తవ్యస్థంగా తయారయ్యాయి. నిత్యం రద్దీగాఉండే రోడ్లు గుంతలమయంగా మారి జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే చాలు గోతులు ఎక్కడున్నాయో తెలియక వాహనదారులు బారిన పడుతున్నామని వాహనదారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్లక్ష్యం పట్టణ, గ్రామాల్లో అధ్వానంగా తయారైన రహదారులను పిపిపి విధానంలో అభివృద్ధి చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా వాహనాల పార్కింగ్ స్థలాలపై వచ్చే ఆదాయ పట్టణ స్థానిక సంస్థల్లో కీలకమైన రహదారుల నిర్వహణను గత ప్రభుత్వం గాలికొదిలేసింది. కొన్నిచోట్ల పాలకవర్గం, అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేసినా బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు హడలిపోయారు. దీంతో పురపాలక, నగరపాలక సంస్థల్లో రోడ్లన్నీ గోతులమయమయ్యాయి.ప్రతి నగర పాలక సంస్థలో కచ్చితంగా రోడ్లు నిర్మించే సమయంలోనే వర్షపు నీరుపారుదల,డ్రైనేజీ వ్యవస్థలపై దృష్టిపెట్టే దిశలో ఆదేశాలు ఇచ్చినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు.

రహదారులు బాగుండి రవాణా వ్యవస్థ బాగున్నప్పుడే నగరాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇక సిఎం చంద్రబాబు వెల్లడించినట్లు రాష్ట్రంలో ఇలా అభివృద్ధి చేసేందుకు ఎంపికచేసిన మొత్తం 642. 90 కిలోమీటర్ల రోడ్లలో విశాఖపట్నంలోనే అత్యధికంగా 253.05 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. ఆ తర్వాత నెల్లూరులో 83 కిలోమీటర్లు, గుంటూరులో 60 కిలోమీటర్లు, కాకి

>>2



## సిరియా అధ్యక్షుడు అసద్‌కు రష్యాలో ఆశ్రయం!

**మాస్కో, డిసెంబరు 9:** సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు రాజకీయ ఆశ్రయం కల్పించినట్లు రష్యా ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నిర్ణయానికి అధ్యక్షుడు పుతిన్ వ్యక్తిగతంగా ఆమోదం తెలిపినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. తిరుగుబాటుదళాల ఆక్రమణతో సిరియాను వీడిన అసద్ రష్యాకు వలసపోయాడన్న వార్తల నేపథ్యంలో పుతిన్ ప్రభుత్వం దీనిపై స్పష్టతనిచ్చింది. అసద్ ప్రస్తుతం ఏ ప్రదేశం ఉన్నాడనే విషయం రష్యా అధ్యక్షభవనం వెల్లడించలేదు. అయితే పుతిన్ అసద్‌ల మధ్య మాత్రం ఎలాంటి భేటీ జరగలేదని క్రెమ్లిన్ ప్రతినిధి

>>2

## రిజర్వుబ్యాంకు కొత్త గవర్నర్‌గా సంజయ్‌మల్హోత్రా

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారతీయ రిజర్వుబ్యాంకు కొత్త గవర్నర్‌గా రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్‌మల్హోత్రా నియమితులయ్యారు. ప్రస్తుత గవర్నర్ శక్తి కాంతదాస్ పదవీకాలం మంగళవారంతో ముగియనున్నది. దీనితోకేంద్రం తదుపరి గవర్నర్‌ను నియమించింది. 2018లో ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలుచేపట్టిన శక్తికాంతదాస్ పదవీకాలం 2021లోనే ముగియగా కేంద్రం మరో మూడేళ్లు పొడిగించింది. ఈ గడువు కూడా డిసెంబరు పదవ తేదీతో ముగుస్తుండటంతో కొత్త గవర్నర్‌ను నియమించడానికికేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది.

మల్హోత్రా ఆర్‌బిఐకి 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. డిసెంబరు 11నుంచి మూడేళ్ల కాలంపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకు, ఎడిబి, ఎన్డీబీ, ఎఐఐబిల్లో గవర్నర్‌గా కొనసాగారు. తమిళనాడుప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శి పరిశ్రమలు, ప్రత్యేక కమిషనర్ రెవెన్యూ, కార్యదర్శి రెవెన్యూ విభాగాల్లో సేవలందించారు. భువనేశ్వర్‌లో జన్మించిన సంజయ్ ఢిల్లీ విశ్వవిద్యాయంలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలలో హిస్టరీలో బ్యాచులర్స్, మాస్టర్స్ డిగ్రీ చేసారు. శక్తికాంతదాస్ ఇటీవల 2024లో గ్లోబల్ ఫైనాన్స్ టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా ఎన్నికైన సంగతి తెలిసిందే. సంజయ్ మల్హోత్రా 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి. ఐఐటి కాన్పూర్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన



ఆయన అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీనుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ అభ్యసించారు. విద్యుత్, ఆర్థికపన్నులు, ఇనఫర్మేషన్ టెక్నాలజీ, మైన్స్ తదితర రంగాల్లో 30 సంవత్సరాలకుపైగా సర్వీసు చేసారు.

ప్రస్తుతం కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖలోని రెవెన్యూ విభాగం కార్యదర్శిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల్లో ఆర్థిక, పన్నులపరంగా అపారమైన అనుభవం కలిగిన మల్హోత్రా ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన విధాన రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు. మల్హోత్రా ఈనెల 11వ తేదీ బాధ్యతలు స్వీకరిస్తారని కేంద్రం ప్రకటించింది. ద్రవ్యోల్బణకట్టడి, ఆర్థికవృద్ధి మందగమనం తదితర సవాళ్లమధ్య మల్హోత్రా నియామకం కీలకంగా మారింది.మల్హోత్రా ప్రస్తుతం ఆర్థికశాఖలో రెవెన్యూవిభాగం కార్యదర్శిగా ఉన్నారు.



## ధాన్యం సొమ్ము 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో జమ

### పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**శ్రీకాకుళం (లావేరు), డిసెంబరు 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులందరికీ సంక్రాంతి ముందే వచ్చింది. ధాన్యాన్ని సేకరించిన 24 నుంచి 48 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. దళారులకు ధాన్యాన్ని విక్రయించుకోవద్దు. ప్రతి గింజా కొంటాం. మీ ఇబ్బందులు చూసి కొనుగోలు నిబంధనల్లో రైతుకి పూర్తి ప్రయోజనం కలిగేలా మార్పులు చేయాలని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారని పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం బుడుమూరు గ్రామపంచాయతీ కలిశెట్టి గూడెంలో సోమవారం మధ్యాహ్నం ఆయన పర్యటించారు. అక్కడే ధాన్యం కొనుగోలు కేంద్రం పనితీరును స్వయంగా పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల దృష్ట్యా తేమ శాతం పెంచాం. ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం. రైతుల్లో ధైర్యం నింపేలా వారి దగ్గరకు వెళ్తున్నాం. 17 శాతానికి మించి తేమ ఉంటే ధాన్యం కొనక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారంతో వాటిలో మార్పులు చేసి ధాన్యంలో 24-25 తేమ శాతం ఉన్నా కొనుగోలు చేయాలని ఆదేశాలిచ్చామన్నారు.

శ్రీకాకుళంలో రూ.40 కోట్లతో ధాన్యాన్ని ఆరబెట్టి ఎండ బెట్టే పరిశ్రమను నెలకొల్పుతామని, ఉత్తరాంధ్ర జిల్లాల రైతులకు ఈ పరిశ్రమ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో మడ్డువలస, తోటపల్లి కాలువలను ఆధునీకరించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. వాట్సాప్‌లో రైతు హాయ్ అని పెడితే వ్యవసాయ శాఖకు సంబంధించిన మొత్త సమాచారం అందేలా ఏఐ టెక్నాలజీని రూపొందించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించుకుంటే సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నులను ఒక్క శ్రీకాకుళం జిల్లా నుంచే సేకరిస్తున్నామని మనోహర్ చెప్పారు. శ్రీకాకుళం జిల్లానుంచి వలసల నివారణ ధ్యేయంగా పని చేస్తామని స్పష్టం చేశారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో సాగునీటి కష్టాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తొలగిస్తే రైతుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కోరారు.

తోటపల్లి, నారాయణపురం, మడ్డువలస కాలువలను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌లు మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో రైతులకు ధాన్యం కొనుగోలు కింద రూ.36 కోట్లు వారి అకౌంట్లలో జమ చేశామని దాదాపు 1.1 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని వివరించారు.

ఈ నెల 11వ తేదీ నుంచి వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఆ తర్వాత కోతలు, నూర్పులు చేయాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పూర్తి స్థాయిలో గోనెలు, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి కోరాడ త్రినాధస్వామి, సివిల్ సప్లయ్ కార్పోరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, పౌరసరఫరాల శాఖ అధికారులు, బెజ్జపురం యూత్ క్లబ్ ఛైర్మన్ ప్రసాదరావు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పేషీకి బెదరింపు కాల్స్!

**విజయవాడ, డిసెంబరు9, ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను చంపేస్తామని హెచ్చరిస్తూ ఓ ఆగంతకుడి నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నట్లు జనసేన పార్టీ కార్యాలయం వెల్లడించింది. డిప్యూటీ సిఎం పేషీ అధికారులు సైతం విషయం తెలిపారు. పేషీ సిబ్బంది బెదిరింపు కాల్స్, మెసేజులను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. బెదిరింపు కాల్స్ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఈ వ్యవహారంపై పోలీసు అధికారులు వెంటనే రంగప్రవేశం చేసి టవర్ లోకేష్‌ను ట్రెస్ చేసే పనిలో పడ్డారు.ఈఅంశంపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చాలా నిబ్బరంగా,గాంభీర్యంగా ఇటువంటి కాల్స్‌కు భయపడేది లేదని,ఇటువంటి వాటి విషయంలో ఆందోళన చెందనవసరంలేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం.పవన్‌కు బెదిరింపు కాల్స్ నేపథ్యంలో హోంశాఖ అప్రమత్తమైంది. ఆయన భద్రత సిబ్బంది అలెర్ట్ అయ్యారు.

పవన్‌కు కాల్స్ ఎక్కడి నుంచి వచ్చాయి తదితర అంశాలను సైబర్ క్రైమ్ పరిధిలో పోలీసులు విచారిస్తున్నారు.పవన్‌కు వచ్చిన ఈ కాల్స్ ఆకతాయిలు చేసినవా, లేక ఇతర విద్వేషక శక్తులు చేసాయా? అనే దిశలో దర్యాప్తు ప్రారంభమైందంటున్నారు. ఇటీవలే రేషన్ మాఫియాపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తీవ్ర చర్యలు తీసుకున్నారు. పవన్ స్వయంగా కాకినాడ పోర్టుకు వెళ్లి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని

>>2



## ఎపి నుంచి బిజెపి ఎంపి అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** మూడు రాష్ట్రాల్లో ఖాళీ అయిన రాజ్యసభ అభ్యర్థుల జాబితాను బిజెపి ప్రకటించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్.కృష్ణయ్యకు అవకాశం కల్పించింది.గతంలో వైఎస్సార్సీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఆర్.కృష్ణయ్య,

>>2

## మరో వారం పాటు ఒక మోస్తరు వర్షాలు

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోఅల్పపీడనం ప్రభావంకారణంగా మరో వారం రోజులపాటు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని, రాగల 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉన్నట్లుపేర్కొంది. బుధవారం నాటికి శ్రీలంక, తమిళనాడు తీరాలకు చేరే అవకాశం ఉందని తెలిపింది. డిసెంబర్ 15 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని

>>2

## ఆరు నెలల పాలనపై సమీక్షలు

### 11, 12 తేదీల్లో కలెక్టర్ల సదస్సులు

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తవుతోంది. ఈ ఆరు నెలల పాలనపైన కూటమి నేతలు సమీక్షకు సిద్ధమయ్యారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించే దిశలో కార్యచరణ చేపడుతున్నారు. ప్రభుత్వ అర్ధసంవత్సర అబివృద్ధితో పాటు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇతర విషయాల్లో ప్రజలకు మంత్రులు, ప్రజలు ఏ మేరకు అవగాహన కలిగించారనే దిశలో ఆయన తెలుసుకునే దిశలో అడుగులు వేస్తున్నారు. తదనుగుణంగా ఇకపై కార్యచరణ ఎలా ఉండాలనే దిశలో అడుగులు వేస్తారు.ఇకపై ఆయన తీసుకునే ప్రతి నిర్ణయం అత్యంత వ్యూహాత్మకంగా ఉంటుందంటున్నారు. పరిపాలనలో టిడిపి మార్కు కచ్చితంగా ఉండాలి, ఇది ప్రజా ప్రభుత్వం అనే విశ్వాసం పెరగాలనే దిశలో ఆయన అడుగులు వేయాలని చంద్రబాబు వ్యాఖ్యానిస్తున్నారు.గత ప్రభుత్వంలో జరిగిన అంశాలు,రంగాల వారిగా ఆర్థిక పరిస్థితి, ఎదురవుతున్న ఇబ్బందులపై సిఎం చంద్రబాబు ఏడు శ్వేత పత్రాలు విడుదల చేసారు.వీటిపై ప్రజలకు ఎంత మేరకు అవగతమైందనే దిశలోను సిఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు.

అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గాల వారీగా తన ప్రణాళికల అమలుకు సిద్ధంఅవుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే కసరత్తు తుది దశకు చేరుకుంది. దీని ద్వారా ఎమ్మెల్యేలకు టాస్క్ ఫిక్స్ చేస్తున్నారు. ఈ ప్రణాళికలు అమలు జరిగితే వచ్చే ఎన్నికల నాటికి రాజకీయంగా ఇది కీలక మలుపు కానుంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరు నెలల పాలన పూర్తవుతున్న వేళ కొత్త లక్ష్యాలు నిర్దేశించే చర్యల్లో భాగంగా ఈనెల 11, 12 తేదీల్లో కలెక్టర్ల సదస్సుకు నిర్ణయించారు. రెండు రోజుల షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేసారు. ఈ సారి సదస్సులో గతం కంటే భిన్నంగా సిఎం చంద్రబాబు కీలక ఆవిష్కరణలను సిద్ధం అవుతున్నారు. ఈ సారి రాష్ట్ర స్థాయి నుంచే కాకుండా జిల్లా, నియోజకవర్గ స్థాయి విజన్ డాక్యుమెంట్లను చంద్రబాబు ప్రకటించనున్నారు.

వీటి అమలు పైన కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధాలు ఉన్న శాఖల్లో ఈ ఆరు నెలల కాలంలో వచ్చిన మార్పు..తీసుకురావాల్సిన మార్పులపైన చర్చించనున్నారు. అదే సమయంలో వ్యవసాయం, నీటి పారుదల అంశాల పైన ప్రత్యేకంగా చర్చించనున్నారు. ఇక, భూముల పైన పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తుండటంతో భూ రికార్డుల పరిశీలన.. ఫిర్యాదుల పరిష్కారంపైన ప్రభుత్వం కీలక సూచనలు చేసే అవకాశంకనిపిస్తోంది. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ సైతం అధికారులకు పలు సూచనలు చేయనున్నారు. ప్రభుత్వ

>>2

## విజయసాయిపై కేసులు

### హోంమంత్రి అనిత



**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సంపదను జగన్ అండ్ కో దోచుకున్నారని అనిత తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి విజయసాయి రెడ్డిది కాదని అన్నారు. విజయసాయి రెడ్డిపై తప్పకుండా కేసులు నమోదు చేస్తామని, కూటమి ప్రభుత్వం మధ్య చిచ్చు పెట్టేవిధంగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని తెలిపారు.

చేసిన తప్పులు బయటపడుతున్నాయనే భయంతో వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి ఇష్టానుసారం మాట్లాడుతున్నారని అనిత మండిపడ్డారు. స్థాయి, వయసు మరిచిపోయి చిల్లరగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. చంద్రబాబును విమర్శించినా... తమకు, పవన్ కల్యాణ్‌కు మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నించినా విజయసాయిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పద్ధతిగా మాట్లాడాలని హితవు పలికారు. తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసుకోవాలని విజయసాయి ధైర్యంగా చెప్పాలని అనిత

>>2

## టీచర్ ఎమ్మెల్సీగా బొర్రా గోపిమూర్తి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన మండలి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికల్లో యుటిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపి మూర్తి ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించారు. సోమవారం స్థానిక జెఎన్టియూ కాకినాడ ప్రాంగణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్, రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 14 టేబుళ్లపై ఉదయం 8 గంటలకుప్రారంభమైన ఓట్లలెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 1 గంటకే పూర్తయ్యింది. ఈ ఎన్నికల్లో మొత్తం పోలైన 15,494 ఓట్ల లెక్కింపులో 814 చెల్లని ఓట్లు పోనూ మిగిలిన 14,680 ఓట్లలో బొర్రా గోపిమూర్తికి 9,165 ఓట్లు తొలి రౌండ్‌లోనే లభించాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన ఇతర అభ్యర్థులు గంధం నారాయణ రావుకు 5,259, దీపక్‌పులుగుకు 102, నామన

>>2



## సిఆర్‌డిఎ బిల్డింగ్ డిజైన్ ఎంపిక గడువు పొడిగింపు

**విజయవాడ, డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో ప్రభుత్వం సిఆర్‌డిఎ భవనాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని భావిస్తోంది. ఈ భవనం డిజైన్లపై ప్రజాభిప్రాయ సేకరణకు అవకాశం ఇచ్చింది. ఎక్కువ మంది 4వ డిజైన్ బాగుందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజాగా మళ్లీ 14వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణకు గడువు పొడిగించారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు? ఇంకా ఓటింగ్‌లో పాల్గొనని వారు సిఆర్‌డిఎ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి నచ్చిన డిజైన్‌ను ఎంపిక చేయాలని అధికారులు కోరారు. వెబ్‌సైట్ లింక్ ద్వారా ఓటింగ్‌లో పాల్గొనవచ్చని అధికారులు సూచించారు.

అమరావతిలో నిర్మించ తలపెట్టిన సిఆర్‌డిఎ భవనం ఎలా ఉండాలనే దానిపై.. అధికారులు అభిప్రాయ సేకరణ నిర్వహించారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సిఆర్‌డిఎ వెబ్‌సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహిం

>>2



సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న ప్రధాని మోడీకి కరవాలం అందజేస్తున్న సిఎం భజన్‌లాల్ శర్మ

# ఆరు నెలల పాలనపై సమీక్షలు

>> నిర్ణయాలు మరింత పక్కాగా అమలయ్యేలా ఈ రెండు రోజుల సదస్సు ద్వారా ప్రభుత్వం కార్యాచరణ ఖరారు చేయనుంది. నియోజకవర్గాల విజన్ విడుదల చేయటం ద్వారా ఎమ్మెల్యేలు.. అధికారులు సమిష్టిగా అమలు కోసం ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో, రాజకీయంగానూ ఈ విజన్ ఆవిష్కరణ ఆసక్తి కరంగా మారుతోంది. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్‌తో పాటుగా సచివాలయాల సేవల ప్రక్షాళన పైన కొత్త నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. గ్రామాల్లో సౌకర్యాల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలు గురించి కలెక్టర్లకు మార్గదర్శకం చేయనున్నారు. రెండో రోజు సదస్సులో జిల్లా ఎస్పీలను భాగస్వాములను చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు, డ్రగ్స్ కట్టడి చర్యలు, బెల్టు షాపుల నియంత్రణ, ఉచిత ఇసుక పర్యవేక్షణ వంటి వాటి పైన సమీక్ష చేయనున్నారు. తొలి కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన అజెండా అమలు పైన చర్చ జరగనుంది. అదే విధంగా అభివృద్ధి, సంక్షేమం పైన ఈ సమావేశంలో ప్రభుత్వం అధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ వాగ్దానాల్లో భాగంగా గ్యాస్ సిలెండర్ల(దీపం-2)ను అమలులోకి తీసుకుని వచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కసరత్తు ప్రారంభించారు. ఎన్నికల వాగ్దానానికి తగినట్లుగానే పెన్షన్‌లను నెలకు రూ. 4వేలకు పెంచారు. ఇసుక, డ్రగ్స్, మద్యం మాఫియా అంశాలపై చంద్రబాబు సీరియస గానే ఉన్నారంటున్నారు. ఇందులో పార్టీ పెద్దల ప్రమేయంపై ఆయన నేరుగానే హెచ్చరించారు. అయిన ప్పటికి రూటు మార్చని వారిపై ఆయన అసహనంతో ఉన్నారు. వారి విషయంలో సహకరించే అధికారులపైన ఆయన కీలక నిర్ణయం తీసుకుంటారంటున్నారు.

# విద్యార్థినిపై పెట్రోలు పోసిన ప్రేమోన్మాది

## తీవ్ర గాయాలతో ఇంటర్ విద్యార్థిని మృతి

**నందికొట్కూరు,డిసెంబరు 9,ప్రభాతవార్త:** తనను ప్రేమించలేదని ఇంటర్మీడియెట్ విద్యార్థినిపై ఓ ప్రేమోన్మాది పెట్రోలు పెట్రోలుపోసి నిప్పంటించి తానునిప్పటించుకొని తీవ్రగాయాలు గురి అయ్యాడు. ఈ సంఘటన నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో సోమవారం తెల్లవారుజామున జరగగా ఇందులో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందింది. వెల్దుర్తి మండలం రామళ్ళకోటకు చెందిన పద్మశాలి రామలక్ష్మి కుమార్తె లహరి (17) తండ్రి చిన్నప్పుడే మృతిచెందడంతో తల్లి పుట్టినిల్లు అయిన నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డినగర్‌లో తన అవ్వతాతలతో ఉంటు స్థానిక శ్రీనంది జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరంచదువుతున్నది. వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన రాఘవేంద్ర గత కొంతకాలంగా ప్రేమపేరుతో లహరిని వేదిస్తుండడంతో దీనిని లహరి తిరస్కరించినా వెంటాడుతు ఉన్మాదిగా మారి ఆమెపై కసిపెంచుకొని తుదముట్టించేందుకు ప్రణాళికతో నందికొట్కూరు చేరుకొని తెల్లవారుజామున లహరి చదువుకుంటున్న గదిలోకి ప్రేమోన్మాది రాఘవేంద్ర ప్రవేశించి ప్రేమ విషయంమై గొడవపడి అనంతరం లహరిపై పెట్రోలు పోసి నిప్పింటించి తనపై కూడ పెట్రోలు పోసుకొని తగులపెట్టుకున్నాడు. మంటలకు తాళలేక కేకలు వేయడంతో చుట్టు ప్రక్కల వారు వచ్చి కాపాడేలోగా లహరి అక్కడికక్కడే మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన నిందుతుడిని చికిత్సనిమిత్తం జిల్లా వైద్యశాలకు తరలించారు. మృతురాలి అవ్వ తాతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామని ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ తెలిపారు.

# రోడ్ల అభివృద్ధికి పిపిపి

>> నాడలో 39 కిలోమీటర్లు, విజయనగరంలో 33 కిలోమీటర్లు, చిత్తూరులో 29 కిలోమీటర్లు, కడపలో 28 కిలోమీటర్లు, అనంతపురంలో 21 కిలోమీటర్లు, తిరుపతిలో 19 కిలోమీటర్లు, విజయవాడలో 17 కిలోమీటర్లు, శ్రీకాకుళంలో 12 కిలోమీటర్లు, మచిలీపట్నంలో 11 కిలోమీటర్లు ఉన్నాయి. అలాగే కర్నూలు,, రాజమండ్రిలో 7 కిలోమీటర్ల చొప్పున, ఏలూరులో 5 కిలోమీటర్లు ఉన్నాయి. పిపిపి పద్ధతిలో నిర్మిస్తున్నందున ఈ రోడ్లకు టోల్ ట్యాక్స్ వసూలు చేసే అవకాశం ఉంది.

**టిటిడిని అభినందించిన సిఎం చంద్రబాబు**

కార్తీక బ్రహ్మోత్సవాలను తిరుచానూరులో విజయవంతం చేయడం పట్ల సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం టిటిడిని అభినందించారు. ఎక్స్ వేదికగా అభినందనలను పోస్ట్ చేస్తూ .. తిరుచానూరులో పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల దివ్య వైభవాన్ని వీక్షించడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్రమైన పండుగ అమ్మవారి అనంతమైన అనుగ్రహానికి ప్రగాఢ చిహ్నంగా పనిచేస్తుందన్నారు. ఆధ్యాత్మిక ఉత్సాహంతో, మన సంప్రదాయాలు ఉట్టిపడేలా జరిపారన్నారు. టిటిడి ప్రణాళికాబద్ధంగా ముందు చూపుతో ఏర్పాట్లు చేసుకుని, క్షేత్ర స్థాయిలో అమలు చేయడం వల్ల భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు అందేలా చేశారని సిఎం అభినందించారు. ఈ ఏడాది తిరుచానూరులో వార్షిక బ్రహ్మోత్సవాలు నవంబరు 28న ప్రారంభమై డిసెంబరు 6 న ముగిశాయి. పంచమీ తీర్థం సందర్భంగా పవిత్ర పద్మ పుష్కరిణిలో వేలాది మంది భక్తులు పంచమి తీర్థ స్నానం ఆచరించేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఓ శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి యంత్రాంగం, జిల్లా పోలీసులు, తిరుచానూరు పంచాయతీ అధికారులు సమన్వయంతో భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పారిశుధ్యం, క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి పలు ఏర్పాట్లు చేశారు. టిటిడి చేసిన ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేయడం పట్ల సిఎం చంద్రబాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# డిప్యూటీ సిఎం పేషీకి బెదరింపు కాల్స్!

>> పట్టుకున్నారు. సముద్రం లోపలికి వెళ్లిన ఓడలో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసులు నమోదు చేయించారు. ఈ సంఘటన తర్వాతే ఆయన పేషీకి బెదిరింపు కాల్స్ వచ్చాయంటున్న జెఎస్పీ వర్గాల అభియోగాలకు పోలీసులు ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఈ బెదిరింపుల వ్యవహారంలో రేషన్ అక్రమ రవాణా మాఫియా హస్తం ఏమైనా ఉందా? అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరిపే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్‌పై హోంమంత్రి అనిత డిజిపి ద్వారకా తిరుమలరావుతో మాట్లాడారు. ఆగంతుకుడి నుంచి పవన్ కల్యాణ్ పేషీకి రెండుసార్లు కాల్స్ వచ్చాయని అనితకు డిజిపి వివరించారు. ఆగంతకుడిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపిని హోంమంత్రి అనిత ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్‌పై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగానే స్పందిస్తున్నారు.. మెసేజ్‌లు, ఫోన్ కాల్స్ వివరాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఘటనపై చర్యలు తీసుకోవాలని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలంటూ హోంమంత్రి ఆదేశాలు జారీ చేశారు. దీని వెనక ఎవరు ఉన్నా వదిలిపెట్టేది లేదని ఆమె హెచ్చరికలు జారీ చేశారు. హోంమంత్రి ఆదేశాల మేరకు ఫోన్ కాల్స్ ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై సైబర్ క్రైమ్ పోలీసులు దృష్టి సారించారు.

# గడువు పొడిగింపు

>> చగా.. వారం రోజుల్లో 9,756 మంది తమ అభిప్రాయాన్ని చెప్పారు. 4వ డిజైన్‌కు 3 వేల 354 మంది ఓటు వేశారు. ప్రజల అభిప్రాయాలను అధికారులు సిఆర్‌డిఎ వెబ్‌సైట్‌లో ఉంచారు.

సిఆర్‌డిఎ ప్రాజెక్టు ఆఫీసు బిల్డింగ్ ఎలా ఉండాలనే దానిపై అధికారులు వెబ్‌సైట్ ద్వారా పోలింగ్ నిర్వహించారు. ఈ మేరకు సిఆర్‌డిఎ కమిషనర్ భాస్కర్ కాటమనేని ఇటీవల ప్రకటన విడుదల చేశారు. రాజధాని నిర్మాణంలో ప్రజలను భాగస్వాములు చేయాలనే మౌలిక అంశాన్ని అమలులో పెడుతున్నట్లు కమిషనర్ వివరించారు.

ప్రతి అంశాన్ని ప్రజలకు నచ్చిన విధంగా.. వారి ఆమోదంతో చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని సిఆర్‌డిఎ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణం సైతం ఎలా ఉండాలనే దానిపై ప్రజలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. అందు కోసం పది ఆకర్షణీయమైన డిజైన్లను రూపొందించి వెబ్‌సైట్‌లో ఉంచామని చెప్పారు. ప్రజలు తమకు నచ్చిన డిసైన్ మీద క్లిక్ చేసి ఓటు చేయాలని అధికారులు కోరారు. మెజార్టీ ఓట్ల ఆధారంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. మెజార్టీ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వివరించారు. వీటిపై ఓటింగ్‌ను డిసెంబర్ 6వ తేదీ వరకు నిర్వహించారు.




పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి ఎంపీలతో కలిసి నిరసనలో పాల్గొన్న కూటమి లోక్‌సభపక్ష నేత రాహుల్ గాంధీ

# నటి జత్వాని కేసులో విద్యాసాగర్‌కు బెయిల్

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబై సినీ నటి జత్వాని ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసులో వైకాంగ్రెస్ నేత కుక్కల విద్యా సాగర్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను ఎపి హైకోర్టు సోమవారం మంజూరు చేసింది. కాగా ఎపిలో సంచలనం సృష్టించిన జత్వాని కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు, వైఎస్సార్సీ నేత కుక్కల విద్యాసాగర్‌కు ఎట్టకేలకు బెయిల్ మంజూరైంది. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని నిందితుడు కుక్కల విద్యాసాగర్ పిటిషన్ దాఖలు చేశాడు. జత్వానీ, పోలీసుల తరుపున న్యాయవాది నర్రా శ్రీనివాస్, పిపి లక్ష్మీ నారాయణ కోర్టులో వాదనలు వినిపించారు. బెయిల్ మంజూరు చేస్తే నిందితుడు కేసును ప్రభావితం చేస్తారని తెలిపారు. నిందితుడు తరుపున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. నిందితుడు ఇప్పటికే 76 రోజులుగా జైలులో ఉన్నాడని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు పూర్తి అయ్యాయి. దీంతో ఈ కేసుపై తీర్పును హైకోర్టు సోమవారం నాటికి వాయిదా వేసింది. ఈరోజు విచారణ జరిపిన న్యాయస్థానం విద్యాసాగర్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఏపీలో సంచలనంగా మారిన ముంబై నటి కాదంబరి జత్వానీని వేధించిన కేసులో వైకాంగ్రెస్ నేత కుక్కల విద్యాసాగర్‌ను విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. కాదంబరి కేసు వ్యవహారం వెలుగులోకి వచ్చాక విద్యాసాగర్ అజ్ఞాతంలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. డెహ్రాడూన్‌లోని ఓ రిసార్ట్ వద్ద అరెస్టు చేశారు. అక్కడి మూడో అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చిన తర్వాత ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకు వచ్చారు. అయితే.. తనపై తప్పుడు కేసు నమోదుచేసి మానసికంగా వేధించారని కుక్కల విద్యాసాగర్‌తో పాటు ఐపిఎస్ అధికారులు పిఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీ, పలువురు పోలీసు అధికారులపై జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై పోలీసులు వివిధ సెక్షన్లకింద ఈనెల 13న కేసు నమోదు చేశారు. ఇందులో కుక్కల విద్యాసాగర్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు. జెత్వానీ విజయవాడకు వచ్చి వాంగ్మూలం ఇచ్చినప్పటి నుంచి విద్యాసాగర్ పరారీలో ఉన్నారు. తాను నమోదు చేయించిన కేసుకు సంబంధించిన వివరాలు మీడియాలో ప్రసారం కాకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా కాదంబరి వ్యవహారం వెలుగులోకి వచ్చాక ఉన్నతాధికారులు విచారణాధికారిని నియమించారు. ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్‌లోని ఎసిపి స్రవంతిరాయ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆమె కాదంబరితోపాటు తండ్రి నరేంద్రకుమార్ జెత్వానీ, తల్లి ఆశా జెత్వానీ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. 100 పేజీలతో విచారణ నివేదికను రూపొందించి ప్రభుత్వానికి పంపారు. కాదంబరి మొత్తం నాలుగుసార్లు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. మూడుసార్లు పోలీసు కమిషనర్‌కు, నాలుగోసారి ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అజ్ఞాతంలోకి వెళ్లిన విద్యాసాగర్‌ను పట్టుకోవడానికి పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను నియమించారు. ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు.

# రష్యాలో ఆశ్రయం!

>> దిమిత్రి పెస్కోవ్ చెప్పారు. ఆయన ఆచూకీ గురించి చెప్పడానికి ఏమీ లేదన్న ఆయన దేశాధినేత అనుమతిలేకుండా ఈ అంశాలు వెల్లడించలేమన్నారు. ఇది అధ్యక్షుడి నిర్ణయమేనని అన్నారు. తిరుగుబాటు దారులచేతుల్లోకి సిరియా వెళ్లిపోయిన నేపథ్యంలో అసద్ ఆయన కుటుంబం రష్యా వెళ్లిపోయిందనే వార్తలువచ్చాయి. వీటిని రష్యా దౌత్యవేత్తమికైల్ ఉలయ్‌నోవ్ ఇప్పటికే ధృవీకరించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 964842
2nd Prize Rs.7000/- 13987
3rd Prize Rs.3500/-
15459 18128 26257 29892 30765
32980 59600 73092 78615 87597
4th Prize Rs.200/-
2019 3874 4285 4981 5510
5701 5956 6494 8069 8166
5th Prize Rs.100/-
0268 1757 3236 4834 5354
6327 6587 7366 8945 9621
6th Prize Rs.50/-
0042 0994 3410 4784 6869 8820
0147 1294 3492 4836 7070 8943
0150 1382 3510 4878 7097 9073
0264 1444 3539 4916 7333 9130
0325 1525 3591 4966 7507 9229
0330 1617 3635 5183 7534 9250
0503 1767 3760 5294 7587 9338
0557 1793 3834 5324 7632 9457
0583 1799 4057 5443 7672 9466
0603 1825 4062 5995 7945 9846
0710 1929 4133 6071 7978 9849
0786 2119 4385 6083 8135 9873
0795 2897 4389 6299 8219 9954
0819 2924 4539 6506 8381 9992
0847 2956 4592 6540 8416 9998
0851 2979 4595 6607 8442
0970 3260 4606 6693 8629

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 496923
2nd Prize Rs.7000/- 14406
3rd Prize Rs.3500/-
04390 05039 09555 20351 51262
52592 60909 68678 81963 95496
4th Prize Rs.200/-
0282 1137 2866 3195 5942
7096 7118 7774 8164 8266
5th Prize Rs.100/-
0202 2284 3487 4393 4859
7650 7848 8611 8698 9285
6th Prize Rs.50/-
0124 2606 4035 5363 6819 8116
0395 2715 4070 5438 6948 8144
0520 2779 4097 5616 7122 8393
0579 3167 4147 5769 7144 8425
0581 3227 4167 5798 7232 8502
0586 3400 4217 5820 7330 8558
0699 3463 4448 6010 7367 8617
1015 3499 4486 6086 7385 8873
1146 3553 4620 6103 7456 9041
1373 3578 4940 6149 7527 9058
1415 3602 5005 6315 7530 9213
1462 3679 5078 6490 7543 9287
1570 3706 5125 6593 7556 9344
1758 3771 5140 6626 7595 9713
2134 3797 5171 6640 7649 9956
2415 3915 5258 6644 7728
2419 3976 5289 6703 7883

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 529566
2nd Prize Rs.7000/- 24410
3rd Prize Rs.3500/-
14375 19414 19702 19965 20979
28325 50064 52057 55871 83180
4th Prize Rs.200/-
1207 2434 4521 6072 7110
7281 7761 7904 7919 8208
5th Prize Rs.100/-
0175 1845 2484 2891 3573
4567 6023 6426 6834 7284
6th Prize Rs.50/-
0141 1547 3728 5507 6752 8539
0310 1815 3818 5530 6810 8575
0341 1854 3929 5663 6978 8599
0364 1962 3941 5671 7058 8629
0459 1975 4020 5858 7132 8904
0462 2142 4077 5876 7258 9159
0482 2236 4093 5930 7421 9206
0501 2310 4125 6068 7683 9222
0530 2426 4490 6118 7716 9259
0628 2608 4522 6395 7809 9356
0631 2751 4524 6423 7856 9604
0853 2837 4655 6472 7859 9616
1055 2913 4725 6578 7967 9629
1060 3187 4752 6584 8039 9833
1294 3230 4804 6599 8098 9949
1324 3300 4893 6612 8110
1351 3483 5278 6703 8184

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 609276
2nd Prize Rs.7000/- 80248
3rd Prize Rs.3500/-
30882 54608 65407 67620 70027
77382 79920 92394 97989 99775
4th Prize Rs.200/-
1624 1956 3761 4422 5736
6621 6663 7415 8562 9394
5th Prize Rs.100/-
0090 0669 0814 1440 2609
2720 3033 8178 9679 9932
6th Prize Rs.50/-
0004 0860 2837 4462 6480 8377
0075 1104 3148 4564 6580 8561
0142 1141 3221 4779 6693 8566
0216 1344 3277 4879 6806 8788
0227 1355 3344 5303 6937 8907
0269 1500 3473 5342 7023 8993
0291 1513 3529 5552 7131 9130
0299 1519 3733 5655 7231 9138
0400 1619 3855 5759 7283 9206
0408 1694 3966 5818 7416 9325
0447 1967 4135 5861 7505 9430
0449 2199 4139 5878 7649 9535
0467 2252 4164 5967 7749 9597
0541 2578 4204 6002 7788 9606
0723 2646 4272 6193 7851 9968
0782 2760 4309 6254 7886
0832 2773 4375 6407 8152

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 937419
2nd Prize Rs.7000/- 86829
3rd Prize Rs.3500/-
05260 27694 28364 30129 34100
53950 54577 90324 99398 99984
4th Prize Rs.200/-
0545 2749 3158 3358 4304
4882 6089 6591 8108 9313
5th Prize Rs.100/-
0436 2312 2968 3590 4208
6477 6675 7240 9191 9623
6th Prize Rs.50/-
0223 1959 4343 5705 7000 8402
0595 2056 4542 5832 7107 8457
0605 2061 4545 5880 7147 8591
0731 2148 4547 6009 7250 8709
0771 2231 4761 6118 7311 8784
0856 2507 4785 6131 7478 8856
0889 2594 4894 6159 7479 8896
0991 2642 4983 6227 7549 8978
1007 2646 4994 6312 7866 9014
1080 2785 5165 6351 7921 9081
1200 3303 5220 6465 7940 9146
1215 3318 5273 6476 7947 9173
1278 3692 5484 6556 7979 9507
1362 3758 5496 6627 8202 9531
1651 3773 5571 6633 8231 9890
1705 3961 5576 6779 8288
1933 4098 5610 6842 8299

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 621704
2nd Prize Rs.7000/- 46078
3rd Prize Rs.3500/-
00154 06316 21046 28757 51462
67317 68288 76012 85330 99460
4th Prize Rs.200/-
1328 1749 1770 2007 3562
4003 4558 5032 7900 8141
5th Prize Rs.100/-
0313 0866 1191 2695 4481
6332 7028 7857 7989 9140
6th Prize Rs.50/-
0089 1636 3219 5151 6764 8206
0297 1682 3301 5283 6798 8259
0334 1820 3727 5325 6814 8303
0361 1842 3786 5415 6842 8796
0524 1858 3868 5526 6887 8891
0568 2196 3876 5590 7054 8926
0920 2200 3904 5916 7431 9195
0963 2711 3994 5962 7440 9241
1091 2719 4058 6008 7479 9251
1152 2748 4200 6022 7552 9431
1175 2856 4294 6079 7585 9597
1272 2871 4384 6095 7629 9630
1432 2904 4528 6243 7647 9698
1447 2976 4577 6391 7807 9743
1484 2998 4759 6625 7889 9854
1590 3140 5010 6640 8003
1618 3153 5018 6698 8159

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 378184
2nd Prize Rs.7000/- 00093
3rd Prize Rs.3500/-
09345 20792 33274 58199 59251
60588 62436 62545 78541 82953
4th Prize Rs.200/-
0261 1272 3400 3471 5395
7218 7851 8761 9200 9787
5th Prize Rs.100/-
0887 1282 1317 6374 6948
8283 8285 8384 8740 9023
6th Prize Rs.50/-
0084 2493 4180 5471 6847 8568
0172 2536 4294 5489 6923 8590
0314 2674 4414 5703 6973 8631
0537 2685 4524 5902 7140 8670
0601 3007 4682 6084 7159 8721
0699 3129 4712 6181 7209 8795
0717 3160 4719 6188 7219 8976
0836 3251 4809 6218 7273 9272
0991 3255 4857 6384 7493 9551
1353 3295 4861 6554 7663 9596
1375 3548 4899 6733 7811 9610
1462 3581 4916 6735 7874 9775
1681 3704 4969 6740 8031 9778
1968 3874 5001 6758 8117 9911
2077 3919 5263 6770 8129 9931
2235 4014 5389 6813 8216
2350 4042 5465 6832 8290

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 448303
2nd Prize Rs.7000/- 32220
3rd Prize Rs.3500/-
16552 17006 18924 20523 44888
53721 65878 79750 80836 92819
4th Prize Rs.200/-
1453 1592 2740 4711 5012
5809 6150 7681 7993 9812
5th Prize Rs.100/-
1252 1598 2578 4566 5305
6029 7280 8519 9161 9557
6th Prize Rs.50/-
0010 1646 3478 4927 6083 8455
0134 1712 3500 5073 6295 8620
0183 1743 3597 5085 6528 8806
0258 1800 3652 5172 6619 8862
0280 2137 3668 5283 6702 8920
0649 2204 3678 5297 6704 8936
1066 2378 3710 5307 6772 9171
1077 2430 4043 5359 6891 9197
1116 2744 4187 5439 7335 9281
1183 2799 4233 5519 7391 9414
1191 2820 4238 5566 7393 9541
1235 2877 4516 5614 7678 9575
1238 3052 4527 5633 7692 9695
1250 3071 4627 5674 7748 9872
1339 3089 4846 5759 8064 9928
1360 3115 4869 5924 8127
1616 3260 4875 5957 8187

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 258324
2nd Prize Rs.7000/- 58892
3rd Prize Rs.3500/-
14407 25734 36185 36432 47563
58511 69512 71408 82656 93527
4th Prize Rs.200/-
0339 1102 1212 4316 4583
5675 5906 7004 7134 9253
5th Prize Rs.100/-
1531 2316 3637 3663 3943
4823 7047 7769 9863 9890
6th Prize Rs.50/-
0116 2129 3594 5723 6944 8640
0120 2155 3798 5748 7248 8850
0121 2201 3887 5837 7425 8930
0283 2215 4053 5922 7460 8933
0322 2363 4212 5990 7500 8945
0361 2388 4276 6013 7546 8987
0395 2392 4283 6114 7550 9162
0551 2545 4531 6158 7597 9214
0743 2649 4671 6240 7791 9270
1089 2736 4806 6303 7909 9406
1209 2774 4878 6404 7957 9518
1233 2780 4967 6414 8054 9711
1833 2899 5086 6656 8211 9838
1853 3081 5272 6722 8234 9891
1890 3164 5338 6833 8247 9996
2036 3172 5586 6841 8403
2052 3435 5605 6914 8637

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 818160
2nd Prize Rs.7000/- 61383
3rd Prize Rs.3500/-
04301 05986 12244 15784 51794
66063 78216 91247 96423 99270
4th Prize Rs.200/-
0197 1065 1992 2308 2557
2821 2890 3330 5537 9322
5th Prize Rs.100/-
1711 1846 2236 4038 5331
6815 7626 8569 9095 9139
6th Prize Rs.50/-
0061 1903 3717 5381 6956 8803
0119 1977 3761 5488 7035 8821
0158 2061 3905 5493 7105 8836
0421 2270 4279 5541 7184 8959
0450 2364 4561 5576 7285 9013
0522 2373 4700 5637 7458 9149
0560 2451 4735 5655 7465 9217
0658 2688 4843 5917 7537 9347
0704 2757 4879 5938 7632 9430
0762 2967 4968 6078 7659 9537
0964 3097 4996 6325 7851 9553
1112 3212 5077 6360 7883 9767
1202 3243 5218 6453 8117 9792
1505 3267 5219 6485 8231 9832
1537 3392 5255 6597 8452 9943
1608 3395 5312 6731 8498
1724 3428 5379 6846 8677

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 732404
2nd Prize Rs.7000/- 43399
3rd Prize Rs.3500/-
00553 01344 14254 15309 27846
50759 58306 61520 73923 83971
4th Prize Rs.200/-
0336 0604 0973 2319 4169
4493 6572 6784 7971 8279
5th Prize Rs.100/-
3132 5026 5266 5520 6676
6958 7165 8330 8340 8484
6th Prize Rs.50/-
0089 1989 3774 5558 7356 9018
0150 2150 3811 5652 7425 9023
0211 2178 4055 5818 7531 9027
0270 2239 4320 6007 7599 9032
0419 2331 4391 6283 7614 9145
0426 2424 4571 6366 7680 9195
0808 2454 4577 6424 7684 9298
0942 2518 4618 6493 8129 9466
0972 2526 4815 6624 8245 9599
1166 2548 4969 6694 8384 9606
1229 2660 4995 6848 8510 9688
1383 2878 5028 6884 8546 9692
1419 2879 5219 7018 8748 9714
1647 2884 5301 7079 8763 9943
1655 3096 5414 7086 8776 9983
1827 3361 5492 7190 8825
1878 3687 5532 7337 8890

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 824145
2nd Prize Rs.7000/- 79625
3rd Prize Rs.3500/-
13732 24662 35523 46527 57451
68146 68878 79739 81462 92542
4th Prize Rs.200/-
1966 2563 3492 4739 4764
5501 5888 7643 8579 9205
5th Prize Rs.100/-
0042 1823 2675 2883 5784
7035 7715 8148 9110 9167
6th Prize Rs.50/-
0215 1456 3063 4728 6644 8323
0263 1478 3079 4751 6721 8524
0352 1773 3253 4843 6763 8587
0590 1967 3407 5056 7045 8756
0596 2079 3408 5074 7094 8993
0647 2100 3462 5079 7288 9077
0779 2214 3664 5475 7348 9251
0885 2272 3789 5648 7374 9277
0908 2288 3928 5667 7610 9283
1077 2292 3981 5742 7669 9445
1175 2388 4072 6246 7763 9528
1217 2410 4138 6255 7773 9571
1335 2588 4214 6368 7842 9599
1337 2677 4219 6379 7910 9601
1350 3020 4362 6539 7987 9605
1400 3031 4382 6607 8060
1434 3039 4389 6641 8199

# ఎమ్మెల్సీగా బొర్రా గోపిమూర్తి

>> వెంకట లక్ష్మి (విళ్ల లక్ష్మి) కి 81, డాక్టర్ నాగేశ్వరరావు కవలకు 73 ఓట్లు లభించాయి. వాలిడ్ ఓట్ల ఆధారంగా నిర్దేశించిన కోటా ఓట్ల సంఖ్య 7,341 కాగా, దీనిని మించి బొర్రా గోపీ మూర్తికి తొలి రౌండ్ డిటైల్డ్ కౌంటింగ్‌లోనే 9,165 ఓట్లు లభించడంతో ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్, కాకినాడ ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటించి, ధృవపత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మీడియాతో మాట్లాడుతూ తన పట్ల అపార అభిమానం, నమ్మకంతో తనను ఎమ్మెల్సీగా గెలిపించిన ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. దేశ ప్రగతిలో విద్యారంగ పాత్ర అత్యంత కీలకమైనదని, ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర శాసన మండలిలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలువురుప్రముఖులు ఎమ్మెల్సీ గోపీమూర్తికి అభినందనలు తెలియజేశారు

# బిజెపి ఎంపి అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

>> కొద్ది నెలల క్రితం రాజీనామా చేశారు. ఆయన రాజీనామా లేఖను సెప్టెంబర్ 23వ తేదీన రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు అందజేశారు. కృష్ణయ్య రాజీనామాను ఆమోదిస్తున్నట్టు సెప్టెంబర్ 24వ తేదీన ప్రకటించారు. పదవీ కాలం 4 సంవత్సరాలు ఉండగానే కృష్ణయ్య రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని, అందువలనే తన పదవికి రాజీనామా చేసినట్టు ఆ సమయంలో ఆర్.కృష్ణయ్య పేర్కొనడం గమనార్హం. తాజాగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్.కృష్ణయ్యకు బిజెపి అవకాశం కల్పించింది.

**మరో రెండు సీట్లపై కొనసాగుతున్న సస్పెన్స్:**

ఎపిలో ఖాళీగా ఉన్న మరో రెండు సీట్లపై సస్పెన్స్ కొనసాగుతోంది. టిడిపి, జనసేన త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది. వైఎస్సార్సీపీలో జరుగుతున్న వ్యవహారాలు నచ్చక రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆ పార్టీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావులు తరువాత టిడిపిలో చేరారు. దీంతో వారికే అవకాశం ఇస్తారా, లేదంటే మరొకరిని నామినేట్ చేస్తారా అనేది త్వరలోనే తెలిసిపోనుంది.

# మరో వారం పాటు ఒక మోస్తరు వర్షాలు

>> వాతావరణ శాఖ తెలిపింది. కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందన్నారు. రాగల 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. బుధవారం నాటికి శ్రీలంకతమిళనాడు తీరాలకు చేరే అవకాశం ఉందని తెలిపింది. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయవద్దని సూచించింది. కోసినా.. పూర్తిగా ఆరని పనలను వర్షాల నేపథ్యంలో కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్పవేసుకోవాలని.. దీంతో నష్ట శాతాన్ని నివారించుకోవచ్చని పేర్కొంది. ఇక, వరి కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లైతే గింజ మొలకెత్తకుండా ఉండటానికి ఉప్పు ద్రావణాన్ని పనలపై పడే విధంగా పిచికారీ చేయాలని సూచించింది. రైతులు పంట పొలాల్లో నిలిచే అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొంది. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలని సూచించింది.

# విజయసాయిపై కేసులు

>> అన్నారు. ఆయనపై కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమాలపై కూడా విచారణ జరుగుతోందని... నిందితులను వదిలిపెట్టబోమని చెప్పారు. వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని అన్నారు.

ఆరోపణలపై సమాధానం చెప్పాలని, అంతేగానీ వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిదికాదని అన్నారు. అధికారులను బెదిరించి వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని తెలిపారు. పార్టీలకు పోలీసులకు తొత్తులుగా మారితే చర్యలు తప్పవని, పోలీసులు ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. పోలీసులు ఎక్కడైనా ఏకపక్షంగా వ్యవహరించారని తేలితే వారిపై చర్యలు తప్పవని చెప్పారు.

కాకినాడకు పవన్ కల్యాణ్ వెళ్లిన సమయంలో కాకినాడ ఎస్పీ వారం రోజుల నుంచి సెలవులో ఉన్నట్లు తనకు నివేదిక వచ్చిందని తెలిపారు. ఇక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి తాను వచ్చానని అనిత అన్నారు. మౌలిక వసతులపై ఆరా తీశానని, జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై తనిఖీ చేశానని తెలిపారు. విజయసాయి రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాకినాడ పోర్టు కేసులో విచారణ జరుగుతోందని, వైసీపీ నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
దశమి రా.3.43
ఉత్తరాభాద్ర మ.1.29
వర్జ్యం : రా.12.38-2.07
దు.ఉ.8.48-9.32, 2) రా.10.09-10.53
శుభసమయం : ఉ.8.00-8.30
సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబంలోని పెద్దల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. విదేశీ పర్యటనలు.

**వృషభం :** గోప్యతకు ప్రాధాన్యత నిస్తారు. మీలోని సృజనాత్మకత గుర్తింప బడుతుంది. వస్తువులు కొనుగోలు.

**మిథునం:** దైనందిన జీవితంలో మార్పులు గోచరిస్తున్నాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం:**ఆపేక్షల కన్నా ధనానికే ప్రాముఖ్యతనిస్తున్న వర్గం వలన మానసిక అప్రశాంతత చోటు చేసుకుంటుంది.

**సింహం:** వైద్యరంగంలోని వారికి అనుకూలంగా వుంటుంది. రహస్య ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** లౌక్యం లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటే మీకు మేలు చేకూరుతుంది. వాహన కొనుగోలు.

**తుల :** తమ గొప్పలు చెప్పుకుంటూ విసిగించే వారు మీకు తారసపడతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృశ్చికం:** మానసిక వత్తిడి నుండి బయట పడటానికి వినోద కార్యక్రమాలకు ప్రాముఖ్యత నిస్తారు.

**ధనుస్సు:** రహస్య ప్రయాణాలు చేసే సూచనలు ప్రకటనలు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వలన లబ్ధి పొందుతారు.

**మకరం:** పెట్టుబడులక తగిన లాభాలను పొందుతారు. విద్య, ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

**కుంభం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**మీనం :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. రాజకీయ రంగాలలో వారికి ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రభుత్వం నియమించిన 'సిట్' బియ్యం దోపిడీ ముఠా ఆట కట్టిస్తుంది

## - 20సూత్రాల అమలు కమిటి చైర్‌పర్సన్ లంక దినకర్



సమావేశంలో మాట్లాడుతున్న 20సూత్రాల అమలు కమిటీ చైర్‌పర్సన్ లంక దినకర్

**సచివాలయం,డిసెంబర్ 9,ప్రభాతవార్త :** కాకినాడ పోర్టులో కూలీలకు పని కల్పించడం అంటే అక్రమ అవినీతి బియ్యం వ్యాపారంతో కాదు,సక్రమమైన ఎగుమతులు-దిగుమతుల వ్యాపారంతో కొనసాగాలని లంక దినకర్ అన్నారు.కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఆకలి తీర్చాలని రెట్టింపు బియ్యం ఇస్తే,కాకినాడ పోర్టు నుండి రెట్టింపుబియ్యం విదేశాలకు వెళ్ళిందని లెక్కలు చెబుతున్నాయి. పేదల బియ్యం దోపిడి పైన "సిట్" అనగానే కలుగులో ఉన్న అవినీతి పరులు స్టాండ్, అటెన్షన్,రన్ అనే పరిస్థితికి వచ్చారు.ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ బియ్యం ఎగుమతి చేస్తున్న నౌకను ఆపడం వెనుక ఉన్న స్ఫూర్తి ముఖ్యం.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం పేదలకు ఉచిత బియ్యం కోసం సంవత్సరానికి సగటున రూ.16వేల కోట్లు వెచ్చిస్తున్న నిధులు దుర్వినియోగం కావడం బాధాకరం.ప్రస్తుతం దాదాపు రూ.10వేల కోట్లు కేంద్రానికి, రూ.6వేలకోట్లు రాష్ట్రానికి ఉచిత బియ్యం కోసం వ్యయం అవుతుంది.గడిచిన 5సంవత్సరాల్లో రమారమి మొత్తం రూ.80వేల కోట్లు ఖర్చయితే కేంద్ర ప్రభుత్వం రూ.50వేల కోట్లు, రాష్ట్రప్రభుత్వానికి రూ.30వేల కోట్లు ఖర్చయింది.2019-24మధ్య గరీబ్ కు అందాల్సిన రూ.80వేల కోట్లు ఉచిత బియ్యంలో సింహభాగం అనినీతి పరులకు ఆదాయ మార్గంగా మారింది.పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యం దోపిడితో వారి కడుపు కొట్టి జేబులు నింపుకోవాలనుకునే ఆలోచన ఉన్న ప్రతిఒక్కరూ సిగ్గుతో తలదించుకోవాలి. దోపిడిదారుల అగడాలను నిలువరించి అర్హులైన పేదల ఆకలి తీరేవిధంగా బియ్యం పంపిణిలో సంస్కరణలు సూచించాల్సిన అవసరం ఉంది.పేద ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధాని మోడీ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ప్రారంభించారు దీనికి అదనంగా జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద ఇచ్చే బియ్యం అదనం.మేము ఏదో అల్లాటప్పాగా ఇప్పుడు బియ్యం దోపిడి పైన మాట్లాడలేదు.గత మూడు సంవత్సరాలుగా స్థిరమైన వాస్తవిక సమాచారం తోనే ప్రజల ముందు కెళుతున్నాం.10అక్టోబర్ 2024న సివిల్ సప్లయి కార్పొరేషన్ అధి కారులను ప్రభుత్వ ఉచిత బియ్యం సమీక్ష కోసంసమాచారాన్ని అడగడం జరిగింది.బియ్యం దోపిడీ పైన సమాచార హక్కుచట్టం ద్వారా మా తవ్వకం జూలై 2022లో మొదలైంది.11నవంబర్ 2022న లభించిన పూర్తి సమాచారంతో మొదటిసారి స్థానిక,జాతీయ మీడియా ద్వారా బియ్యం దోపిడి పైన మేము వివరాలు ఇవ్వడం జరిగింది.పలుసందర్భాల్లో బియ్యం అవినీతి పైన ప్రశ్నిస్తూనే టిడిపి జాతీయ కార్యాలయంలో 22 ఏప్రిల్ 2024న కూటమి నాయకులు విలేకరుల సమావేశంలో బియ్యం దోపిడి లెక్కలతో సహా వివరించాం.15అక్టోబర్

# హైకోర్టులో ఆర్జీవికి మరోసారి ఊరట.. తొందరపాటు చర్యలొద్దు..

**విజయవాడ డిసెంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** దర్శకుడు రాంగోపాల్ వర్మకు మరోసారి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట లభించింది. ఆర్జీవీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు. రాంగోపాల్ వర్మపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని గతంలో ఇచ్చిన ఆదేశాలు పొడిగించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను మళ్లీ శుక్రవారం వరకు పొడిగిస్తూ ఆదేశాలిచ్చింది. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలంటూ హైకోర్టు మెట్లు ఎక్కిన ఆర్జీవీకి మొదట ఎదురుదెబ్బ తగిలింది.అందుకు న్యాయస్థానం సముఖత వ్యక్తం చేయలేదు.కేసు విచారణ చేపట్టింది.. ఆ తర్వాత ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. అంతేకాదు. తనకు థర్డ్ డిగ్రీ భయాలు కూడా ఉన్నాయని తన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇక తనపై కావాలనే కేసులు పెడుతున్నారని కూడా హైకోర్టును ఆశ్రయించారు ఆర్జీవీ. దీంతో వారం క్రితం వర్మకు ఊరట కల్పిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వర్మపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని పేర్కొంది. వర్మపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. తాజాగా, కోర్టులో విచారణ జరిపి, వర్మకు ఊరట కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను శుక్రవారం వరకు పొడిగించింది.

# తిరుమల సమాచారం

## లడ్డూల రుచి పెరిగింది

### - అదనపు ఇఒ తనిఖీల్లో భక్తుల సంతృప్తి



**తిరుమల, డిసెంబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** దేవుని లడ్డూల తయారీలో రుచి,నాణ్యత పెరిగిందని పలువురు భక్తులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. లడ్డూ కౌంటర్ల వద్ద భక్తులకు అందుతున్న సేవలు, టోకెన్ల స్కానింగ్ అంశాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా లడ్డూవితరణ శాలలో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భక్తులు ఏఏ దర్శనానికి వెళ్ళారు. వారికి అందిస్తున్న లడ్డూలు, అడుగుతున్న లడ్డూలు వంటి విషయాలను సామాన్యభక్తుడిలా గమనించారు. కౌంటర్లలో సిబ్బంది భక్తులకు లడ్డూలను అందిస్తున్న విధానంపై చౌదరి సంతోషం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో లడ్డూకౌంటర్లలో సేవలు భేష్‌గా ఉన్నాయని కితాబిచ్చారు. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ సురేంద్ర ఉన్నారు.

## కొత్తసంవత్సరంలో అడిగినన్ని లడ్డూలు: టిటిడి !

### - పోటులో అదనపు సిబ్బంది నియామకానికి గ్రీన్‌సిగ్నల్



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రానున్న నూతన ఆంగ్లసంవత్సరంలో శ్రీవారి భక్తులు కోరినన్ని లడ్డూలు విక్రయించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇందులో భాగంగా పోటులో లడ్డూల తయారీకి ప్రస్తుతం ఉన్న శాశ్వత సిబ్బందికి సహాయంగా మరో 74మంది శ్రీవైష్ణవులతోబాటు ఇంకో 10మంది శ్రీవైష్ణవులు కానివారిని నియమించేందుకు ధర్మకర్తలమండలి అనుమతితీసుకున్నారు. లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు.ఈ నేపథ్యంలో తిరుమలకు వస్తున్న దాదాపు లక్షమంది భక్తుల్లో సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు భక్తులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. వీరికి అన్ని దర్శనాలకు కలిపి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నా 80వేలు లడ్డూలు భక్తులు అందుకుంటున్నారు. ప్రస్తుతం తిరుమలలోని పోటులో 4లక్షల వరకు చిన్నలడ్డూలు (రూ.50వి), 2వేల పెద్ద లడ్డూలు(కల్యాణోత్సవంసేవ),1,500 వరకు వడలు తయారుచేస్తున్నారు. అదనపు సిబ్బందిని నియమించడం వల్ల మరో లక్షవరకు చిన్నలడ్డూలు తయారుచేయవచ్చని అంచనా వేస్తున్నారు. ఇంకా కల్యాణోత్సవంలడ్డూలు మరో 2వేలు, వడలు మరో 2వేల వరకు భక్తుల నుండి పెద్దడిమాండ్ ఉండటంతో తయారుచేయాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇందుకు అవసరమైన దిశగా చర్యలు తీసుకొంటున్నారు. ఇదీ ఆచరణకు వస్తే భక్తులకు కోరినన్ని లడ్డూలు అందించేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సఫలీకృతులైనట్లే. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిదర్శనార్థమ్ దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపయింది. అందుకు తగ్గట్లు అవసరమైనన్ని లడ్డూలు తయారుచేయాలని తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు దృష్టి పెట్టారు. కొండపై భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయించేవారు. వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత,పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరుతుంటారు. ఇప్పుడు తయారవుతున్న లడ్డూల్లో ఉచితంగా అందించినవి పోను మిగిలిన 2.70లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది.ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కోనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు నిర్ణయానికి వచ్చారు. గత ఏడాది 11.54కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరిగాయంటే లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత అర్థమవుతుంది. ప్రతినెలా కూడా 20లక్షల మంది నుంచి 22లక్షలమంది వరకు భక్తులు వెంకన్ననుదర్శించుకుంటుండగా లడ్డూలఅమ్మకాలు మాత్రం కోటిపైనే ఉంటుంది.

# జగన్ కన్నా మహానటుడు ఎవరున్నారు?

## మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ డిసెంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పదే పదే అబద్దాలు చెప్పడంతోపాటు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి కూడా ప్రజా రక్షకుడిగా ఫోజు పెట్టడడం మీలాగా ఎవరికైనా సాధ్యమౌతుందా? అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై విరుచుకుని పడ్డారు ఏపీ రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్,ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మాజీ సీఎం జగన్‌పై పలు విమర్శలు చేసారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు, దాడులు, అక్రమ కేసులతో అరాచకపాలన సాగించి ఇప్పుడేమో ఏమీ జరగక్కున్నా మొసలి కన్నీరు కార్చడం నీకు మాత్రమే సరిపోతుంది కదా. విద్యా వ్యవస్థను దారిలో పెట్టి రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు చంద్రబాబు చేస్తున్న శ్రమను నీవు నటన అంటుంటే ప్రజలంతా నిన్ను ఛీదరించుకుంటున్నారు. నీ హయాంలో విద్యార్థులు , ఉపాధ్యాయులపై మోయలేని భారాన్ని పెట్టి విద్యా వ్యవస్థను నాశనం చేశావు. నీ చేతకానితనం వల్లే నీ పాలనా కాలంలో పదో తరగతిలో ఉత్తీర్ణతా శాతాల ఘోరంగా పడిపోయాయి. గాడితప్పిన విద్యా వ్యస్థను మా యువ నేత నారా లోకేశ్ అహర్నిషలు కష్టపడి దారిలో పెడుతుంటే చూసి సహించలేక పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నావు. ఇప్పటికైనా నటించడం మానేసి మా మాదిరి ప్రజల సంక్షేమం కోసం పాటుపడడం నేర్చుకో జగన్ రెడ్డి లేకుంటే ఇప్పటికి లెవెన్ రెడ్డిగా ఉన్న పెద్ద జీరో రెడ్డిగా మారిపోతావు తస్మాత్ జాగ్రత్త అని మంత్రి అనగాని సత్యప్రసాద్ హితవు పలికారు.

# కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రాజెక్టులు

## సాంకేతిక విద్యా శాఖ జెడి వి.పద్మారావు



జ్యోతి ప్రజ్వలనతో పాలీఫెస్ట్‌ను ప్రారంభిస్తున్నరాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** నవ ఆవిష్కరణలకు పాలీటెక్ ఫెస్ట్ ఓ గొప్ప వేదిక అని.. యువ మెదళ్ల నుంచి వచ్చిన కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా విద్యార్థుల ప్రాజెక్టులు ఉన్నాయని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు అన్నారు. సోమవారం విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ పాలీటెక్ ఫెస్ట్2024ను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ జేడీ వి.పద్మారావు.. ఎస్‌బీటీఈటీ కార్యదర్శి జీవీ రామచంద్రరావు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జేడీ పద్మారావు మాట్లాడుతూ రీజనల్ పాలీటెక్ ఫెస్ట్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అయిదు ప్రభుత్వ, 10 ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 129 ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. కళాశాలలో చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త ఆలోచనలకు ఆచరణ రూపమిచ్చి ప్రాజెక్టులను రూపొందించడం ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. రియల్ టైమ్ టెక్నాలజీస్‌కు సంబంధించి ప్రాక్టికల్ నైపుణ్యాలను మెరుగు పరుచుకునేందుకు ఇలాంటి ఫెస్ట్‌లు దోహదం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు అత్యంత ప్రాధాన్య మిస్తోందని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్థానిక 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. విజయసారథి, వివిధ విభాగాధిపతులు, వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 9,ప్రభాతవార్త** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సాంభల్పూర్ నుంచి ఈరోడ్ వెళ్లే నంబర్ 08311 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11నుంచి 2025మార్చి 5వరకు ప్రతి బుధవారం ఉదయం 11-35గంటలకు సాంభల్పూర్ నుంచి బయలుదేరి గురువారం రాత్రి 8.30గంటలకు ఈరోడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈరోడ్ నుంచి సాంభల్పూర్ వెళ్లే నెంబర్ 08312ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి 2025మార్చి 7వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 2-45గంటలకు ఈరోడ్ నుంచి బయలుదేరి శనివారం రాత్రి 11-45గంటలకు సాంభల్పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో ఒడిశా,తమిళనాడు రాష్ట్రాలలోని అన్ని ప్రధాన స్టేషన్లతో పాటు రాష్ట్రంలోని పార్వతీపురం, బొబ్బిలి,విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి,నిడదవోలు, భీమావరం, కైకలూరు, గుడివాడ,విజయవాడ,తెనాలి,చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు స్టేషన్లలో నిలుస్తాయి. సికింద్రాబాద్-విశాఖ- సికింద్రా బాద్ ప్రత్యేక రైళ్లు : ఈ నెల 15,22,29వ తేదీల్లో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 07097 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆదివారాల్లో సాయంత్రం 4-35 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 6-30గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07098ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,16,23,30వ తేదీల్లో సోమవారాల్లో సాయంత్రం 7-50గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మంగళవారం ఉదయం 11-15గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో నల్గొండ,మిర్యాలగూడ, సత్తెనపల్లి,గుంటూరు, విజయవాడ,ఏలూరు,తాడేపల్లిగూడెం,రాజమండ్రి,సామర్లకోట,అన్నవరం,యలమంచిలి,అనకాపల్లి,దువ్వాడ స్టేషన్లలో నిలుస్తాయి. భువనేశ్వర్-యశ్వంత్‌పూర్- భువనేశ్వర్ ప్రత్యేక రైళ్లు : భువనేశ్వర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 02811ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 2025ఫిబ్రవరి 22వరకు ప్రతి శనివారం సాయంత్రం 7-15గంటలకు భువనేశ్వర్ నుంచి బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 12-15గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02812ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 2025 ఫిబ్రవరి 24వరకు ప్రతి సోమవారం తెల్లవారుజామున యశ్వంతపూర్ నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం భువనేశ్వర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో ఖుర్దా రోడ్, బరంపురం, పలస, శ్రీకాకుళం, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నరసరావు పేట, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల,డోన్, ధర్మవరం,సత్యసాయి,ప్రశాంతి నిలయం(పుట్టపర్తి)స్టేషన్లలో నిలుస్తాయి.



# శ్రవణంలో విద్యార్థులకు అత్యాధునిక వినికిడి పరికరాలు

## - పౌష్టికాహారం అందించే దిశగా చర్యలు

## - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో చెవిటి,మూగ పిల్లలకోసం ప్రత్యేకంగా నడుపుతున్న శ్రవణం పాఠశాలలో అత్యాధునిక వసతులు కల్పిస్తామని, విద్యార్థులకు అత్యాధునిక వినికిడి పరికరాలు అందిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. మంచి పౌష్టికాహారం కూడా అందించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతిలోని శ్రవణం పాఠశాలను సోమవారం సాయంత్రం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డితో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తనిఖీ చేశారు. ఇక్కడ చిన్నారులకు శిక్షణ తరగతులు నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు, పిల్లలతో మమేకమై వారికి బోధిస్తున్న విధానం గమనించారు. పాఠశాల భవనం అక్కడక్కడా వర్షాలకు ఉరుస్తోందని, పిల్లలకు ఇబ్బందిగా ఉందని పలువురు తల్లిదండ్రులు ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. శ్రవణం భవనంలో విద్యుత్ షార్టుసర్క్యూట్ అవుతున్నట్లు, సాంకేతిక సమస్యలు ఉన్నాయని తల్లిదండ్రులు తెలిపారు. దీనిపై అక్కడికక్కడే స్పందించిన ఛైర్మన్ నాయుడు, సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ససమ్యలన్నిటినీ పరిష్కరించాలని సిఇ సత్యనారాయణను ఆదేశించారు. ఈ తనిఖీల్లో టిటిడి జెఇఒ గౌతమి, శ్రవణం ఇన్‌ఛార్జి డాక్టర్ పి.కిశోర్‌కుమార్, టిటిడి ఎస్‌ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఏవిఎస్‌ఒ మోహన్‌రెడ్డి. శ్రవణం ప్రెసిడెంట్ కనకదుర్గ, సెక్రటరీ పుష్పలత పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీకి సోనియాగాంధీయే దిక్సూచి

## - తిరుపతిలో కాంగ్రెస్ నేతల సంబరాలు



**తిరుపతి,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** క్లిష్టసమయంలో కాంగ్రెస్‌పార్టీ పగ్గాలు చేపట్టి దేశంలోని పార్టీ నాయకులు, శ్రేణులను ఐక్యంగా నడిపించి, పార్టీకి దిశదశ నిర్దేశం చేసిన నాయకురాలు సోనియాగాంధీ అని తిరుపతిజిల్లా కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆమె భర్త రాజీవ్‌గాంధీ ప్రాణాలో కోల్పోయిన ఏడేళ్ళ తరువాత 1998లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. 22సంవత్సరాలు 2017వరకు ఆ పదవిలో ఆమె తనదైన శైలిలో పాలన సాగించారని, పార్టీని ముందుకు నడిపించిన ధీరవనిత అన్నారు. సోనియాగాంధీ జన్మదినాన్ని సోమవారం తిరుపతిజిల్లా కాంగ్రెస్ నాయకులు గౌడపేర చిట్టిబాబు, దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, మాంగాటి గోపాల్‌రెడ్డి, వెంకట నరసింహులు, శివశంకర్, జ్యోతీశ్వర్‌నాయక్, రామచంద్రయ్య, సుబ్రమణ్యం, రాజు, వపన్, మస్తాన్, భార్గవ్ హరి తదితరులు పాతమున్సిపల్ కార్యాలయం కూడలిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. దేవదేవుని ఆశీస్సులతో ఆమె సారథ్యంలో మళ్ళీ దేశంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభంజనం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అవినీతిపై పోరాటం సాగిద్దాం

## : మాజీ ఐఎఎస్ అధికారి ఇంతియాజ్

### విజయవాడలో ఘనంగా అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం



అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ బి.కామేశ్వరరావు ఉత్తమ సేవా పురస్కారం అందిస్తున్న డాక్టర్ జి,సమరం,ఇంతియాజ్,నేటి గాంధీ తదితరులు

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతి అనేది ప్రపంచ దేశాలన్నింటినీ ప్రభావితం చేస్తున్న ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య అని విశ్రాంత ఐ.ఏ.ఎస్. అధికారి ఎ.ఎమ్.డి.ఇంతియాజ్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఆంధ్ర లొయోల కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం విజయవాడ లోని ఆంధ్ర లొయోల కళాశాల నందు "అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం" సందర్భంగా అవినీతి అంతం అదే మన పంతంఖి అనే అంశంపై కవిసమ్మేళనం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సంస్థల పునాదుల్ని ఈ అవినీతి బలహీన పరుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సమరం మాట్లాడుతూ అవినీతి ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరిచి, ఆర్థికాభివృద్ధిని కుంటుపరిచి, ప్రభుత్వాల అనిచ్చిత స్థితికి దారి తీయిస్తుందని వివరించారు. యువత అవినీతిపై ఒక సంఘటిత ఆలోచన విధానంతో ముందుకు వెళ్ళాలన్నారు.ఆర్థిక అసమానతలు లేని సామాజిక వ్యవస్థ అవసరమన్నారు.ఏ విషయంలో అవినీతిని సహించని వ్యక్తిత్వం ఉండాలన్నారు.అనంతరం విజయనగరం జిల్లా గుర్ల మండలానికి చెందిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ బి.కామేశ్వరరావు చేస్తున్న సేవలకు, ఆయన నిజాయితీని అభినందిస్తూ ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. ఈకార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు వేముల హజరత్తయ్య సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఏ.పి.కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, గాంధీ దేశం వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాకులు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, డాక్టర్ కె.శేఖర్, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యమైన విద్యాబోధన

## - తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో ఆత్మీయసమావేశం దోహదం : మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,డిసెంబర్ 9ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్‌లో విద్యాబోధన మరింత నాణ్యమైన, మెరుగైన విద్యార్థులకు ఉపయోగపడే రీతిలో బోధించేలా రాష్ట్రమంత్రి నారాలోకేశ్ ఆలోచన అభినందనీయమని రాష్ట్ర మంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో,ఉపాధ్యాయులతో పరస్పరం అవగాహన కల్పించేందుకు సమావేశం దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పాలనలో ప్రజలకు అన్ని విధాలా మేలుజరుగుతోందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన శక్తిని ప్రసాదించాలని దేవదేవుడ్ని వేడుకున్నట్లు రవీంద్ర తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్న ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జిల్లా మహిళాభివృద్ధి. శిశు సంక్షేమ శాఖ వన్ స్టాప్ సెంటర్‌లో పోస్టుల భర్తీ

**విజయవాడ. డిసెంబరు9, పభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యములో నడపబడుచున్న వన్ స్టాప్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నారు.ఒక సెంటర్ అడ్మినిస్ట్రేటర్ పోస్టును, సైకోసోషల్ కౌన్సెలర్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిణి ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పై పోస్టులను భర్తీ చేసేందుకు గతంలో నోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు అర్హత సాధించనందున తిరిగి మరల నోటిఫికేషన్ జారీచేయడటం జరిగిందని ఆమె తెలిపారు. పైన తెలిపిన సెంటర్ అడ్మినిస్ట్రేటర్, సైకోసోషల్ కౌన్సెలర్ పోస్టులను కాంట్రాక్టు లేదా అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయటం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండి 42 సంవత్సరాలలోపు వయస్సు కలిగి స్థానిక మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీ వర్గాలకు చెందిన మహిళలకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయస్సు సడలింపు ఉంటుందన్నారు. పై పోస్టులకు అర్హత కలిగి ఆసక్తి గల మహిళ అభ్యర్థులు డిసెంబర్ 10 నుండి 18 లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వార్త

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.

-లాంగ్ ఫెలో

# నియంతకు గుణపాఠం

కాలం ఎవరికీ ఒకేవిధంగా ఉండదు. కాలంకలిసి వచ్చినప్పుడు పరిస్థితులు వాటంతట అవే ఎలా అనుకూలంగా తోసుకువస్తాయో కలిసి రానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. కలిసివచ్చినప్పుడు అంతా తమ గొప్పన్నట్లుగా ఆనందోత్సవాలతో విర్రవీగడం, ఇష్టానుసారంగా వ్యవహరించడం, అధికార గర్వంతో కన్నుమిన్నుకాక ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి అష్టకష్టాలపాలు చేసిన నేతలెందరో కాల గర్భంలో కలిసిపోయారు. తాజా ఐదున్నర దశాబ్దాలకు పైగా అరాచక, నిరంకుశ పాలనకు ప్రతిబింబంగా పశ్చిమాసియా దేశం సిరియాధినేత నేడు అవమానకర పరిస్థితుల్లో పదవిని కోల్పోవడమేకాదు దేశాన్ని వదిలి ప్రాణాలు కాపాడుకునేందుకు పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ దేశ చరిత్రలో ఇదొక కీలక పరిణామంగా పేర్కొనవచ్చు. ఒక్కొక్క నగరాన్ని, ప్రాంతాన్ని ఆక్రమించుకుంటూ ముందుకు వస్తున్న తిరుగుబాటుదారులు ఎట్టకేలకు ఆదివారం దేశరాజధాని డమాస్కస్‌లో ప్రవేశించడంతోఅధ్యక్ష పాలనకు తెరపడింది. దేశానికి స్వేచ్ఛ లభించిందని తిరుగుబాటుదారులు ప్రకటించారు. అధ్యక్షుడు బషర్‌అల్ అసద్ ఉక్కుపిడికిలి కింద నలిగిపోయిన ప్రజలు ఆయన పాలన అంతమైం దని తెలియడంతో వీధుల్లోకివచ్చి పెద్ద ఎత్తున సంబరా లు చేసుకున్నారు. భద్రతా బలగాలు వదిలివెళ్లిన తుపా కులను కొందరు యువకులు తీసుకొని గాలిలోకి కాల్పులు జరిపిఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఆది వారం తెల్లవారుజామున బషర్ అల్ అసద్ దేశం విడిచి వెళ్లిపోయారు. అసద్ తన కుటుంబం తోసహా రష్యా శరణార్థిగా ప్రస్తుతం మాస్కోలో ఉన్నారు. అసద్ పాలనను వ్యతిరేకిస్తూ దాదాపు ఒకటిన్నర దశాబ్దంగా పోరాటం జరుగుతున్నా ఎప్పటికప్పుడు సైనిక దళాలతో అణచి వేస్తూ వస్తున్నారు. వాస్తవంగా రెండున్నర దశాబ్దాల క్రితం అధ్యక్ష పీఠాన్ని అధిష్టించిన అసద్ ఆదిలో అంత కర్కశంగా లేకపోయినా తదనంతర కాలంలో నిరంకుశ నేతగా ఎదిగారు. డమాస్కస్ మెడికల్ కాలేజీలో చదివిన అసద్ ఆ తర్వాత ఆప్తమాలజీ చదివేందుకు బ్రిటన్‌కు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. అప్పట్లో ఆయన లండన్‌లో నేత్ర వైద్యునిగా సేవలు అందించారు. అయితే ఆయన తండ్రి అఫీజ్ రెండువేల సంవత్సరంలో మరణించడంతో స్వదేశానికి తిరిగివచ్చారు. అప్పటికే ఆకుటుంబం 1971సంవత్సరం నుంచి ఉక్కుపాదంతో సిరియానుపాలిస్తున్నది. సానుభూతిపరులు మరికొందరు కుటుంబసభ్యుల మద్దతుతో తనకు ఇష్టం లేకపోయినా కేవలం ముప్పై నాలుగుసంవత్సరాల వయసులో ఆయన సిరియా అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు స్వీకరించారు. వాస్తవంగా సిరియా అధ్యక్షపదవికి కనీస అర్హత నలభైయేళ్ల వయసు ఉండాలి. ఆయనకోసం ఏకంగా పార్లమెంటులోచట్టసవరణే చేశారు. నిజానికి అఫీజ్ తన పెద్దకుమారుడిని తన వారసుడిగా నియమించాలనుకుని మొదటి నుంచి ఆయనవైపే మొగ్గుచూపుతున్నారు. సిరియాకు అఫీజ్ తర్వాత ఆయన పెద్దకుమారుడు బసలే ఆయన వారసుడిగా అధ్యక్షుడు అవుతారని అందరూ ఊహించారు. కానీ అనుకోకుండా 1994లో కారు ప్రమాదంలో బసల్ మరణించడంతో అసద్‌వారసుడై అధ్యక్షపీఠాన్ని ఎక్కక తప్పలేదు. తనకు ఈఅధ్యక్ష పీఠంపట్ల ఏమాత్రం ఇష్టంలేదనే అప్పట్లోవ్యక్తం చేసినట్లు కూడా వార్తలువెలువడ్డాయి. 2011 దాకా అసద్ పాలనపై పెద్దగా విమర్శలు రాలేదనేచెప్పొచ్చు. కానీఅరబ్‌లో విప్లవం మొదలయ్యాక 2011మార్చిలో అసద్‌పాలనపై వ్యతిరేకత వ్యక్తంకావడంప్రారంభమైంది. ప్రజలు పలు నగరాల వీధుల్లోకివచ్చి ఉద్యమాలు చేయడం ప్రారంభించారు. సలహాదారుల సూచనలమేరకు ఆయనఉద్యమాలు ఉక్కుపాదంతో అణచివేసేందుకు నడుంకట్టారు. నిరంకుశ పాలనకు శ్రీకారంచుట్టారు. మానవ హక్కుల ఉల్లంఘన, అక్రమ అరెస్టులు జనంపైకి రసాయనఆయుధాల ప్రయోగం లాంటి ప్రయత్నాలకు కూడా వెనుకాడలేదు. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కిడ్నాప్‌లు, హత్యలు లాంటి అరాచకాలు పెరిగిపోయాయి. దేశవ్యాప్తంగా ఎక్కడికక్కడ నిరసన ధ్వనులేఎగిసిపడ్డాయి. ఒకదశలో అలెప్పో సిటీలో ఘర్షణలు పెరిగి తిరుగుబాటుదారులు ఆ నగరాన్ని ఆక్రమించుకున్నారు. అయితే దాన్ని అణచివేసేందుకు అసద్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. దాదాపు నాలుగైదేళ్ల తర్వాత కానీ సైన్యం తిరిగి ఆ నగరాన్ని స్వాధీనం చేసుకోలేకపోయింది. అన్నింటికంటే మించి తూర్పుఘూతాలో ప్రభుత్వం జరిపిన రసాయనికదాడిలో వందలాది మంది అమాయక మృతిచెందడమే కాక క్షతగాత్రులయ్యారు. దీంతో ఐసిఎస్ ఉగ్రసంస్థ ప్రవేశం చేసి రఖాను స్వాధీనం చేసుకున్నది. చాలా యేళ్లపాటు ఐసిఎస్ ఆ ప్రాంతంలో పట్టుకొనసాగిందనే చెప్పొచ్చు. ప్రజావ్యతిరేకతను అనుకూలంగా మార్చుకున్న ఐసిఎస్ మరింత విస్తరిస్తున్న దశలో 2015 సెప్టెంబరు రష్యారాకతో అసద్ తిరిగి బలంపుంజుకున్నారు. 2017 ఏప్రిల్‌లో అసద్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమెరికా సైన్యం పరోక్షంగా రంగప్రవేశం చేయడంతో పరిస్థితి క్లిష్టంగా మారిందని చెప్పొచ్చు. మొత్తం మీద దాదాపు ఒకటిన్నర దశాబ్దం అంతర్‌యుద్ధానికి ముగింపు పలు కుతూ గత నెల 27న ఇడ్లిప్ సిటీ ఆక్రమణలతో మొద లైన తిరుగుబాటుదారుల జైత్రయాత్ర నిన్న ఆదివారం డమాస్కస్‌దాకా కొనసాగి ఎట్టకేలకు అసద్ పాలనకు చరమగీతంపడింది. ఇప్పుడు సిరియాలోని ప్రాంతాలను అనేక గ్రూపులు దాదాపు పంచుకున్నాయనే చెప్పొచ్చు. వీటన్నింటిని ఏకధాటిపైకి తీసుకురావడం ఇప్పుడు పాలన చేపట్టేవారికి అతిపెద్ద సవాల్ కానున్నది. నియంతలకెప్పటికైనా ఇలాంటి పరిస్థితి వాంఛనీయమే.

ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

జీవితంలో ప్రతి నిముషాన్నీ వ్యర్థంచేయక ఉపయోగించుకో! లేకుంటే నీవు వృథా చేసిన కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.



నెపోలియన్

# మానవ హక్కులను కాపాడుకుందాం

*'జాతి, రంగు, మతం, లింగం, భాష, రాజకీయ, ఇతర అభిప్రాయాలతో సంబంధం లేకుండా మానవుడిగా ప్రతి ఒక్కరూ పొందవలసిన అమూల్యమైన హక్కులను పొందుపరిచింది. ప్రతి వ్యక్తికి గౌరవం, విలువ ఉంటుంది. మానవ హక్కులనేవి సమానత్వం న్యాయానికి సంబంధించినవి. ఇవి వారివారి జీవితాలను ఎంపిక చేసు కోవడానికి, మానవులుగా వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి, స్వేచ్ఛగా, స్వతంత్రంగా, భయం, వేధింపులు, వివక్ష లేకుండా జీవితాన్ని గడపడం కోసం అవసరమైనవి. ప్రతివ్యక్తి ప్రాథమిక విలువను గుర్తించే మార్గాలలో మొదటిది 'వారి మానవ హక్కులను గుర్తించి గౌరవించడం. మానవ హక్కులు ప్రతిరోజూ ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తాయి. ఈ ఏడాది థీమ్ 'ప్రస్తుతం మన హక్కులు, మన భవిష్యత్తు' మానవ హక్కుల ప్రాముఖ్యత, ఔచిత్యాన్ని గుర్తించడానికి, ప్రతికూల మూసధోరణులు అపోహలను ఎదుర్కోవడం ద్వారా అవగాహనలను మార్చడానికి, మానవ హక్కుల కోసంప్రపంచ ఉద్యమాన్ని పునరుజ్జీవింపజేయడానికి, కార్యాచరణను సమీకరించడానికి ప్రతి ఒక్కరినీ ఇప్పుడే ప్రేరేపించాలన్నదే దీని సారాంశం.*

డి.జె. మోహన రావు

మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రతిసంవత్సరం డిసెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. మానవ హక్కుల రంగంలో చేసిన కృషికిగాను ఐదేళ్లకొకసారిచ్చే బహుమతిని, ఇంకా ఈ యేడాది నోబెల్ శాంతి బహుమతిని పొందిన వారికి ఈ రోజున అవార్డును ప్రదానంచేస్తారు. 'మానవహక్కుల సార్వత్రిక ప్రకటన' అనేది మానవ హక్కుల చరిత్రలో మైలురాయి వంటిది. ఈ ప్రకటన ఐక్య రాజ్యసమితి మొదటి ప్రధాన విజయాలలో ఒకటిగా నిలిచింది. ఇది ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుండి విభిన్న చట్టపరమైన సాంస్కృతిక నేపథ్యాలు కలిగిన ప్రతినిధులచే రూపొందించబడడమే కాకుండా మొట్టమొదటిసారిగా ప్రాథమిక మానవ హక్కులను విశ్వవ్యాప్తంగా రక్షించబడాలని నిర్ణయించింది. ఈ ప్రకటన "జాతి, రంగు, మతం, లింగం, భాష, రాజకీయ, ఇతర అభిప్రాయాలతో సంబంధం లేకుండా మానవుడిగా ప్రతి ఒక్కరూ పొందవలసిన అమూల్యమైన హక్కులను పొందుపరిచింది. ప్రతి వ్యక్తికి గౌరవం, విలువ ఉంటుంది. మానవ హక్కులనేవి సమానత్వం న్యాయానికి సంబంధించినవి. ఇవి వారివారి జీవితాలను ఎంపిక చేసు కోవడానికి, మానవులుగా వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి, స్వేచ్ఛగా, స్వతంత్రంగా, భయం, వేధింపులు, వివక్ష లేకుండా జీవితాన్ని గడపడం కోసం అవసరమైనవి. ప్రతివ్యక్తి ప్రాథమిక విలువను గుర్తించే మార్గాలలో మొదటిది 'వారి మానవ హక్కులను గుర్తించి గౌరవించడం. మానవ హక్కులు ప్రతిరోజూ ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తాయి. ఈ ఏడాది థీమ్ 'ప్రస్తుతం మన హక్కులు, మన భవిష్యత్తు' మానవ హక్కుల ప్రాముఖ్యత, ఔచిత్యాన్ని గుర్తించడానికి, ప్రతికూల మూసధోరణులు అపోహలను ఎదుర్కోవడం ద్వారా అవగాహనలను మార్చడానికి, మానవ హక్కుల కోసంప్రపంచ ఉద్యమాన్ని పునరుజ్జీవింపజేయడానికి, కార్యాచరణను సమీకరించడానికి ప్రతిఒక్కరినీ ఇప్పుడే ప్రేరేపించాలన్నదే దీని సారాంశం. ఈ థీమ్ మానవ హక్కుల విద్యపై తక్షణశ్రద్ధ, ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. ప్రధానంగా మానవ హక్కులు జీవించే స్వేచ్ఛ, బానిసత్వం హింస నుండి స్వేచ్ఛ, అభిప్రాయం భావ ప్రకటనా స్వేచ్ఛ, పని, విద్యహక్కు, ప్రభుత్వంలో పాల్గొనేహక్కు. ఈ మానవ హక్కులు 30ఆర్టికల్స్‌గా పొందుపరచబడ్డాయి. ఆర్టికల్స్ 1 నుండి 2 గౌరవం, స్వేచ్ఛ, సమానత్వ ప్రాథమిక భావనల హక్కుల గురించి, 3 నుండి 5జీవించే హక్కు, బానిసత్వం, చిత్రహింసల నిషేధం వంటి ఇతర వ్యక్తిగత హక్కుల గురించి, 6నుండి 11 మానవ హక్కుల ప్రాథమిక చట్టబద్ధత ఉల్లంఘనకు గురయ్యేటప్పుడు బాధితుల రక్షణ నిర్దిష్ట పరిష్కారాల గురించి, 12నుండి17 ప్రతిదేశంలో నివాసస్వేచ్ఛ, ఆస్తిహక్కు, జాతీయత హక్కుతోసహా సంఘం పట్ల వ్యక్తి హక్కుల గురించి, 18నుండి 21 రాజ్యాంగపరమైన స్వేచ్ఛలు అనిపిలవబడే ఆలోచనా స్వేచ్ఛ, అభిప్రాయ వ్యక్తీకరణ, మతం, మనస్సాక్షి, వ్యక్తి శాంతియుత సహవాసం, సమాచారాన్ని స్వీకరించడం, అందించడం, ఆధ్యాత్మిక, ప్రజా రాజకీయ స్వేచ్ఛ, ఏదైనా మీడియా ద్వారా ఆలోచనలు పంచుకునే హక్కుల గురించి, 22నుండి27 వ్యక్తి ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను మంజూరు చేయటంలో తగినంత జీవన ప్రమాణాలకు విస్తారమైనహక్కును సమర్థిస్తూ మాతృత్వం లేదా బాల్యంలో వారికి ఇవ్వబడిన సంరక్షణ గురించి, 28నుండి30 ఈ హక్కులను వినియోగించుకునే సాధారణ మార్గాల గురించి నిర్దేశించడం గురించి చెప్పడం జరిగింది.




జాతీయ మానవ హక్కులకమి షన్ అనేది 1993 మానవ హక్కుల పరిరక్షణ చట్టానికి సంబంధించి భారతరాజ్యాంగం ప్రకారం 1993లో స్థాపిం చబడిన ఒక చట్టబద్ధమైనసంస్థ. పిహెచ్‌ఆర్ చట్టంలోని సెక్షన్2 (1) (డి) మానవ హక్కులను రాజ్యాంగం ద్వారా హామీఇవ్వబడిన లేదా అంతర్జాతీయ ఒడంబడికలలోపొందు పరచబడిన, భారతదేశంలోని న్యాయస్థానాలు అమలు చేయగలవ్యక్తి జీవితం, స్వేచ్ఛ, సమానత్వం, గౌరవానికి సంబంధించిన వాటిని హక్కులుగా పేర్కొంది. భారతదేశ మానవ హక్కులను పరిరక్షించడం, ప్రోత్సహించడం ఈ కమిషన్ లక్ష్యం. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులను కమిషన్ పరిష్కరిస్తుంది. తీర్మానాలు సూచనలను అందిస్తుంది. పౌర, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోంది. దాని పరిధిని విస్తృతం చేయడానికి, కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి, హెచ్‌ఆర్‌సి నెట్ పోర్టల్‌ను అనేక రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లను చేర్చి, ఫిర్యాదుల డూప్లికేషన్‌ను తొలగించడంలో కేసుల స్థితిని ట్రాక్‌చేయడంలో సహాయం చేస్తుంది. గతంలో ఈకమీషన్ వివిధవర్గాల మానవహక్కుల కారణాన్ని మెరుగుపరిచే నిర్దిష్ట సలహాలను జారీచేయడానికి తన ప్రయత్నాన్ని కొనసాగించింది. ఇది ఉద్దేశపూర్వకంగా స్వీయహాని, ఖైదీల ఆత్మహత్యాయత్నాలను తగ్గించడం, లింగమార్పిడి వ్యక్తుల సంక్షేమాన్ని నిర్ధారించడానికి సంబంధించి సలహాలను జారీచేసింది. వాతావరణమార్పు, వ్యాపారం, మానవ హక్కులు, మానసిక ఆరోగ్యం మెరుగుదలకు సంబంధించిన సమస్యలతోపాటు కమిషన్‌కు ప్రధాన ఆందోళనగా ఉన్న ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో వాయుకాలుష్యంపై నమోదు చేసిన స్వయంప్రతి పత్తికేసుల విచారణను కమిషన్ కొనసాగిస్తోంది. జాతీయ కమిషన్‌లు రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌లతో సమావేశాలు, క్యాంపుసిట్టింగ్, ప్రత్యేకరిపోర్టర్‌లు, ప్రత్యేక మానిటర్‌ల సందర్శనలు, మానవ హక్కుల ఉల్లంఘనలను పరిశీలించడం, పర్యవేక్షించడం, మూల్యాంకనం చేయడం, సలహా ఇవ్వడం నివేదించడం, జైళ్లు, అబ్జర్వేషన్ హోమ్‌లు, పాఠశాలలు, మానసిక ఆరోగ్య సంస్థలు, పోలీస్ స్టేషన్‌లు, బాలబాలికల కోసం జువైనల్ హోమ్‌లు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖలు, వృద్ధుల గృహాలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీలు మొదలైన వాటిలో ఎన్‌హెచ్‌ఆర్‌సి అనుసరించిన కొన్ని సమర్థవంతమైన విధానాలు దేశంలోని మానవ హక్కుల పరిస్థితిని గమనించి సంబంధిత అధికారులకు అవసరమైన సిఫార్సులు చేస్తుంది. ఈ ఏడాది నవంబర్ వరకు 44,940 కేసులు, 2023సం.లో 79,364 కేసులునమోదు చేయబడ్డాయి. ఇందులో ఉత్తరప్రదేశ్‌లో 32,666 (41.2), ఢిల్లీలో 5550 (7.0), బీహార్లో 4736 (6.0), తమిళనాడులో 3218(4.1), వెస్ట్‌బెంగాల్ 3564 (4.4), ఇతర రాష్ట్రాలలో 2960 (37.4) నమోదయ్యాయి. ప్రారంభమైనప్పటి నుండి గత 30 సంవత్సరాలలో, కమిషన్ 22.48 లక్షలకు పైగా కేసులను నమోదు చేసింది. 22.41 లక్షల కంటే ఎక్కువ కేసులను పరిష్కరించింది. హక్కుల ఉల్లంఘన బాధితులకు రూ.230కోట్లు మానవసాయంగా ఇప్పించింది. ●

# పిల్లల్లో పెరుగుతున్న నేర ప్రవృత్తి

బుగ్గన మధుసూదన్ రెడ్డి

ఇటీవల కాలంలో పిల్లల్లో నేర ప్రవృత్తి పెరిగిపోవడం అత్యంత బాధాకరం, దురదృష్టకరం! లేదా పెడదారిన వెళుతున్న పిల్లల్లో మార్పు తీసుకువచ్చేవరకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్ర కృషిచేసే కాలం ఆసన్నమైంది! ఈ మధ్యకాలంలో పిల్లల్లో నేరప్రవృత్తి విపరీతంగా పెరిగిపోయింది అనే దానికి నిదర్శనంగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది పిల్లలుచేసిన ఆకృత్యాలు, వారు హింసాత్మక, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటం వంటిచర్యలు అందుకు ఓ సాక్షి భూతంగా మన కళ్లముందు నిలుస్తున్నాయి. అనే మాట సత్యదూరం కాదు. ముఖ్యంగా పిల్లలు తెలిసో తెలియకో, క్రమశిక్షణలోపం నుంచో లేక సోషల్‌మీడియా ప్రభావం వల్లనో లేక మత్తు పదార్థాలు సేవించడం వల్లనో కాని, తమకు మంచి చెప్పేందుకు ప్రయత్నించిన ఉపాధ్యాయులపై సైతం విచక్షణరహితంగా దాడులకు పాల్పడటం, మత్తు మందులు సేవించి క్లాస్ రూమ్‌లోకి అడుగుపెట్టడం, ఆడ పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులు మందలించారు అనే నెపంతో వారి ముందే ఆత్మహత్య ప్రయత్నాలు చేయడం వంటి అనేక హింసాత్మక, చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడటం కొంతమంది పిల్లల్లో శృతిమించి పోవడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత ఆందోళనకరం. అదే మాదిరికొంతలో కొంత స్మార్ట్ ఫోన్ల ప్రభావం, తల్లిదండ్రుల నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల అలసత్వం వెరసి నేటి పిల్లలు ఇలా చెడు పంథాలోవెళుతూ ఆకతాయి పనులు చేయడం అనేది వారికి నిత్యకృత్యంగా మారడం ఇటీవల కాలంలో మరీ మితిమీరిపోయింది అనే మాట అక్షర సత్యం. అలాగే తమ పిల్లలు ఏదైనా తప్పు చేస్తే వారిని ఉపాధ్యాయులు దండించడం అనేది వారి విధి, బాధ్యత. అయితే బొత్తిగా విచక్షణ కోల్పోయిన కొంత మంది పిల్లల తల్లిదండ్రులు తప్పు చేసిన తమ పిల్లలకు నచ్చ జెప్పాల్సింది పోయి తమ పిల్లల్ని దండించిన ఉపాధ్యాయుల మీదకే దండేత్తుతుండటం ఏ మాత్రం భావ్యమో, సమంజసమో విద్యార్థుల తల్లిదండ్రుల వివేకానికే మనం వదిలేయాలి. అంతేగాకుండా ఒక్కొక్కసారి ఉపాధ్యాయులు



సైతం తమ గురుతర బాధ్యతను మరచి కొంతమంది పిల్లలపై చీటికీ మాటికీ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం మూలాన కూడా ఆ పిల్లల హృదయాలు గాయపడి వారు నేరస్థులుగా మారే ప్రమాదం సైతం పొంచి వుంది అనే మాటలో ఎంతోకొంత వాస్తవం ఉంది. ఇంకా చెప్పుకుంటూ పోతే తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ, పర్యవేక్షిస్తూ ఉండాలి. ఏవైనా తమ పిల్లల వ్యవహారశైలిలో మార్పులు చోటు చేసుకుంటే తక్షణమే వారిని సైకాలజిస్టుల దగ్గరకు తీసుకెళ్లివారి చెడు ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు తీవ్ర కృషి సల్పాలి. ఏదిఏమైన ఈ సందర్భంగా కొంతమంది మేధావివర్గాల వారు సెలవిచ్చిన ట్లు పిల్లలకు మద్యం, సిగరెట్లు, బీడీలు అమ్మకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, బాగా అభివృద్ధి చెందిన చైనా, ఆస్ట్రేలియా దేశాల మాదిరిగా చిన్నపిల్లలకు అశ్లీల సైట్స్, సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్స్ వంటివి అందుబాటులో లేకుండా చాలా కఠినమైన చట్టాల అమలులోకి తేవాల్సిన తక్షణ కర్తవ్యం గురుతర బాధ్యత మన కేంద్ర, రాష్ట్రప్రభుత్వ పెద్దల భుజస్కంధాలపై ఎంతైనా వుంది. ఏమైనా పిల్లల్లో రోజురోజుకు అడుగంటిపోతున్న మానవతా విలువలను తిరిగి వారిలో పెంపొందింప జేసేలా, అదేమాదిరి తమ పిల్లలకు ఏమైనా చెడు స్నేహాలు, వ్యసనాలుంటే సత్వరమే, తక్షణమే వాటిని వారు వదిలించుకునేలా వారి మనస్సులను ప్రక్షాళన చేయాల్సిన కర్తవ్యం. బాధ్యత ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులపై ఎంతైనా వుంది అనేమాట సత్యదూరం కాదు. అంతకు మించి చెడు పంథాలో వెళుతున్న పిల్లల నడవడికలో మార్పు తెచ్చేందుకు సైతం యుద్ధ ప్రాతిపదికన ఒక వైపు పిల్లల తల్లిదండ్రులు మరో వైపు ఉపాధ్యాయులు తీవ్ర కృషి చేయాల్సిన కాలం, తక్షణ అవసరం ఆసన్నమైంది. చీకట్లు కమ్ముకున్న పిల్లల జీవితాల్లో మనమంతా వెలుగులు నింపే ప్రయత్నం చేయడమే కాదు, అదేమాదిరి ఓ మానవతావాదులుగా కూడా ప్రతి ఒక్క ప్రజానీకం పిల్లలకు ఓ ఉజ్వల భవిష్యత్‌ను ప్రసాదించేందుకు సైతం తమ శక్తివంచన లేకుండా ప్రయత్నం గావిస్తే మాత్రం ఖచ్చితంగా, తప్పక నూటికి నూరుపాళ్లు ఓ మంచి ఫలితం దక్కి తీరుతుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. నేటి పిల్లలు ఓ బాధ్యత గల రేపటి భారత పౌరులుగా ఎదగాలి కాని, ఓ విధ్వంసకర శక్తులుగా అసలు ఏ మాత్రం, ఎలాంటి పరిస్థితుల్లో ఎదగకూడదు. ●

# ప్రజావాక్కు



## కఠిన శిక్షలు వేయాలి

మనదేశంలో రోజు రోజుకు అవినీతి పెరిగిపోతుంది. ముఖ్యంగామన తెలంగాణాలో అక్రమార్కుల సంఖ్య అమాంతంపెరిగిపోయింది. లంచం తీసుకుంటూ దొరికిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులకు సస్పెన్షన్‌తో సరిపెడుతున్నారు. దాంతో వారు నిర్భయంగా మళ్లీ కొంత కాలానికి ఎలాగో అలా తిరిగివిధుల్లోకి చేరిపోతున్నారు. మళ్లీ అదే తంతు. అదే తీరు అనేవిధంగా అక్రమాలకు పాల్పడుతున్నారు. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దిగమింగుతున్నారు. ముఖ్యంగా ఈ లంచావతారులు ఎక్కువగా జలమండలి ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రంగాలలో జరుగుతోంది. కావునా ప్రభుత్వం దీనిపై గట్టి చర్యలు తీసుకోవాలి. కేవలంసస్పెండ్‌లతో సరిపెట్టకుండా చట్టాలువీరిని కఠినంగాశిక్షి ంచాలి. నేరంరుజువు అయితే అటువంటి వారిని విధుల్లోకి ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకూడదు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పులుల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

మధ్యప్రదేశ్‌లో మరో రెండు పులుల సంరక్షణ కేంద్రాల ఏర్పాటుద్వారా భారత దేశంలో పులుల సంరక్షణ కేంద్రాల సంఖ్య59కి చేరింది. 1970లలో ప్రారంభించిన ప్రాజెక్ట్ టైగర్ ద్వారా ఇందిరాగాంధీ ఒక బృహత్తర కార్యానికి నాంది పలికింది. అయితే నర్మదా నది ఉత్తర భాగంలో ఉండే త్రపని, మాధవ్ పార్కులను పులుల సంరక్షణ కేంద్రాలుగా గుర్తించడం ద్వారా గొడుగు కింద జంతువులను కూడా కాపాడడానికి వీలు అవుతుంది. అంతమాత్రమే కాదు ఈ ప్రాజెక్ట్ టైగర్ అంతర్జాతీయ బిగ్‌క్యాట్ అలియన్స్‌కి నాంది ప్రస్తావనగా మారింది.

-భారత అవినాష్, జనగామ

## బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలి

హనుమకొండ జిల్లా అంబాల నుంచి పరకాలకు వెళ్లే దారిలో కంటాత్మకూరు బ్రిడ్జిపనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. నిత్యం ఈమార్గం గుండా బస్సులు వాహనాలు అనేక వాహనాలు నడుస్తుంటాయి. ఈ రహదారి పనులు ప్రారంభమై నాలుగునెలలు గడుస్తున్న పూర్తి స్థాయిలో కొనసాగడం లేదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ధామెర మండలం కంటాత్మకూర్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలి.

-తంగళ్లపల్లి కుమారస్వామి, హనుమకొండ జిల్లా

## బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలి

గల్లీకొక శంకర్ దాదా గుట్టులను విశదీకరించి ప్రచురించిన వార్త పరమసత్యం. గతంలో ఇటువంటి వార్తలెన్నోవచ్చినా ప్రభుత్వం ఏ చర్యలు సమగ్రంగా తీసుకోలేదని రుజువవుతూనే ఉంది. ఓ పది పదిహేను మందుల పేర్లను గుర్తుంచుకుని ఏ జబ్బు కైనా వాటినే తిప్పితిప్పి రాస్తున్నారు. ముఖ్యంగా గల్లీల్లోనే వీరి ఆటలు సాగుతున్నాయి. ఖరీదైన ఆసుపత్రులకు వెళ్లే స్తోమత లేక బీదలు వీరినే ఆశ్రయిస్తున్నారు. అధికరోగాలను కొని తెచ్చుకుంటున్నారు. బస్తీ దవఖానాలను రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మరింతగా నెలకొల్పాలి. వాటిలో నర్సులతో బాటు అర్హత గల వైద్యులను నియమించాలి. లేకపోతే లేమితనంతో బాటు రోగాల బాటపడాలి. పరిస్థితిశృతిమించకుండాప్రభుత్వాలు మేలుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## యుద్ధానికి ముగింపు ఎప్పుడు?

దాదాపు మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా కనిపించటంలేదు. ఒక్క భారతదేశం తప్ప ఏ దేశం, శాంతి చొరవకు రావడం లేదు. ఉక్రెయిన్ మాత్రం యుద్ధం ఆగిపోతుందనే ఆశతో ఉంది. కానీ రష్యా ఖండాంతర క్షిపణి దాడితో ఆ ఆశసన్నగిల్లింది. దీనికి తోడు ఉత్తర కొరియా సేనలు కూడా రష్యాకు బాసటగా నిలవడం అగ్నికి ఆజ్యం పోసినట్టయింది. ఉత్తర కొరియా, చైనాలు అమెరికాతో నేరుగా యుద్ధం చేసేసాహసం లేకపరోక్షంగా రష్యాకు సహాయపడుతూ యుద్ధాన్నిమూడవప్రపంచయుద్ధంస్థాయికి తీసుకెళ్లుతున్నాయి. ఇది చాలా ప్రమాదకరం. రష్యా ఒక వైపుశాంతికి తాము సిద్ధం అంటూనే ఇలా దాడిచేయడం సరికాదు. అమెరికా ప్రస్తుత ఎలెక్టెడ్ ప్రెసిడెంట్ దోనాల్డ్ ట్రంప్ 2025, జనవరి 20న అధికారంలోనికి వచ్చిన తర్వాత యుద్ధాన్నిఆపి శాంతి బాటపట్టిస్తానని చెప్పడం కొంత ఊరట కలిగించే సంగతే.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## గ్రంథాలయ అధికారులను నియమించాలి

రాష్ట్రంలో గ్రంథాలయ అధికారుల ఉద్యోగాలు నియమించాలి. 2008లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి గారు రాష్ట్రంలో ఉన్న కళాశాలలో గ్రంథాలయ పాలకులను నియమించడం జరిగింది. అప్పటి నుండి ఎటువంటి నోటిఫికేషన్ లేదు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని త్వరతగతిన పూర్తి చేసి కళాశాల, స్కూల్, గురుకులాల్లో ఆదర్శపాఠశాలలో గ్రంథపాలకులు నియమించాలి.

- కట్టుబడి తానీషా, అనంతపురం

# జంతువుల పరిరక్షణ సామాజిక బాధ్యత



రామ కిష్టయ్య సంగన భట్ల

హక్కులు కేవలం మనిషికే కాదు జంతువులకూఉండాలన్న ఉద్దేశ్యంతో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ అనిమల్ రైట్స్‌ని ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌ని 1998లో ప్రపంచ దేశాలు ఆమోదించాయి. మానవ హక్కుల దినమైన డిసెంబర్ 10న జంతువుల హక్కుల దినంగా చేయడం ద్వారా మనుషులు, జంతువులు ఒకటేనన్న సందేశం అందరికీ అందించడమే ఈ దిన ప్రధానలక్ష్యం. మాంసం కోసం, వినోదంకోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతువులను ఉపయోగించుకుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భూమి మీద మనుషులతోపాటు ఎన్నోరకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటేముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతుజాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగైపోతున్నాయి. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, ప్రధానంగా జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియజేస్తుంది. భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవజాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంతమవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రానురాను కనుమరుగైపోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణులవేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణారహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితి



ని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లోఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షి ంచడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. జంతు సంరక్షణ కోసం మనప్రభుత్వాలు ఏటా కోట్లరూపాయలను ఖర్చుచేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలాతయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపనపేరిట పెద్దఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగామారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యంలోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటిసారిగా 1898లో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్యప్రాణి జాతీయ పార్కు హేలీని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అనిపిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కులసంఖ్య 102. 1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమికవిధి. ఆదేశికసూత్రాల్లో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది. ఆనాటి ప్రధానిస్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈచట్టం ప్రకారం వన్యప్రాణుల వేటనిషేధం. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువులపట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడేవారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్లు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్లే వారికి రూ.100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428,429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువులహక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన జంతుసంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువులకూ తగినగౌరవాన్ని అందజేయడం అందరి బాధ్యత. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రపంచ ఇన్వెస్టర్లకు ఇపుడు భారత్ పెట్టుబడుల కేంద్రం



## రాజస్థాన్ పెట్టుబడుల సదస్సులో ప్రధాని మోడీ

**జైపూర్, డిసెంబరు 9:** ప్రపంచదేశాలనుంచే ఇన్వెస్టర్లు భారత్‌లోపెట్టుబడులు పెట్టేందుకు ఎంతో ఉత్సాహంచూపిస్తున్నారని ప్రధానిమోడీ అన్నారు. ఆయన ది రజైజింగ్‌రాజస్థాన్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ షమ్మిట్ 2024లో పాల్గొని ప్రసంగించారు. తొమ్మిదినుంచి 11వ తేదీవరకూ జరిగే ఈ సదస్సులో సంస్కరించు, పని తీరుపెంచు, పరివర్తనం తీసుకురా అన్న మంత్రంగా భారత్ చేసిన అభివృద్ధి ఇపుడు ప్రతిరంగంలోనూ కనిపిస్తోన్నదని అన్నారు. గడచిన పదేళ్లలో భారత్ పదవ పెద్ద ఆర్థిక వ్యవస్థల నుంచి ఐదవ స్థానానికి చేరిందని, గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ మారడంతో ఎగుమతులు రెట్టింపు అయ్యాయన్నారు. ఇక ఎఫ్‌డిఐలు కూడా రెండింతలుపెరిగాయని ఈ సమయంలో దేశంలో ఇన్‌ఫ్రాపై వ్యయాలు రెండు లక్షలకోట్ల నుంచి 12లక్షలకోట్లకు చేర్చినట్లు మోడీ అన్నారు. భారత్ వంటి వైవిధ్యభరితమైన దేశంలోప్రజాస్వామ్యం పరిఢవిల్లడం మనకు పెద్ద ఉపయోగం అని మరికొన్నేళ్లపాటు మనం అత్యంత యువదేశంగా ఉండనున్నామని ఇక్కడే అత్యధికంగా నైపుణనయవంతులయిన యువకులు ఉంటారని, ఇది టెక్,డేటా నడిపించే శతాబ్దమని గత పదేళ్లలో ఇంటర్నెట్ వినియోగం నాలుగురెట్లుపెరిగిందన్నారు. ఇక డిజిటల్ చెల్లింపుల్లో భారీగా పుంజుకుందని, స్వాతంత్ర్యం తర్వాత ప్రభుత్వాలు రాజస్థాన్ అభివృద్ధి, సంస్కృతిని నిర్లక్ష్యంచేసాయని, అందుకే ఈ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. వికాస్‌భీ, విరాసత్‌భీ మంత్రంగా మా ప్రభుత్వం పనిచేస్తోందని రాజస్థాన్‌లోని పరిస్థితులు పెట్టుబడులకు అనుకూలంగా ఉన్నాయని ఇక్కడి ప్రజలు బాగా నేర్చుకుంటారని, భారత్‌లో అతిపెద్ద సోఆలర్ పార్కుల్లో చాలావరకూ ఇక్కడే ఏర్పాటవుతున్నాయన్నారు. డ్రైపోర్టులకు ఇది అత్యంత అనుకూలమైన ప్రదేశమని రెండు ఎయిర్‌కార్గో కాంప్లెక్స్‌లు కూడా ఏర్పాటు చేసామన్నారు. రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ తొలుతమాట్లాడుతూ ఇప్పటికే రూ.30 లక్షలకోట్ల విలువైన ఎంఒయులు జరిగినట్లు తెలిపారు. అనంతరం వ్యాపారవేత్తలు బిర్లా గ్రూప్ నకు చెందిన కుమార మంగళం బిర్లా, మహీంద్ర అధినేత ఆనంద్‌మహీంద్ర, వేదాంత రిసోర్స్ వ్యవస్థాపకులు అనిల్ అగర్వాల్ ప్రసంగించారు.

# రాయితీలకంటే ఆ రెండుదేశాలు విలీనమే మేలు

## అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 9:** రెండుదేశాలకు అమెరికా భారీ రాయితీలు ఇవ్వడం కంటే ఆ రెండుదేశాలు అమెరికాలో విలీనం కావడం మంచిదని అమెరికాకు కాబోయే కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అన్నారు. కెనడా, మెక్సికో దేశాలకు భారీ ఎత్తున రాయితీలు ఇవ్వడం కంటే ఆరెండు అమెరికా రాష్ట్రాలయితే సరిపోతుందని అన్నారు. కెనడాకు ఏటా 100 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో ఎనిమిదిలక్షలకోట్లకుపైగా రాయితీలు ఇస్తున్నామని, ఇక మెక్సికోకు అయితే 300 బిలియన్ డాలర్లు అంటే 24 లక్షలకోట్లు సబ్సిడీలు ఇస్తున్నామని ఆయన చెపుతూ మనం ఆదేశాలకు ఎందుకు రాయితీలివ్వాలి ఆరెండుదేశాలు అమెరికాలో రెండు రాష్ట్రాలుగా విలీనం అయితే మంచిది కదా అని ట్రంప్ అన్నారు. అక్రమ వలసదారులను కట్టడిచేయకపోతే కెనడా, మెక్సికో దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తానని గతంలోనే హెచ్చరించారు. ఈ క్రమంలోనే కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో ఫ్లోరిడాకు వచ్చి ట్రంప్‌తో సమావేశం అయ్యారు. ఆ సమయంలో టారిఫ్‌లు సబ్సిడీలు అంశం చర్చకు వచ్చింది. వలసలు డ్రగ్స్ అక్రమ రవణా కట్టడి చేయడంలో విఫలం అయితే కెనడా అమెరికా 51వ రాష్ట్రంగాచేరాలని ఆయన ట్రూడోకు చురకలు అంటించినట్లు తేలింది. అమెరికాలోకి వస్తున్న అక్రమ వలసదారులగురించి ట్రంప్ స్పందించారు. అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే పుట్టకతో సంక్రమించే పౌరసత్వ అంశంపై దృష్టిసారిస్తానని చెప్పారు. జాతీయ అత్యయిక స్థితి తరహాలో వచ్చే నాలుగేళ్లలో అక్రమ వలసదారులను దేశం దాటిసానతనన్నారు. డ్రీమర్ ఇమ్మిగ్రెంట్స్ పరంగా ఒక ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తానన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తొలిరోజే క్యాపిటల్ భవనంపై దాడికేసును ఎదుర్కొంటున్నట్లు 900 మందికి క్షమాబిక్షపెడ్తానని ట్రంప్ అన్నారు. 2020 జరిగిన ఎన్నికల్లో ట్రంప్ ఓటమి తర్వాత 2021 జనవరి 6న ఆయన మద్దతుదారులు క్యాపిటల్ భవనంపైకి దూసుకొచ్చి దాడిచేసిన సంగతి తెలిసిందే. తన మద్దతుదారులపై కేసు దర్యాప్తులో అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు.

# అవినీతి ఆరోపణల కేసులో..

# తొలిసారి బోనెక్కనున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు



**జెరూసలేం, డిసెంబరు 9:** గాజాపై యుద్ధం కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు యుద్ధనేరాల అభియోగాలపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి అరెస్టు వారెంట్ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు మరో ఇబ్బందికర పరిణామం ఎదురుకానుంది. స్వదేశంలో అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసుల్లో ఆయన తొలిసారి న్యాయస్థానం బోనెక్కనున్నారు. వీటి విచారణ మంగళవారం మొదలుకానుంది. దీంతో నేరారోపణలు ఎదుర్కొంటున్న తొలి ఇజ్రాయెల్ ప్రధానిగానూ నిలవనున్నారు. మోసం, నమ్మకద్రోహం, అవినీతి ఆరోపణలు మూడు వేర్వేరు వ్యవహారాలకు సంబంధించి మంగళవారం నుంచి న్యాయస్థానంలో విచారణ మొదలు కానుంది. అయితే, గతంలో వచ్చిన ఆరోపణలను నెతన్యాహు ఖండించారు. దశాబ్దాల రాజకీయ ప్రస్థానం, అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు కలిగిన నేతగా పేరొందిన ఆయన అవినీతి ఆరోపణలు కేసులో కోర్టు బోను ఎక్కనుండటం కీలకంగా మారింది.

**భూగర్భ ఛాంబర్‌లో..** ప్రస్తుతం గాజా యుద్ధం కొనసాగుతుండటం, హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణ ఒప్పందం వంటి కారణాలతో అవినీతికి సంబంధించిన కేసుల విచారణను ఆలస్యం చేసేందుకు నెతన్యాహు యత్నించారు. కానీ, డిసెంబరు 10 నుంచి విచారణ మొదలుపెట్టాలని న్యాయమూర్తులు ఆదేశించడంతో ఆయన న్యాయస్థానంలో హాజరుకాక తప్పని పరిస్థితి నెలకొంది. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా టెల్‌అవీవ్ కోర్టులోని భూగర్భ ఛాంబర్‌ను ఎంచుకున్నట్లు సమాచారం.

నెతన్యాహుపై విచారణ మొదలుకానుండటం ఆయన సన్నిహితుల్లోనూ ఆందోళనలను రేకెత్తిస్తోంది.

కీలక దస్త్రాలు, రహస్య సమాచారం లీక్‌కు సంబంధించిన వివిధ కేసుల్లో ప్రధాని సలహాదారులు ఆరోపణలు ఎదుర్కొంటుండటంతో వారిలోనూ భయాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఈ కేసులతో ప్రధానికి నేరుగా సంబంధం లేనప్పటికీ ఇవీ ఆయన ప్రతిష్ఠను దెబ్బతీసేవేననే వాదన వినిపిస్తోంది.

ఇదిలా ఉంటే తనకు అనుకూలంగా కవరేజీ ఇచ్చేందుకు గాను కొన్ని మీడియా సంస్థలకు సాయం చేయడంతోపాటు ఓ హాలీవుడ్ ప్రొడ్యూసర్ నుంచి ఖరీదైన బహుమతులు తీసుకొని అతడికి ప్రయోజం చేకూర్చారని నెతన్యాహుపై ఆరోపణలు వచ్చాయి. వీటికి సంబంధం 2020లోనే విచారణ మొదలైంది.

# ఆప్ రెండోజాబితాలో మాజీ డిప్యూటీ సీఎం సిసోడియా



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఢిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది తొలినాళ్లలోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే తొలి జాబితాను విడుదలచేసిన ఆమ్ ఆద్మీపార్టీ తాజాగా రెండోజాబితాకూడా విడుదలచేసింది మాజీ డిప్యూటి సీఎం మనిశ్ సిసోడియా పేరును ప్రకటించారు. అయితే ఆయన ఎప్పుడూ పోటీచేసే పటపడ్ గంజ్ స్థానంనుంచి కాకుండా జంగ్‌పురానుంచి పోటీ చేయడం గమనార్హం. ఎన్నోఏళ్లుగా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఆస్థానంనుంచి ఇటీవల ఆప్‌లోచేసిర ప్రముఖ యుపిఎస్‌సికోచ్ అవధ్ ఓఝా పోటీచే యనున్నారు. మనీలాండరింగ్‌తో ముడిపడిన ఢిల్లీమద్యం కుంభకోణం కేసులో 17 నెలలుగా తీహార్‌జైలులో ఉన్న సిసోడియా ఆగస్టులో విడుదలయ్యారు. మద్యంకుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని జైలుకువెళ్లి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ప్రజలు మళ్లీ తనకు విశ్వసనీయత సర్టిఫికేట్ వచ్చేవరకూ సీఎం పదవిలో ఉండబోనని కొన్ని నెలలక్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన సీఎం పదవికి రాజీనామాచేసి రానున్న ఎన్నికలకోసం పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. ఆప్‌నేత అతిశి ఢిల్లీకిసీఎంగా ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీమంత్రిగా పనిచేసిన కైలాశ్ గెహ్లోత్ ఇటీవలే బిజెపిలో చేరిపోయారు.




# శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఒకదేశం ఒకే ఎన్నిక విధానంపై కేంద్రం మరో అడుగు ముందుకు వేసిందని తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాలసమావేశాల్లోనే ఇందుకు సంబంధించిన బిల్లునుప్రవేశపెట్టే అవకాశం ఉందని బిజెపినేతలు చెపుతున్నారు. ఆ తర్వాత ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి సిఫారసుచేసే సూచనలున్నాయి. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీరాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ రూపొందించిన నివేదికను కేబినెట్ ఇటీవలే ఆమోదించింది. సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యా యమూర్తులు, హైకోర్టున్యాయమూర్తులతోసహా 32 పార్టీలు పలువురుప్రముఖులు దీనిని సమ ర్థించారు. 18 రాజ్యాంగసవరణలను ప్యానల్ సిఫారసు చేసింది.ఇదిలా ఉంటే ఈశీతాకాల సమావేశాల్లోనే వక్ఫ్‌చట్టసవరణ బిల్లుతోసహా పలు బిల్లులను కేంద్రంప్రవేశపెట్టాల్సి ఉంది. వాటితోపాటే జమిలి ఎన్నికల బిల్లును కూడా ప్రవేశపెట్టేందుకు కసరత్తులు పూర్తి చేసినట్లు సమాచారం.

# విదేశీ శక్తులు వస్తే మనం లాలీపాప్‌లు తింటుకూర్చుంటామా?

## బంగ్లాదేశ్ నేతల వ్యాఖ్యలపై మండిపడిన మమత



**కోల్‌కత్తా, డిసెంబరు 9:** బంగ్లాదేశ్‌లోని కొందరు నాయకులుచేస్తున్న వ్యాఖ్యలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తంచేసారు. విదేశీ శక్తులు ఆక్రమణకు వస్తే భారతీయులేమైనా లాలీపాప్‌లు తింటూ కూర్చుంటారా అని అన్నారు. పశ్చిమబెంగాల్, బీహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్‌నేషనలిస్ట్‌పార్టీనేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగాపరిగణించిన దీదీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తానతరు. బెంగాల్ అసెంబ్లీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ కొందరు బంగ్లాదేశ్ నాయకులుచేస్తున్న వ్యాఖ్యలుప్రస్తావించారు. కేంద్రం తీసుకునే ఎటువంటి నిర్ణయానికైనా పశ్చిమబెంగాల్ కట్టుబడి ఉందన్నారు. ఇదే సమయంలో బంగ్లాలో కొందరుచేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించవద్దని సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్రప్రజలకు విజ్ఞప్తిచేసారు. మనదేశ విదేశాంగ కార్యదర్శి బంగ్లాదేశ్‌లో ఉన్నారని, ఇక్కడున్నవారు అనవసరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు. బంగ్లాదేశ్‌లోని మైనార్టీలపై జరుగుతున్న దాడులు అక్కడినేతల వ్యాఖ్యలను మన రాష్ట్రంలో ఇమామ్‌లు కూడా ఖండించారని గుర్తుచేసారు. అక్కడ పరిస్థితులు దిగజారితే మన బంధువులు మిత్రులపైనా ప్రభావం పడుతుందని, అందుకే వ్యాఖ్యలు చేసే సమయంలో సంయమనం పాటించాలని కోరారు. రాష్ట్రంలో పరిస్థితులు దిగజారకుండా ఉండేందుకు అందరం కలిసి పనిచేయాలని బెనర్జీ అన్నారు. బెంగాల్, బీహార్,ఒడిశాలపై తమ దేశానికి చట్టబద్ధ హక్కులు ఉన్నాయంటూ ఇటీవల ఢాకాలో జరిగిన సభలో బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీనేతలు వెల్లడించడం చర్చకు దారితీసింది. భారత విదేశాంగ నిబం ధనలను రాష్ట్రప్రభుత్వం, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ విధిగా పాటిస్తుందని చెప్పారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల నేపథ్యంలో అక్కడి విదేశాంగ కార్యదర్శి మహ్మద్ జషీముద్దీన్ సలహాదారు తౌహిద్ హుస్సేన్‌లతో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హిందువులు మైనార్టీలభద్రతపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తంచేసారు. చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుసహా భారత సరిహద్దుల్లో బంగ్లా దళాలు డ్రోన్లు మోహరించడంపైనా మాట్లాడామని భేటీ తర్వాత చెప్పారు.

# జార్జ్ సోరోస్ ఫౌండేషన్ నుంచి నిధులు పొందిన సంస్థతో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి అనుబంధం

## తీవ్రంగా ఆరోపించిన బిజెపి



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఫోరం ఆఫ్ ది డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్ ఫౌండేషన్‌కు సహ అధ్యక్షురాలిగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి, జార్జ్‌సోరోస్ ఫౌండేషన్ నుంచి నిధులు పొందిన సంస్థకు సంబంధం ఉందని బిజెపి ఆరోపించింది. కశ్మీర్ ఒక స్వతంత్ర రాజ్యంగా ఉండాలన్న ఆలోచనకు ఈ ఫౌండేషన్ మద్దతు తెలిపిందని, భారత అంతర్గత రాజకీయాలను ప్రభావితం చేయడానికి విదేశీ సంస్థలు ప్రయత్నిస్తున్నాయని చెప్పడానికి ఇదో ఉదాహరణ అని ఎక్స్ వేదికగా విరుచుకుపడింది. రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ నేతృత్వం వహించడం జార్జ్‌సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని తెలిపింది. పారిశ్రామికవేత్త అదానీ విషయంలో లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ నిర్వహించిన విలేకరుల సమావేశాన్ని ఈ సంస్థ ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఇది వారి బలమైన బంధాన్ని చాటుతోంది. జార్జిసోరోస్ తమకు పాత మిత్రుడని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ బాహాటంగానే చెప్పారు అని గుర్తుచేసింది. భారత అంతర్గత రాజకీయాల్లో తాము వేలు పెట్టడం లేదని అమెరికా తోసిపుచ్చినా బిజెపి ఎంపి నిశికాంత్ దుబె మరిన్ని ఆరోపణలు చేశారు. ఈ అంశంపై రాహుల్‌గాంధీకి సోమవారం లోక్‌సభలో 10 ప్రశ్నలు సంధిస్తాం. వ్యవస్థీకృత నేరాలు, అ వి నీ తి ని నివేదించే ప్రాజెక్టు అనే మీడియా పోర్టల్, హంగేరియన్, అమెరికన్ వ్యాపారవేత్త తో కుమ్మక్కయి దేశ ఆర్థిక రంగాన్ని నా శ న ం చే సి మోడీ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ విషయంలో అమెరికా దౌత్యకార్యాలయం వివరణను మళ్లీమళ్లీ చదివాను. ఒసిసిఆర్‌పి సంస్థకు అమెరికా ప్రభుత్వం నుంచి, సోరోస్ ఫౌండేషన్ నుంచి నిధులు అందుతాయని అది స్పష్టం చేస్తోంది అని ఎక్స్‌లో ఆరోపించారు.

అగ్రరాజ్యంపై బిజెపి ఆరోపణలు ఆ పార్టీ నేతల కుటిల మనస్తత్వాలను తెలియచేస్తున్నాయని కాంగ్రెస్‌సీ నియర్‌నేత శశి థరూర్ విమర్శించారు. ఇలాంటి ప్రవర్తన భారత్‌కు ఇబ్బందికరంగా మారొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం, దౌత్యం అంటే బిజెపికి అర్థం కాదని, చిల్లర రాజకీయాలకు ఆ పార్టీ పాల్పడుతోందని అన్నారు.

# బంగ్లాదేశ్‌కు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ

## ఉద్రిక్తతల నేపథ్యంలో కీలకాంశాలపై చర్చలు



**ఢాకా, డిసెంబరు 9:** ద్వైపాక్షిక సంబంధాల్లో ఉద్రిక్తతలు తలెత్తడంతో చర్చలు జరిపేందుకు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి బంగ్లాదేశ్‌కు వెళ్లారు. ఆ దేశ విదేశాంగ శాఖ కార్యదర్శి మహమ్మద్ జషీముద్దీన్‌తో ఆయన కీలక అంశాలను చర్చించే అవకాశం ఉంది. సోమవారం ఉదయం భారత వాయుసేన విమానంలో విక్రమ్ ఢాకా చేరుకున్నారు. బంగ్లాదేశ్‌లో ఆయనకు విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి స్వాగతం పలికారు. ఆ తర్వాత మిశ్రి–మహమ్మద్ జషీముద్దీన్‌లు చర్చలు జరిపారు.

ఇక ఈ పర్యటనలో భాగంగానే మిశ్రి బంగ్లాదేశ్ తాత్కాలిక విదేశాంగ మహమ్మద్ తౌహిద్ హోస్సానితో చర్చలు జరపనున్నారు. అదే సమయంలో ఆ దేశ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనుస్‌తో కూడా ఫోన్‌కాల్‌లో మర్యాదపూర్వకంగా మాట్లాడనున్నారు.

బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనారిటీలపై దాడులు తీవ్రమైన వేళ మిశ్రి పర్యటన చోటుచేసుకోవడం గమనార్హం. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. దీనికి నిరసనగా పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల వద్ద ఆందోళనలు జరిగాయి. ఇటీవల త్రిపురలోని అగర్తలాలో ఉన్న బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయం ముందు వందల మంది ప్రజలు ఆందోళనకు దిగారు. ఆ ఆఫీస్‌ను బంద్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వీరిద్దరూ ఢాకా నుంచి పని చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగి నట్లయింది. కోల్‌కతాలోని డిప్యూటీ హైకమిషనర్ షిక్దార్ మహమ్మద్ అష్రఫుల్ రహ్మాన్, అగర్తలలోని అసిస్టెంట్ హైకమిషనర్ ఆరిఫ్ మహమ్మద్‌ను రీకాల్ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశం కూడా మిశ్రి పర్యటనలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. అంతేకాదు.. బంగ్లాదేశ్ దళాలు భారత సరిహద్దుల్లో డ్రోన్ల మోహరింపు తదితర అంశాలపై ఇరువర్గాలు తమ అభిప్రాయాలను పంచుకొనే అవకాశం ఉంది.



# ఏకగ్రీవం కానున్న మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఎన్నిక

**ముంబయి, డిసెంబరు 9:** మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బిజెపికి చెందిన రాహుల్ నర్వేకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు రంగం సిద్ధం అయింది. నర్వేకర్ ఆదివారం సీఎం ఫడ్నవిస్, డిప్యూటీ సిఎంలు షిండే, అజిత్‌లతోకలిసి అసెంబ్లీ కార్యదర్శి జితేంద్ర భోలెకు నామినేషన్ పత్రాలు అందించారు. స్పీకర్‌పదవికి పోటీ పడరాదన్న మహావికాశ్ అఘాడి నిర్ణయంతో నర్వేకర్ ఎన్నిక ఏకగ్రీవంకానుంది. అసెంబ్లీలో బలపరీక్ష అనంతరం స్పీకర్ ఎన్నికపై నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రత్యేక సమావేశంలో గవర్నర్ సిపి రాధా కృష్ణన్, శాసనసభ, శాసనమండలి సభ్యులతో జరిగే ఉమ్మడి సమావేశంలో ప్రసంగిస్తారు. ప్రోటోకాల్ ప్రకారం డిప్యూటి స్పీకర్‌పదవిని తమ కూటమిలోని పార్టీలకు వదిలేయాలని ఎంవిఎ నేతలు ఆదివారం సీఎం ఫడ్నవిస్‌ను కలిసి కోరారు. ప్రతిపక్షనేత పదవిని కూడా ఇవ్వాలని వారన్నారు.కాగా స్పీకర్ నర్వేకర్ కొలాబా నుంచి ఎన్నికయ్యారు. నర్వేకర్ గత 14వ అసెంబ్లీ స్పీకర్‌గా రెండున్నరేళ్లపాటు కొనసాగారు.ఆ సమయంలో శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాల వ్యవహారంపై మహాయుతి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారన్న విమర్శలు ఎదుర్కొన్నారు.

# ఢిల్లీలో స్కూళ్లకు బాంబు బెదరింపు

## తనిఖీలు చేపట్టిన అధికారులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలంరేపింది. దాదాపు 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపు ఇ మెయిళ్లు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా స్కూళ్లలో తనిఖీలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా విద్యార్థులను ఇళ్లకు పంపించేశారు. ఆర్కేపురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పశ్చిమవిహార్‌లోని జిడి గోయెంకా స్కూళ్లకు సోమవారం ఉదయం బెదిరింపు ఇ మెయిల్ వచ్చింది. మరికొన్ని పాఠశాలలకు నిన్న అర్ధరాత్రే ఈ బెదిరింపులు వచ్చినట్లు ఢిల్లీ పోలీసులు గుర్తించారు. పాఠశాలల ఆవరణలో పేలుడు పదార్థాలను అమర్చామని, వాటిని పేల్చకుండా ఉండాలంటే 30వేల డాలర్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించినట్లు తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, బాంబు నిర్వీర్యదళంతో ఆయా స్కూళ్లకు వెళ్లి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతానికి ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. మెయిల్ వచ్చిన ఐపి అడ్రస్‌ను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది ఆరంభం నుంచి ఢిల్లీ, ఇతర ప్రాంతాల్లో పాఠశాలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక, అక్టోబర్‌లో రోహిణి ప్రాంతంలోని ఓ సిఆర్పీఎఫ్ స్కూల్ బయట బాంబు పేలుడు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది.

# విత్తన ధృవీకరణ సంస్థలో రూ.10 కోట్ల ఘరానా మోసం

## కీలకసూత్రధారి ఆఫీసు బంట్రోతు

**భోపాల్, డిసెంబరు 9:** మధ్యప్రదేశ్‌లో ఓ ఘరానా మోసంచోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ సీడ్‌సర్టిఫికేషన్ ఏజెన్సీ కార్యాలయంలో బంట్రోతుగా పనిచేసే బ్రిజేందద్రాస్ నామ్‌దేవ్ అనే వ్యక్తి మరో ఐదుగురి సాయంతో రూ.10 కోట్ల కుంభకోణానికి ప్రయత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం నిందితులు తొలుత బ్రిజేంద్రను ప్యూన్‌గా కాకుండా డ్రాయింగ్; డిస్బర్సింగ్ అధికారిగా చూపించి బ్యాంకుల్లో పనిచేస్తున్న మరికొందరు నిందితుల సాయంతో విత్తన ధృవీకరణ విభాగానికి సంబంధించిన నకిలీ పత్రాలు డాక్యుమెంట్లను చూపించి రూ.10 కోట్లను ఆతడి అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసారు. అనంతరం ఆమొత్తాన్ని 50 వేరువేరు ఖాతాలకు బదిలీచేసి ఆ నగదుతో ప్రభుత్వంనుంచి లబ్ది పొందేందుకు భూముల కొనుగోలుకు యత్నించారు. ప్రభుత్వ జాతీయ పశుసంవర్ధక పథకం కిందక ఒనుగోలుచేసిన భూమిలో ప్రాజెక్టులు ప్రారంభించి ఈపథకం ద్వారా వచ్చే సబ్సిడీని పొందాలని ప్లాన్‌చేసారు. శాఖాపరమైన ఇబ్బందులు రాకుండా నకిలీ దస్త్రాలు, సీళ్లసైతం తయారుచేసారు. వారిపథకం బెడిసికొట్టడంతో ప్యూన్‌తోసహా ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టుచేసారు. విత్తన ధృవీకరణ అధికారి సుఖ్‌దేవ్‌ప్రసాద్ అహిర్వార్‌కు అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదుచేసాడని, దీనితో ఈ కుంభకోణం బయటకు వచ్చిందని అన్నారు.



ప్రధాన నిందితుడైన బ్రిజేంద్రదాస్ నామ్‌దేవ్ నాలుగు నెలలకిందటే పథకరచన చేసాడని, పోలీసులు పేర్కొన్నారు. నిందితుల బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసామని, వారి వద్ద ఉన్న నకిలీపత్రాలు, భూములను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసలు తెలిపారు.

# చెన్నై నుంచి బయలుదేరిన విమానంలో సాంకేతిక లోపం..

# అత్యవసరంగా దారి మళ్లించిన పైలట్



**చెన్నై, డిసెంబరు 9:** చెన్నై నుంచి కొచ్చి బయలుదేరిన ఓ ప్రైవేటు విమానాన్ని సాంకేతిక లోపం కారణంగా అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు చెన్నై విమానాశ్రయం అధికారులు పేర్కొన్నారు. సోమవారం తెల్లవారుఝామున 117 మంది ప్రయాణికులతో చెన్నై నుంచి కొచ్చి బయలుదేరిన ఓ ప్రైవేట్ విమానంలో సాంకేతికలోపాన్ని గుర్తించిన పైలట్ తిరిగి చెన్నైకి దారి మళ్లించారని తెలిపారు. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని మరో విమానంలో వారిని తమ గమ్యస్థానానికి పంపనున్నామన్నారు. మరో ఘటనలో ఢిల్లీ నుంచి షిల్లాంగ్ వెళుతున్న స్పైస్‌జెట్ విమానంలోనూ సాంకేతికలోపం తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు. విమానాన్ని అత్యవసరంగా పట్నాలోని జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసినట్లు తెలిపారు. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు.



# బంగ్లాదేశ్‌లో చిన్మయ్ కృష్ణదాస్‌పై మరో కేసు

**ఢాకా, డిసెంబరు 9:** ఇస్కాన్ ప్రచారకర్త, ప్రముఖ హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్‌పై బంగ్లాదేశ్‌లో మరో కేసు నమోదైంది. ఆయనతోపాటు వందలాది మంది అనుచరులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇప్పటికే దేశద్రోహం ఆరోపణలపై కృష్ణదాస్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా హెఫాజాత్–ఎ–ఇస్లామ్ కార్యకర్త ఇనాముల్ హక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయినట్లు బంగ్లా మీడియా వర్గాలు వెల్లడించాయి. గత నెల 26న చిట్టగాంగ్ కోర్టు ప్రాంగణంలో సంప్రదాయ దుస్తులు ధరించినందుకు చిన్మయ్ కృష్ణదాస్, ఆయన అనుచరులు తనపై దాడి చేశారని ఇనాముల్ హక్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తన కుడి చేయి విరిగిందని, తలకు తీవ్రమైన గాయాలయ్యాయని తెలిపాడు. దాడిలో తీవ్ర గాయాలపావడంతో నాటి నుంచి చికిత్స పొందుతున్నానని, తాజాగా డిశ్చార్జ్ కావడంతో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశాడని ఆ కథనాలు వెల్లడించాయి. కృష్ణదాస్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నాడని, 164 మంది గుర్తించబడిన వ్యక్తులు, మరో 500 మంది వరకు గుర్తుతెలియని వ్యక్తులను నిందితులుగా పేర్కొన్నట్లు తెలిపాయి.

దేశద్రోహం ఆరోపణలపై చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిని బంగ్లాదేశ్ పోలీసులు గత నెల 26న అరెస్టు చేసి జైలుకు పంపారు. ఆయన అరెస్టును నిరసిస్తూ వేలాది మంది హిందువులు ఆందోళనకు దిగారు. నిరసన తెలుపుతున్న హిందువులపై పోలీసులు కాల్పులు జరపడం ఉద్రిక్తతకు దారి తీసింది. హిందూ సంస్థ సమ్మిళిత సనాతన నేత అయిన బ్రహ్మచారిని హజ్రత్ విమానాశ్రయ సమీపంలో అరెస్టు చేసి, అనంతరం చిట్టగాంగ్‌కు తీసుకువచ్చారు. అక్టోబరు 25న బ్రహ్మచారి ఒక ర్యాలీ సందర్భంగా జాతీయ జెండాను అవమానపర్చారంటూ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ నేత ఖలీదా జిలా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై దేశద్రోహం కేసు నమోదైంది.

# గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా పనులు వేగవంతం చేయాలి: మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి



### - ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించవద్దన్న మంత్రి

**విజయవాడ.డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగ నాటికి గుంతల రహిత రోడ్లే టార్గెట్ మరమ్మతు పనులను మరింత ముమ్మరం చేయాలని ఆర్అండ్‌బీ శాఖ రాష్ట్ర రహదారులు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం మేరకు ఒక నెల గడువు మాత్రమే ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో నిర్దిష్ట కాల వ్యవధిలో పనులను పూర్తి చేసేలా.. ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగాలని మంత్రి అధికారులకు సూచించారు. సోమవారం విజయవాడలోని ఈ ఎన్ సీ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొనడం జరిగింది.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత 5 ఏళ్ల పాటు నరకయాతన చూసిన ప్రజలకు మెరుగైన రహదారులు కల్పించాలనే లక్ష్యంతో.. రోడ్ల మరమ్మత్తులకు సంబంధించిన పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. కాబట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయడానికి నిర్ధిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.. రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్ల వారీగా క్షేత్రస్థాయి నుంచి అందుతున్న రోజు వారి ప్రగతి వివరాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు.. రాష్ట్రంలోని మొత్తం 45,378 కి.మీ మేర రాష్ట్ర మరియు జిల్లా ప్రధాన రోడ్లు ఉండగా, అందులో 22,299 కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. మొత్తంగా రూ. 861 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మతులకు సంబంధించి 2468 కి.మీ మేర రోడ్లను గుంతల రహిత రహదారులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.. ఇప్పటికే ముఖ్యమంత్రి సైతం రోడ్ల ప్రగతిపై ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల వివరాలను ఆరా తీస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు మరింత నిబద్ధత పనిచేయడం ద్వారానే సకాలంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు.. కొన్ని జిల్లాల్లో రోడ్ల మరమ్మతుల పనులు వెనుకబడి ఉండటంపై మంత్రి సంబంధిత డివిజన్ అధికారులపై సీరియస్ అయ్యారు.. ప్రభుత్వం రోడ్ల విషయంలో సీరియస్ గా ఉన్న నేపథ్యంలో సకాలంలో పనులు పూర్తి చేయకపోతే అధికారులపై చర్యల తీసుకోక తప్పదని మంత్రి హెచ్చరించడం జరిగింది.. ఇటీవల కాలంలో ఈశాన్య రుతుపవనాల కారణంగా దక్షిణ కోస్తా, రాయలసీమల్లో కురిసిన వర్షాలతో ఆయా ప్రాంతాల్లో పనుల్లో కొంత జాప్యం జరిగిందని, ఇకపై ఆయా ప్రాంతాల్లోనూ మరింత ముమ్మరంగా పనులు ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత డివిజన్ల అధికారులకు మంత్రి సూచించారు. ఇప్పటికే దాదాపు అన్ని చోట్ల టెండర్ల ప్రక్రియను పూర్తి చేసిన నేపథ్యంలో రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేసే విధంగా ముందుకు సాగాలన్నారు.

# నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సహకారంతో శిక్షణ: విజయవాడ ఎపిం కేశినేని చిన్ని

**విజయవాడ,డిసెంబరు 9.ప్రభాత వార్తప్రతి నిధి:** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సహకారంతో విజయవాడ పార్లమెంట్ పరిధిలోని యువతి, యువకులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీలో గ్రామీణ ప్రాంతంలోని యువతకు స్వయం ఉపాధిపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటి విడతగా తిరువూరు నియోజకవర్గం నుంచి 50 మంది యువతీ, యువకులను ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ఆధ్వర్యంలో సోమవారం ఉదయం హైదరాబాద్‌కు బృందం పయనమైంది. ఈ రోజు ఉదయం తిరువూరు నియోజవర్గం నుంచి హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీకి బస్సు బయలుదేరింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో యువతకు ఈ శిక్షణ ఉపకరిస్తోందని తెలిపారు.

దీని వలన ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. నిపుణతా రంగాలపై అవంగాహన లభిస్తుంద న్నారు. పార్లమెంటరీ నియోజకవర్గంలోని ప్రతి అసెంబ్లీ సిగ్మెంట్‌నుంచి యువతీ, యువకులకు ఈ శిక్షణ ఇపిస్తా మన్నారు. విజ యవాడ నగ రాభివృద్ధికి అనేక చర్యలను కార్య చరణలో పెట్టా మన్నారు. నగర శివారు ల్లోని మూల పాడు ఇంటర్నెషనల్ క్రికెట్ స్టే డి య ం న ం అ బి. వ ృ ద్ధి చే న న్తు న్నా వ ని తెలిపారు. ప్రస్తుత మిక్కడ రంజీట్రోఫీ మ్యాచ్‌లు ఎక్కవ జరుగుత ున్నా యన్నారు.



ఐపిఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహించే అవ కాశా లున్నాయి, మూలపాడు

స్టేడియంలో క్రికెట్ శిక్షణకు,ప్రాక్టీస్‌కు మంచి అవకాశాలున్నాయన్నారు,

# నటుడు మోహన్‌బాబు కుమారుడు మంచు మనోజ్‌పై దాడి

### సైబరాబాద్ కమిషనర్‌కు నటుడు మోహన్‌బాబు తనపై దాడి చేశారని ఫిర్యాదు

**సరూర్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ సీనియర్ నటుడు, నిరా ్మత మంచు మోహన్‌బాబు చిన్న కుమారుడు.. నటుడు మంచు మనోజ్ తనపై దాడి జరిగిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నగర శివార్లలోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు సోమవారం సాయంత్రం వచ్చిన ఆయన ఇన్ ్సపెక్టర్ గురువారెడ్డికి లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. స్థానిక జల్‌పల్లిలో తమకు సంబంధించిన మంచు టౌన్‌షిప్‌లోని ఫాంహౌస్‌లో తనపై దాడి జరిగిందంటూ ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అదే విధంగా దాడిలో తనకు అయిన గాయాలకు గాను ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకున్న చికిత్స కు సంబంధించిన మెడికో లీగల్ రికార్డు సర్టిఫికెట్‌ను కూడా అందజేశారు. మంచు మనోజ్ అందజేసిన ఫిర్యాదు ప్రకారం ఇన్స్‌పెక్టర్ గురువారెడ్డి దాడికి సంబంధించి తెలిపిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం జల్‌పల్లి మంచు టౌన్‌షిప్ ఫాంహౌస్ నివాసంలో ఫ్యామిలీతో ఉన్న సమయంలో దాదాపు పది మంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు ఈ క్రమంలో మనోజ్ గట్టిగా అరుస్తూనే వారిని అడ్డుకునే ప్రయత్నంలో వారంతా పారిపోయారని తెలిపారు. అయితే దాడిలో మెడ, కడుపు తదితర భాగాల్లో గాయాలు కాగా మనోజ్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వెళ్ళగా ఫాంహౌస్‌లో ఉన్న సిసి కెమెరా పుటేజీలను మాయం చేశారని పేర్కొన్నారు. కాగా తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందనీ ఈ నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మనోజ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. మోహన్‌బాబు, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు ప్రస్తావించని మనోజ్ ఇదిలా ఉండగా దాడికి గురై ఫిర్యాదు చేసిన మంచు మనోజ్ తన తండ్రి మోహన్‌బాబుపై గానీ ఏ ఇతర కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేయలేదు. ఆస్తి తగాదాలనీ.. మోహన్‌బాబుకు మనోజ్‌కు గొడవ జరిగినట్లు తీవ్ర చర్చనీయాంశమై సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన నేపథ్యంలో మనోజ్ మాత్రం వాటికి సంబంధించి ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం. కేవలం తనపై గుర్తు తెలియని వ్యక్తులు మాత్రమే దాడి చేశారని ఆయన ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. అయితే సోమవారం ఉదయం మోహన్‌బాబు



పహాడీషరీఫ్ పిఎస్ (మంచు మనోజ్ ఫిర్యాదు)

కుమార్తె మంచు లక్ష్మి దాడి జరిగిన ఫాం హౌస్‌కు వచ్చి మనోజ్‌తో మాట్లాడి వెళ్ళినట్లు తెలిసింది. నటుడు మంచు మనోజ్‌పై జరిగిన దాడి ఉదంతానికి సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తామని పహాడీషరీఫ్ ఇన్స్‌పెక్టర్ గురువారెడ్డి తెలిపారు. మనోజ్ ఫిర్యాదు చేసి వెళ్ళిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. దాడి జరిగినట్లు చెబుతున్న ఆదివారం రోజు డయల్ 100కు కాల్ వెళ్ళిన తర్వాత తమకు సమాచారం రాగా పహాడీషరీఫ్ పోలీసులు మంచు నివాసానికి వెళ్ళి విచారణ చేశారని తెలిపారు. మనోజ్ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అన్ని కోణాల నుండి దర్యాప్తు చేస్తామని ఆయన పేర్కొన్నారు. దాడికి గల కారణాలు దర్యాప్తులో తెలుస్తాయని గురువారెడ్డి అన్నారు.

# గడుగుపల్లి గిరిజన గ్రామంలో విద్యుత్ షాక్‌తో తల్లి,కూతురు, కొడుకు మృత్యువాత

**పాడేరు,డిసెంబర్8, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన తల్లి,కూతురు,కొడుకు మృతి చెందిన విషాద సంఘటన పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయితీ గడుగుపల్లి ఆదివాసీ గిరిజన గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. అల్లూరి జిల్లా పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయితీ గడుగుపల్లి గ్రామం(పివిటిజి) లో నివసిస్తున్న కొర్రా మోహనరావు చెందిన భార్య కొర్రా లక్ష్మి(36) సోమవారం సాయంత్రం వైరు పై బట్టలు అరబెడుతుండగా విద్యుత్ వైరుకు బట్టలు అర్బెట్టే వైరు తగలటంతో కొర్రా లక్ష్మి విద్యుత్ షాక్ గురై ఉండగా అక్కడే ఉన్న కొర్రా సంతోష్ (13) విద్యుత్ షాక్ తగిలి ఉన్న తల్లిని ముట్టుకోగా సంతోష్ విద్యుత్ షాక్ గురై ఉండగా పదేళ్ల కూతురు కొర్రా అంజలి అన్నను పట్టుకోగా అంజలి కూడా విద్యుత్ షాక్ గురై ముగ్గురు విద్యుత్ షాక్ కారణంగా చెల్లాచెదురై మృత్యువాత గురయ్యారు.విద్యుత్ షాక్ గురై ఒకే కుటుంబానికి చెందిన తల్లి,కొడుకు,కూతురు మృత్యువాత గురికావడంతో గడుగుపల్లి గిరిజన గ్రామం విషాదఛాయలు నెలకొని ఉన్నాయి.అభం శుభం తెలియని అన్నా చెల్లెళ్ళు ఈ విద్యుత్ షాక్ ప్రమాదంలో మృతి చెందటమే కాకుండా విగత జీవుల్లా తల్లి,కొడుకు,కూతురు పడి ఉన్న దృశ్యాలు చూసి ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యం అయ్యారు.ఈ ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న పెదబయలు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ కె.రమణ హుటాహుటిన సంఘటనా స్థలానికి సిబ్బందితో చెరుకుని ప్రమాద సంఘటనపై గ్రామస్తులను అడుగు తెలుసుకున్నారు.ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి విద్యుత్ షాక్ తో మృతి చెందిన ముగ్గురు మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి



విద్యుత్ షాక్ గురై చెల్లా చెదురుగా పడి ఇన్న తల్లి,కొడుకు,కూతురు మృతదేహాలు

తరలించినట్లు ఎస్ఐ రమణ తెలిపారు. ఇదిలా ఉండగా ముగ్గురు విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సమయంలో కొర్రా లక్ష్మి ఇంట్లో మరో ఇద్దరు పిల్లలు ఉన్నారని విద్యుత్ షాక్ గురై మృతి చెందిన విషయాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

# బెలగావి ఎక్స్‌ప్రెస్ మళ్లీ రద్దు

### - ప్రయాణీకులకు తప్పని ఇక్కట్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 9,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లా ప్రజలకు ఎంతో [illegible] బెలగావీ-మణుగూరు-బెలగావీల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మళ్లీ రద్దు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మంగళ,బుధ,శని,ఆదివారాల్లో బెలగావీ నుంచి సికింద్రాబాద్ మీదుగా మణుగూరు వెళ్లే నెంబర్ 07335ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18నుంచి రద్దు చేశారు. అలాగే ప్రతి సోమ,బుధ, గురు,ఆదివారాల్లో మణుగూరు నుంచి సికింద్రాబాద్ మీదుగా బెలగావీ వెళ్లే నెంబర్ 07336ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 19 నుంచి తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు రద్దు చేసామన్నారు. దీంతో ఇప్పటికే తగినన్ని రైళ్లు లేక చాలీచాలని రైళ్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ఈ రైళ్ల రద్దుతో మరిన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం గుంతకల్లు-మణుగూరు-గుంతకల్లు మధ్య అయిన రైలు సర్వీసులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# మైనార్టీ సంక్షేమానికి నా జీవితం అంకితం

### - రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తెలిపారు.తాను ఈ స్థాయికి రావడానికి కారణం మీ అందరి ఆదరాభిమానాలే అన్నారు.ఆ తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మైనారిటీల ఆత్మ బంధువు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు.. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా అనునిత్యం ముఖ్యమంత్రి అప్పజెప్పిన బాధ్యతను నెరవేరుస్తానన్నారు. నా తల్లిదండ్రుల ప్రార్ధనలు, అల్లా దీవెనలు నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయన్నారు. నేను మదరాసా లో చదువుకున్నానని, గత ప్రభుత్వం మదరాసాలను నిర్వహణను సరిగా నిర్వహించలేదన్నారు. మా అధ్యక్షుడు ఇచ్చిన ఆదేశాలను దేవుడి దయతో పాటిస్తున్నానన్నారు. మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ద్వారా నేను మైనార్టీలకు దగ్గరగా ఉంటూ ప్రభుత్వం అందించే పథకాలను అందిస్తానన్నారు. అర్హులకు తప్పకుండా పథకాలకు దక్కుతాయని, నా జీవితం పేద మైనార్టీ కుటుంబాలకు అంకితమన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులను గుర్తించడానికి అవసరమైతే నేనే వారి దగ్గరకు వచ్చి వారికి తగు న్యాయం చేస్తానన్నారు. నాకు చైర్మన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. మంత్రి లోకేష్ స్ఫూర్తిగా.. ఇప్పటి నుండి నన్ను కలవటానికి వచ్చేవారు బొకేలు, శాలువాలు కాకుండా పెన్నులు, పెన్సిళ్లు, నోట్ బుక్స్ తెస్తే వాటిని తీసుకెళ్లి మంత్రికి అందిస్తానన్నారు.



-మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్‌మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు మహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఆయన శ్రమే ఆయనకు చైర్మన్ పదవి రావడానికి కారణమైందన్నారు. నిజాయితీకి పట్టం కట్టేలాగా రాజకీయాలు ప్రక్షాళన జరగాలని ముస్తాక్ అహ్మద్ బలంగా నమ్ముతారన్నారు. రాష్ట్రంలోని 70 కి పైగా శాసనసభ నియోజకవర్గాల్లో ఆయన పర్యటించారన్నారు. మైనార్టీల్లోని పేదరికాన్ని దూరం చేయడానికి కృషి చేయాలన్నారు. మొదటిసారి స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మైనార్టీల కోసం ఫైనాన్స్ కార్పొరేషన్ ను కోటి రూపాయలతో ఏర్పాటు చేశారన్నారు. మైనార్టీలకు సబ్సిడీలతో పథకాలు, వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. స్వయం ఉపాధి కోసం మైనార్టీ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ అందించాలన్నారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మైనార్టీల కోసం ప్రత్యేక శ్రద్ధ కనపరచిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరేనన్నారు. ముఖ్యమంత్రి మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తారన్నారు. నేను పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన కాలంలో కూడా ముస్లింలకు, క్రిస్టియన్స్ కు అనేక నిధులను అందించానన్నారు. శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీతో 164 సీట్లను ప్రజలు అందించారన్నారు. పనిచేసిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి న్యాయం చేస్తారనడానికి ఇదే నిదర్శనమన్నారు. మైనార్టీ నాయకుడిగా ముస్తాక్ అహ్మద్ అనేక అవమానాలు అనుభవించారని అందుకు తగ్గ ఫలితం చైర్మన్ పదవేనన్నారు. మైనార్టీ వర్గాలకు పథకాలు అందించి వారికి చేరువ అయినప్పుడే ముఖ్యమంత్రి ఆశించిన ఫలితం నెరవేరుతుందన్నారు.

# జిల్లా విజిలెన్స్‌మానిటరింగ్ కమిటీ సభ్యత్వానికి దరఖాస్తులు

**విజయవాడ డిసెంబర్ 09 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా పరిధిలో గల షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అత్యాచార కేసుల పరిశీలన ,విచారణ చర్యల నిమిత్తం జిల్లా విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ నూతనంగా ఎర్పాటుకు చర్యలు తీసుకొంటున్నట్లు ఆ జిల్లా కలెక్టర్ ,మేజిస్ట్రేట్ లక్ష్మీశ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు.ఈ కమిటీలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కులాలకు చెందిన అయిదుగురిని సభ్యులుగా నియమించుటకు జి.ఓ నెం.99 (సాంఘిక శాఖ)ను అనుసరించి అవకాశం కలదని వివరించారు.ఐ కమిటీ సభ్యుల కాల పరిమితి రెండు సంవత్సరములు మాత్రమే ఉంటుంది.సదరు కమిటీ ఏర్పాటు నిమిత్తం ఎస్సీ.ఎస్టీ కులాలకు చెందిన అభ్యర్థుల నుండి సభ్యులుగా నియమించుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. దరఖాస్తు పత్రాలు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ వారి కార్యాలయము, సాంఘిక సంక్షేమ శాఖ, మారుతి నగర్, పంటకాలువ రోడ్డు ఎన్టీఆర్ జిల్లా , విజయవాడ నందు లభ్యమగుతాయి,. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువ పత్రములతో ఈ నెల 14వ తేదీలోగా ఆ కార్యాలయములో అందజేయవల్సి ఉంటుంది. ఈ విషయంలో ఏ విధమైన సందేహము ఉన్నచో ఈ నెంబరుకు 7075624856 ఫోన్ చేయవచు.

# అనంతలో ప్రజా సమస్యలను పరిష్కరించండి

### రైల్వే సహాయ మంత్రి సోమన్నకు విన్నవించిన అనంతపురం ఎంపి అంబిక లక్ష్మీనారాయణ

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 9,ప్రభాతవార్త** రాష్ట్రంలోని అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అనంతపురం ఎంపి అంబిక లక్ష్మీనారాయణ రైల్వే సహాయ మంత్రి సోమన్నను కోరారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన వినతిపత్రం అందచేసినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. అనంతపురం,రాయదుర్గం,గుత్తి,హిందూపురం పట్టణాలకు సంబంధించి రైల్వే సమస్యలను తెలియజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి సోమన్న ఎంపికి హామీ ఇచ్చారు. హజరత్ నిజాముద్దీన్-బెంగళూరు-హజరత్ నిజాముద్దీన్‌ల మధ్య తిరిగే రాజధాని ఎక్స్‌ప్రెస్,యశ్వంతపూర్-బీదర్-యశ్వంతపూర్ మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్,యశ్వంతపూర్-లాతూర్-యశ్వంతపూర్ మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను అనంతపురంలో నిలపాలని కోరారు. టాటానగర్-యశ్వంతపూర్ టాటానగర్ ఎక్స్‌ప్రెస్,మైసూర్-వారణాసి-మైసూర్ ఎక్స్‌ప్రెస్,యశ్వంతపూర్-జైపూర్-యశ్వంతపూర్, తిరుపతి-దోడహలి ఎక్స్‌ప్రెస్‌లను రాయదుర్గంలో నిలపాలని కోరారు. హజరత్ నిజాముద్దీన్-తిరుపతి-హజరత్ నిజాముద్దీన్‌ల మధ్య తిరిగే ఏపి సంపత్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను,హజరత్ నిజాముద్దీన్-కోయంబత్తూర్-హజరత్ నిజాముద్దీన్‌ల మధ్య తిరిగే కొంగు ఎక్స్‌ప్రెస్‌ను,మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను రాయల్ చెరువులో నిలవాలని కోరారు. బెంగళూరు-గుల్బర్గ-బెంగళూరు మధ్య తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లను హిందూపూర్‌లో నిలపాలని కోరారు. గంతకల్లు,అనంతపురం నగరాలలో పలు చోట్ల అండర్ పాస్ వంతెనలను నిర్మించాలని కోరారు. కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం నుంచి యశ్వంతపూర్ వరకు,మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను-ధర్మవరం నుంచి హిందూపూర్ వరకు,నర్సా పూర్ ఎక్స్‌ప్రెస్‌ను-ధర్మవరం నుంచి అనంతపురం వరకు,హౌరా ఎక్స్‌ప్రెస్‌ను-గుత్తి నుంచి గుంతకల్లు మీదుగా మళ్లించారు. మైసూర్-జైపూర్ ఎక్స్‌ప్రెస్‌ను వారానికి రెండు/మూడురోజులు నడపాలని,యశ్వంతపూర్-జైపూర్ ఎక్స్‌ప్రెస్‌ను వారానికి మూడురోజులు నడపాలని కోరారు. అలాగే హిందూపురం-బెంగళూరు మెమో రైలు నందు టాయిలెట్ సౌకర్యం కల్పించే విధంగా చూడాలని,తిరుపతి-కదిరిదేవరపల్లి రైలుని తిరిగి ప్రారంభించాలని, గుంతకల్లు-చిక్‌బజార్ రైలు సర్వీసులను రోజు నడపాలని కోరారు.

# ఘంటసాల వెంకటేశ్వరరావు 102 వ జయంతి

**హైదరాబాద్, డిసెంబరు 09, ప్రభాతవార్త:** గాన గంధర్వ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102 వ జయంతిని విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఘంటసాల జయంతిని శ్రీఘంటసాల సంగీత కళా సమితి, హనుమంతరాయ గ్రంథాలయం, శ్రీఘంటసాల జయంతి ఉత్సవ కలిసి ఘనంగా నిర్వహించినట్టు కార్యక్రమ సంస్థ కార్యదర్శి పివిఎస్ఎన్ శర్మ తెలిపారు. కార్యక్రమాన్ని అద్భుతంగా జరిపించినట్టు తెలిపారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు, సాహితీ వేత్త ఎమ్ కృష్ణమాచార్యులు, శాస్త్రీయ, లలిత, సినీ గాయని స్వర్ణ మంగళంపల్లికి ఘంటసాల అవార్డు 2024 బహుకరించారు.డ్రమ్స్ వాయిద్యకారులు నారుమంచి శ్రీనివాస మూర్తి, తబలా వాయిద్యకారులు రాజగోపాలా చారికి ఆత్మీయ సత్కారం జరిపించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఏ బోండా ఉమామహేశ్వర రావు హాజరై కళాకారులను అభినందించారు. అనంతరం జరిగిన సినీ సంగీత విభావరిలో స్వర్ణ, దుర్గా సౌజన్య, పద్మజ, స్వాతి, పీవిఎస్ఎన్ శర్మ, పి విజయకుమార్, శ్రీహరి, కెవై ప్రసాద్, పవన్ కుమార్ మరియు ప్రసాద్ రెడ్డి ఆలపించిన ఘంటసాల పాటల పరిమళాలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి.

# విశాఖ పోర్టులో మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలు

**విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ బియ్యం రవాణాపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపింది. కాకినాడ పోర్టులో అక్రమంగా తరలిపోతున్న బియ్యాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ మనోహర్ అడ్డుకున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా ఆ బియ్యాన్ని కూడా సీజ్ చేసిన ఘటన జరిగిన కొద్ది రోజులకే విశాఖపట్నం పోర్ట్ లో భారీ ఎత్తున బియ్యం అక్రమ రవాణాలను రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అడ్డుకున్నారు. మంత్రి మనోహర్ జాయింట్ కలెక్టర్ తో కలిసి సోమవారం విశాఖపట్నం పోర్ట్ లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉక్కుపాదం మోపామని పేర్కొన్నారు. బియ్యం స్మగ్లింగ్‌కు గేట్ వే గా వైజాగ్ పోర్ట్ మారిందని అన్నారు. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న 483 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం ప్రత్యేక బృందాలు సీజ్ చేసినట్లు తెలిపారు.

## 483 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్

కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో రెండు నెలలుగా విశాఖ పోర్ట్‌ను ఎంచుకున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఊహించని విధంగా కాకినాడ పోర్టులో కోటి 38లక్షల మెట్రిక్ టన్నులు, అదేవిధంగా విశాఖపట్నంలో దాదాపు 36వేల మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని మూడు సంవత్సరాలలో ఎగుమతి చేశారని తెలిపారు. సుమారుగా అంచనా వేసుకుంటే అక్రమంగా తరలించిన బియ్యం విలువ రూ.12వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. కాకినాడ పోర్టులో నిఘా పెంచడంతో విశాఖ పోర్టు నుండి గత రెండు నెలల కాలంలో 70వేల మెట్రిక్ టన్నుల బియ్యం తరలించినట్లు తెలిపారు. ఇటీవల అధికారుతో సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్‌ను అప్రమత్తం చేశామన్నారు. పక్కా సమాచారం ఆధారంగానే తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రెండు పోర్టుల్లో నిఘాను పెంచామని ఈ క్రమంలో పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడిందన్నారు. రానున్న రోజుల్లో ప్రదేశాలలో జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమాలను అడ్డుకునేందుకు చర్యలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. దాదాపు కోటి 48లక్షల కార్డుదారులకు ప్రభుత్వం సరఫరా చేయాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి క్వాలిటీ ఆఫ్ రైస్ ప్రాక్ట్ ఆఫ్ ఇండియా పేరుతో ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని తద్వారా వేల కోట్లు సంపాదించుకుంటున్నారని తెలిపారు. ఫలితంగా రాష్ట్రానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇతర దేశాలలో చాలామంది పేదలు ఈ బియ్యాన్ని తీసుకునే విధంగా అక్రమార్కులు తెగబడుతున్నారని చెప్పారు.

# నేటి నుంచి ఏడుగంగమ్మల జాతర

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతరకు ముస్తాబు అవుతుంది. ఈనెల 11,12 తేదుల్లో ఏడుగంగమ్మల జాతర నిర్వహించుటకు తేదీలను ఖరారు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పురాతన కాలం నాటి సంప్రదాయం, పద్ధతిలో జాతర నిర్వహణకు కొత్త పాలకులు కొత్త కమిటిలను ఏర్పాటు చేసారు. కమిటి నిర్వాహాకులు నిర్ణయించారు.పూర్వ కాలం ముత్యాలమ్మగుడివీధిలోని గంగమ్మ రాయి నుంచి పసుపు మద్దులను చాటల్లో పెట్టుకొని స్థావరాల వద్దకు చేర్చి పూజలు నిర్వహించే వారని చెబుతున్నారు.ఈ ఏడాది సప్పరాల సంస్కృతిని ఈ తరం పట్టణ వాసులు చూడనున్నారు. గత కొంత కాలంగా ముస్తాబుల మోజులో పరుగులు తీసిన యువకులకు కొంత కాలం నుంచి ముస్తాబులతో పాటు సంప్రదాయాలకు ప్రాధాన్య ఇస్తున్నారు. ప్రతి ఏడాది వివిధ ప్రాంతాల నుంచి కళాకారుల్ని, సినీ కళాకారుల్ని రప్పించి ముస్తాబులు చేసేవారు. ఓ వైపు వర్షం,తుఫాను ప్రకటనలను జారి చేస్తున్నా నిర్వాహాకులు ఖాతరు చేయకుండా ముస్తాబులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి జాతర చాటింపు జరిగింది. అయితే స్థావరాల వద్ద పందిళ్ళు వెలుస్తున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించే గంగమ్మజాతరకు ఎంతో ప్రధాన్యత ఉంది. సాధారణంగా ఏ ప్రాంతంలో అయిన ఒకే గంగమ్మను ప్రతిష్టించి పూజలు నిర్వహించటం ఆనవాయితి. కాని శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల్ని ఏడు ప్రాంతాల్లో ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారు. దాంతో కొత్తదనాన్ని సంతరించుకుంది. ఏ ఏడాది కాఏడాది ఏడు గంగమ్మల జాతరలో కొత్త దనం సంతరించు కుంటుంది. జాతర నెల ముందు నుంచే ప్రణాళికలు రూపొందించుకునే వారు భక్తుల బాగసా వ్యమ్యం చోటు చేసుకుంది. ఓ వైపు జాతర సన్నాహాలు మరో వైపు తుఫాను.

# 40 ఏళ్లుగా ఏనాడైనా బిసిల గురించి చర్చించారా? - యనమలపై రెడ్డి సుబ్రహ్మణ్యం ఫైర్!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నేత, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడుపై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ఫైర్ అయ్యారు. రాజమండ్రిలో కలిసిన విలేఖరులు అడిగిన ప్రశ్నకు సుబ్రహ్మణ్యం బదులిచ్చారు. 40 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న యనమల ఏనాడైనా బీసీల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీల సమస్యలపై పోరాడారా? కాకినాడ సెజ్‌లో బీసీ రైతులకు అన్యాయం జరుగుతుంటే ముఖ్యమంత్రితో కూర్చొని మాట్లాడొచ్చు కదా అని అన్నారు. యనమల కులాల పేర్లు పెట్టి బహిరంగ లేఖ రాయడం ఎంతవరకు సబబన్నారు. యనమల తనకు పదవి రాలేదని ఇలా లేఖ రాశారని భావిస్తున్నాను అని సుబ్రహ్మణ్యం అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అత్యధిక సంఖ్యలో కాపులు, శెట్టి బలిజలు ఉన్నారన్నారు. ఈ వర్గాలకు మంత్రి పదవి కోరుకోవడం సమంజసమని ఇప్పటివరకు శెట్టిబలిజలకు సరైన పదవి రాకపోవటానికి యనమలే కారణమని భావించాల్సి ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవించి ఇప్పుడు అధికారంలో ఉండి ఇలా బహిరంగ లేఖ రాయడం ఏమాత్రం సరికాదని సుబ్రహ్మణ్యం ఫైర్ అయ్యారు. టిడిపిలో యనమల క్రమశిక్షణ గీత దాటారా లేదా అన్నది మా అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా యువనేత లోకేష్‌బాబు చూసుకుంటారన్నారు. బీసీలకు ఏ అన్యాయం జరిగిందో ఏ వ్యక్తులు ద్వారా జరిగిందో వివరంగా యనమల సమాధానం చెప్పాలన్నారు. ఏ వ్యక్తులు అన్యాయం చేస్తే ఆ వ్యక్తులు పేర్లు చెప్పాలి గాని ఆ పేర్లు చివర ఆ కులాలను చేర్చొద్దు.



# వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**కాకినాడ , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ ట్రినిటి హాస్పిటల్,మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు ట్రినిటి హాస్పటల్ డైరెక్టర్ రిక్కిగూటం,డాక్టర్ సుభద్ర పేర్కొన్నారు. కాకినాడ ట్రినిటి హాస్పిటల్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో 12 రోజులపాటు వివిధ. ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ట్రినిటి హాస్పటల్ డైరెక్టర్ బ్రదర్ జాన్ రిక్కిగూటం, డాక్టర్ సుభద్ర పేర్కొన్నారు. సోమవారం కాకినాడ రూరల్ మండల చీడగ గ్రామంలో గల బైబిల్ మిషన్ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం తూరంగి సెంట్ మార్ఫ్సూర్, మూలపేట ఉప్పాడ మూలపేట గ్రామం, అమలాపురం సెయింట్ అమలాపురం సెంట్ లూథరన్ చర్చి,జిల్లా ఎస్పీ కార్యాలయం, నర్సీపట్నంతో పాటు పలు ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు,మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా హాసిని డెంటల్ క్లినిక్,దృష్టి కంటి ఆస్పత్రిలో పేద ప్రజలకు దంత, కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వని చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# సంస్కృతి ఉత్సవ్ పోటీలు ప్రారంభం



**అమలాపురం , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

అమలాపురం లో ప్రతీఏటా నిర్వహించే హనుమద్ వ్రత పూజ మహెూత్స వాలలో భాగంగా నిర్వహిస్తున్న భారతీయ సంస్కృతి ఉత్సవ్ పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎల్కేజీ నుంచి పీజీ వరకు వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్న ఈ పోటీలలో భాగంగా భగవద్గీత, మట్టితో బొమ్మలు చేయడం, కథను అల్లటం, జానపద నృత్యం మొదలగు పోటీలు నిర్వహించ బడ్డాయి. అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్య క్రమం లో పాల్గొన్నారు. మయూరం పేరుతో ప్రముఖ చిత్ర కారుడు ముద్దు రమేష్ ఏర్పాటుచేసిన డిజిటల్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.అలాగే న్యాయ నిర్ణేతలు గా సంస్కార భారతి ప్రాంత మహిళా ప్రముఖ్ వేదనభట్ల సాయి లక్ష్మి ,లారెన్స్ మాస్టర్ శిష్యుడు ధనరాజ్, ఆకొండి ధన్వంతరి ,దేవపుజ్యుల నాగమణి, ఓరుగంటి అగ్నిహెూత్ర శర్మ వ్యవహ రించారు. ట్రస్ట్ సభ్యులు చాణక్య,తేజస్విని, లావణ్య, కౌటిల్య,యశస్విని, భరద్వాజ్ ఈ కార్యక్రమ సంయోజకులుగా వ్యవహరించారు.

# తొండంగి మండలంలో నేటి నుండి 20 రోజులు రెవెన్యూ సదస్సులు

**తొండంగి , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

తొండంగి మండల వ్యాప్తంగా నేటి నుండి 20 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు జరుగనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించ నున్నట్లు తెలిపారు ఈ సదవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో సదస్సులు జరిగే వివరాలు తెలియజేసారు. ఈనెల 10వ తేదీన ఆనూరు గ్రామంలోను, 11 న పి. అగ్రహారం, 12 న పైడికొండ, 13 న వేమవరం, 16 న కృష్ణా పురం, 17 న శృంగవృక్షం, 18 న ఎ. కొత్తపల్లి, 19 న సీతారామపురం, 20 న గోపాలపట్నం , 21న బెండపూడి, 23 న రావికంపాడు, 26 న కొమ్మనాపల్లి, 27 న పి.ఇ.చిన్నయ్యపాలెం, 28 న ఏ.వి.నగరం, 30 న పెరుమాళ్ళపురం , 31 న ఎర్రయ్యపేట, వచ్చే నెల జనవరి 2 వ తేదీన జి.ఎం. పేట, 3న తొండంగి, 4న కోదాడ, 7న దానవాయిపేట గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరుగనున్నట్లు తెలియజేసారు.

# పిల్లి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ సత్తిబాబు



**కాకినాడ రూరల్ , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులను రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడిపూడి సత్తిబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి, రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ పిల్లి సత్య నారాయణ మూర్తి స్వగృహానికి కుడిపూడి సత్తిబాబు విచ్చేసి గజమాల ను వేసి దుస్సా లువతో ఘనంగా పిల్లి దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం లభిస్తుందని, శెట్టిబలిజ కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పిల్లి దంపతులు కుడిపూడిని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యనమలపై రెడ్డి సుబ్రహ్మణ్యం ఫైర్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , డిసెంబర్ 9 ( ప్రభాతవార్త ) :**

టిడిపి సీనియర్ నేత, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ఫైర్ అయ్యారు. రాజమండ్రిలో కలిసిన విలేకరులు అడిగిన ప్రశ్నకు సుబ్రహ్మణ్యం బదులిస్తూ 40 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న యనమల ఏనాడైనా బీసీల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు.బీసీల సమస్యలపై పోరాడారా కాకినాడ సెజ్ లో బీసీ రైతులకు అన్యాయం జరుగుతుంటే ముఖ్యమంత్రితో కూర్చొని మాట్లాడొచ్చు కదా అన్నారు.యనమల కులాల పేర్లు పెట్టి బహిరంగ లేఖ రాయడం ఎంతవరకు సబబన్నారు.యనమల తనకు పదవి రాలేదని ఇలా లేఖ రాశారని భావిస్తున్నాను అని సుబ్రహ్మణ్యం అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అత్యధిక సంఖ్యలో కాపులు, శెట్టిబలిజలు ఉన్నారని ఈ వర్గాలకు మంత్రి పదవి కోరుకోవడం సమంజసమని ఇప్పటివరకు శెట్టిబలిజలకు సరైన పదవి రాకపోవటానికి యనమలే కారణమని భావించాల్సి ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవించి ఇప్పుడు అధికారంలో ఉండి ఇలా బహిరంగ లేఖ రాయడం ఏమాత్రం సరికాదని సుబ్రహ్మణ్యం ఫైర్ అయ్యారు. టిడిపిలో యనమల క్రమశిక్షణ గీత దాటారా లేదా అన్నది మా అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా యువనేత లోకేష్ బాబు చూసుకుంటారని బీసీలకు ఏ అన్యాయం జరిగిందో ఏ వ్యక్తులు ద్వారా జరిగిందో వివరంగా యనమల సమాధానం చెప్పాలన్నారు. ఏ వ్యక్తులు అన్యాయం చేస్తే ఆ వ్యక్తులు పేర్లు చెప్పాలి గాని ఆ పేర్లు చివర ఆ కులాలను చేర్చి వారి మనోభావాలు దెబ్బతీయకూడదన్నారు.వ్యక్తి చేస్తే ఆ కులానికి ఏమి సంబంధం,ఏ సమాధానం చెప్పాలి. వారి కోసం పోరాటానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం యనమల ను ప్రశ్నించారు.



# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొర్ర గోపి ఘన విజయం




**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

రాష్ట్ర శాసన మండలి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికలో యుటిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపీ మూర్తి ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించారు. సోమవారం స్థానిక జెఎన్టియూ కాకినాడ ప్రాంగణలోని డా.బిఆర్ అంబేద్కర్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్ లో ఈ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్, రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 14 టేబుల్లపై ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 1 గంటకే పూర్త యింది. ఈ ఎన్నికలో మొత్తం పోలైన 15, 494 ఓట్ల లెక్కింపులో 814 చెల్లని ఓట్లు పోనూ మిగిలిన 14,680 ఓట్లలో బొర్రా గోపీమూర్తి కి 9,165 ఓట్లు తొలి రౌండ్ లోనే లభించాయి. ఈ ఎన్నికలో పోటీ చేసిన ఇతర అభ్యర్థులు గంధం నారాయణరావు కు 5,259, దీపక్ పులుగు కు 102, నామన వెంకట లక్ష్మి (విళ్ల లక్ష్మి) కి 81, డా.నాగేశ్వర రావు కవల కు 73 ఓట్లు లభించాయి. వాలిడ్ ఓట్ల ఆధారంగా నిర్ధేశించిన కోటా ఓట్ల సంఖ్య 7,341 కాగా, దీనిని మించి బొర్రా గోపీ మూర్తికి తొలి రౌండ్ డిటైల్డ్ కౌంటింగ్ లోనే 9,165 ఓట్లు లభించడంతో, ఎన్నికల కమీ షన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్, కాకినాడ ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటించి, ధృవపత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మీడియా తో మాట్లాడుతూ తన పట్ల అపార అభిమానం, నమ్మకంతో తనను ఎమ్మెల్సీ గా గెలిపించిన ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. దేశ ప్రగతిలో విద్యారంగ ప్రాత్ర అత్యంత కీలకమైనదని, ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర శాసన మండలిలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియ జేసారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధు లు, పలువురు ప్రముఖులు నూతనం గా ఎన్నికైన ఎమ్మెల్సీ గోపీమూర్తికి అభినందనలు తెలియజేశారు.

# నడక కవి నల్లా నడక నా తల్లి ఆవిష్కరణ

**అమలాపురం , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం కలంతో తపిస్తున్న నడక కవి, సాహితీవేత్త నల్లా నరసింహ మూర్తి అని అంతర్జాతీయ వాకర్స్ చీఫ్ కో-ఆర్డినేటర్ తేతల సత్యనారాయణ రెడ్డి అన్నారు. కవి నల్లా నడక ఆరోగ్యం అంశంపై రచించిన 111వ నానీల కవితా పుస్తకం నడక నా తల్లి-నడత నా తండ్రి పుస్తకాన్ని సత్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ లఘు రూపమైన నానీల ప్రక్రియను స్వీకరించి2001 నుండి నేటి వరకు నడక ఉద్యమం లో తనదైన ముద్ర వేసుకుని నడక ఆరోగ్యం అంటూ 110 నానీలు పుస్తకాలు రచించారని కొని యాడారు. డిసెంబర్ 28,29 తేదీలలో ఏలూరులో జరిగే అంతర్జాతీయ వాకర్స్ కన్వెన్షన్ కు వాకర్ సభ్యులు1600 రూపాయలు కట్టి పాల్గొన వచ్చునని వివరించారు. వాకర్స్ లాఫింగ్ ఆరోగ్య సేవా సంస్థ అధ్యక్షులు బీ.వి.వీ సత్య నారాయణ అధ్యక్షతన డాబా గార్డెన్స్ లో నడిపూడి వాకర్స్ లాఫింగ్ క్లబ్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారంలో కనీసం 150 నిమిషాలకు తక్కువ కాకుండా రోజూ అరగంట సమయాన్నీ కేటాయించు కోవాల ని ప్రతీ ఒక్కరు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. తాను రచించిన పుస్తకాలు ఉచితంగా ప్రజలకు అందజేస్తున్న నరసింహ మూర్తి ని ఆయన అభినందించారు. నడక అనే ఒకే అంశంపై తెలుగు సాహిత్యంలో 111 నడకనానీలు పుస్తకాలు రచించిన నల్లా నరసింహ మూర్తికి జాతీయ స్థాయిలో అవార్డు లభించడం నడక మిత్రుల కుఅందరికీ ఆనందదాయకమని ఆయన అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్ల బ్ మాజీ అధ్యక్షులు సాపే బాల రవి,సంస్థ కోశాధికారి కడలి సత్యనారాయణ, పెనుమాల చిట్టిబాబు,గడ్డం భాస్కరరావు,కాశి వెంకట్రావు, దేవరపల్లి మోహన్ రావు,బయ్య వెంకటేశ్వర్రావు పాల్గొన్నారు.



# నగరంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



**మామిడికుదురు , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

మామిడికుదురు మండలం లోని నగరం గ్రామంలో ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు,రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 78వ.పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యుడు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు, ఏపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ లు కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచారు.ఈ కార్యక్రమంలో మామిడికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అప్పన్న శ్రీరామకృష్ణ, పిసిసి సభ్యురాలు ధోనిపాటి విజయలక్ష్మి,, వానరసి దొరబాబు,కొండేటి స్టాలిన్ బాబు, చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు కడుపునిండా అన్నం తినడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**జగ్గంపేట / గండేపల్లి , డిసెంబర్ 9 ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు గండేపల్లి మండలం మురారి గ్రామ ఉపసర్పంచ్ టిడిపి యువనేత జాస్తి వసంత ఆర్థిక సహాయంతో ఈవారం అన్న క్యాంటీన్ లో ఉచిత అన్నదానం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై పేదలకు భోజనం వడ్డించి కూటమి ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి,సర్పంచ్ అడబాల రామాంజ నేయులు, దాపర్తి సీతారామయ్య, ఉండవల్లి అఖిల్, యల్లమిల్లి సీఎం, చీకట్ల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోటలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



**సామర్లకోట , డిసెంబర్ 09 ( ప్రభాతవార్త ) :**

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు సోమవారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె బాట పట్టారు ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఉండవల్లి రామరాజు మాట్లాడుతూ టెక్నికల్ కార్మికులకు రూ.29200 నాన్ టెక్నికల్ కార్మికులకు 24 500 వేతనం ఇవ్వాలని 15 సంవత్సరాల పైబడిన కార్మికులను క్రమబద్ధీకరించాలి అన్నారు

# వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



**పెద్దాపురం , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

వినియోగదారులు వస్తూ కొనుగోళ్లలో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు బళ్ల సూర్య నారాయణమూర్తి సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక సాగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వినియోగదారుల హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో కొనుగోలు చేసే ప్రతి వస్తువుకి తప్పనిసరిగా బిల్లులు అడిగి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తూనికలు కొలతలలో అసమానతలు గమనిస్తే తక్షణం సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదులు చేయడం ద్వారా వినియోగదారుల హక్కులను కాపాడుకోవాలని సూచించారు.ప్రతి వస్తువు కల్తీ బారిన పడుతున్న దృశ్య వస్తువుల అనిత ప్రమాణాలను హాల్ మార్కులను గమనించుకొని కొనుగోలు చేయాలన్నారు. వినియోగదారులకు హక్కుల భంగం కలిగినట్లు భావిస్తే తక్షణం కన్స్యూమర్ ఫారంలో కేసులు నమోదు చేయడం ద్వారా న్యాయం పొందవచ్చు అన్నారు వినియోగదారుల హక్కుల చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కెవివిఎస్ ప్రసాదరావు, ఉపాధ్యాయులు మహాలక్ష్మి ,శివప్రసాద్, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదిత్య విశ్వవిద్యాలయంలో అటల్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**గండేపల్లి , డిసెంబర్ 9 ( ప్రభాతవార్త ) :**

ఆదిత్య విశ్వ విద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యింది మొదటి రోజు కార్యక్రమంలో ఐ.ఐ. టి మద్రాస్ కు చెందిన డాక్టర్ మణివణ్ణన్ పి.వహైబ్రిడ్అండ్ అటానమస్ వెహికల్స్ అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ వరకు జరిగే ఈ అటల్ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ప్రఖ్యాత విశ్వవిద్యాలయల నుంచి నిష్ణాతులైన ప్రొఫెసర్లు ముఖ్య అతిధులు గా విచ్చేసి తమ విలువైన ఉపన్యాసాలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎం.బి .శ్రీనివాస్ డాక్టర్ ఎస్.రమాశ్రీ , రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్ , డీన్. స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా ఎస్ .సంజయ్ అధ్యాపకులు పాల్గొన్నారు



# విశాఖ డైరీ అవినీతిపై సభా సంఘం ఆధ్వర్యంలో విచారణ

**- అసెంబ్లీ హౌస్ కమిటీ చైర్మన్ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అక్రమాల వెలికితీత**



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , డిసెంబర్ 9 ( ప్రభాతవార్త ) :**

విశాఖపట్నం లో గల విశాఖ డైరీ అవకతవకలపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చైర్మన్ గా ఏర్పాటైన అసెంబ్లీ హౌస్ కమిటీ సోమవారం విశాఖపట్నంలో గల విశాఖ డైరీ ని పరిశీలించిన అనంతరం కార్యాలయలను పరిశీలించారు. అనంతరం విశాఖ డైరీలో జరిగిన అనేక అవకతకులపై విచారణ చేపట్టారు. 2000 కోట్ల టర్న్ అవర్ తో నష్టాల్లో ఉండడం పై ఆరా తీస్తున్నారు. విశాఖ డైరీ కి చెందినటు వంటి ప్రభుత్వ భూములు డైరీలో కొంతమంది కబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని వీటన్నిటిని రెవెన్యూ అధి కారులు చర్యలు తీసుకున్నారని ఇక్కడ విశాఖ డైరీ పై వస్తున్న ఆదాయాన్ని కొన్ని రాజకీయ పరమైనటు వంటి కార్యకలాపాలకు వినియోగించారనే ఆరోపణ కూడా ఉన్నాయని వీటన్నిటి పైన సమగ్ర విచారణ చేయిస్తామని చైర్మన్ జ్యోతుల నెహ్రూ అన్నారు .అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సభా సమావేశం నిర్వహించారు. ఈ అసెంబ్లీ హౌస్ కమిటీలో గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్, విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, బొండా ఉమామహేశ్వర రావు, దాట్ల బుచ్చిరాజు, గౌతు శిరీష బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన కమిటీగా ఉన్నారని నెహ్రూ తెలిపారు.

# గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటిస్తూ సంపూర్ణ గోవధ నిషేధించాలి

**- భారతీయ ధర్మ పరిషత్ జాతీయ అధ్యక్షులు కృష్ణ చరనంద భారతి స్వామి**

**జగ్గంపేట / గండేపల్లి , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేటలో సోమవారం సాయంత్రం భారతీయ ధర్మ పరిషత్,సనాతన ధర్మ పరిరక్షణ కోసం పూజ్య స్వామీజీలతో పాదయాత్ర నిర్వహించారు. సోమాలమ్మ తల్లి ఆలయం వద్ద నుంచి లైన్స్ క్లబ్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం భారతీయ ధర్మ పరిషత్,సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ ధర్మ పరిషత్ జాతీయ అధ్యక్షులు కృష్ణ చరనంద భారతి స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవుల సంరక్షణ కేంద్రాలు జిల్లాల వారీగాడ ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటిస్తూ సంపూర్ణ గోవధ నిషేధించాలని కోరారు. భారతదేశవ్యాప్తంగా సనాతన హైందవ దేవాలయాలను స్వయం ప్రతిపత్తి కల్పించాలన్నారు. తిరుమలలో తక్షణం దేశవాళీ గోశాలలు, డైరీలు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నేతితో లడ్డు ప్రసాదం శ్రీవారికి నైవేద్యం ఏర్పాటు చేయాలన్నారు.




రాష్ట్రంలోని ప్రతి దేవాలయానికి తిరుమల ప్రసాదం అందించే విధంగా చేయాలని టిటిడి చైర్మన్ ను త్వరలో కలిసి వినతి పత్రం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, బిజెపి నాయకులు తోట సర్వారాయుడు, భారతీయ ధర్మ పరిషద్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు పొడుగు వెంకట సత్యనారాయణ ప్రసాదాచార్యులు. స్కంద దేవానందగిరి స్వాములు బీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్షులు శ్రీశ్రీ అభినంద స్వామి వారు.శ్రీశ్రీ మాత విద్య నందగిరి హిందూ ధర్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా జనసేన

**- కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు**

**పెద్దాపురం , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**



గ్రామ స్థాయిలో కార్యకర్తలకు అండగా జనసేన పార్టీ నిలుస్తుందని ఆ పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జ్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. పెద్దాపురం నియోజవర్గం పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాయకత్వ లక్షణాలతో పార్టీని ముందుకు తీసుకు వెళ్లాలని సూచించారు నియోజకవర్గ వరిధిలో జనసేన పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాల విధి విధానాలను పై చర్చించారు. నాయకులందరూ కార్యకర్తలకు ఎప్పుడు అండగా నిలవాలని ఏ సమస్య వచ్చినా సమస్య పరిష్కార దిశగా పనిచేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. అదేవిధంగా సాగునీటి ఎలక్షన్స్ లో ప్రతి కూటమి అభ్యర్థులకు ప్రతి నాయకులు అండగా ఉండి గెలిపించాలని తెలిపారు. కూటమి నాయకులుతో తెలుగుదేశం బీజేపీ నాయకులుతో గ్రామాల్లో కలిసి పని చేయాలని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధికి కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పెద్దాపురం మండల ప్రెసిడెంట్ దాసు శివ బాబు, పాలంశెట్టి రాఘవ బాబ్జీరావ్,జిల్లా విజయ్, మలిరెడ్డి బుచ్చిరాజు, కంచుమర్తి రాజన్న, పబ్బినీడి ఈశ్వరరావు,బద్రి నూకరాజు,రవి,అంబటి రాంబాబు,చల్ల రావు,అన్నవరం తదితరులు పాల్గొన్నారు

# నేడు వాహనాల వేలం

**: పెద్దాపురం ఎస్ఐ మౌనిక**



**పెద్దాపురం , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులలో పట్టుబడ్డ వాహనాలకు మంగళవారం వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్సై వి మౌనిక తెలిపారు. వివిధ కేసులలో పట్టుబడి వాహన దారులు క్లైమ్ చేయకుండా స్టేషన్ లో ఏడాది కాలంగా ఉంచిన సుమారు 20 మోటార్ సైకిళ్లకు వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఉదయం 10 గంటలకు వేలం పాటలో పాల్గొని వాహనాలను సొంతం చేసుకోవా లన్నారు. వాహనాల యథాస్థితి ప్రకారం పాట దారులకు అందజేయ బడతాయన్నారు. ఈ మేరకు ఎస్సై మౌనిక సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# ప్రత్తిపాడు సబ్ ప్లాన్‌లో పులి కలకలం..అటవీశాఖ ప్రకటన

**ప్రత్తిపాడు , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**



ప్రత్తిపాడు సబ్ ప్లాన్ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు కాకినాడ జిల్లా అటవీశాఖాధికారి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల ఏడో తేదీన ప్రత్తిపాడు సబ్ ప్లాన్ బాపన్నదార గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఒక మగదూడను చంపి తిన్నట్లుగా సెల్ ఫోన్ ఫోటోలు కార్యాలయంకు చేరడం తో ఏలేశ్వరం అటవీశాఖ వారు ఆ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలు పెట్టడం తో ఈనెల 8, 9 తేదీల్లో పరిశీలించగా ఏవిధమైన రికార్డు కాలేదని ప్రకటనలో వెల్లడించారు. కాని ఆ ప్రాంతంలో పాద ముద్రలను నిపుణులతో పరిశీలించగా పెద్దపులి పాదముద్రలుగా ఇటీవల వారంరోజులుగా రాజవొమ్మంగి మండలంలోని సంచరించిన పులి వచ్చినట్లు అనుమానిస్తున్నట్లుగా ప్రకటనలో వెల్లడించారు. సబ్ ప్లాన్ ప్రాంతాలైన దారపల్లి, కొండపల్లి, ఖురదకోట, బాపన్నదార, వంతాడ, లింగంపర్తి, భద్రవరం, సిరిపురం, పేరవరం, కొండ తిమ్మాపురం, పొదురుపాక, పాండవులపాలెం, తాడువాయి, పెదమల్లాపురం, వేలంగి, అనుమర్తి, ఆవేల్తి, ఓంద్రగుల గ్రామాలకు అనుకొనిఉన్న అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచరించే అవకాశం అవకాశం ఉన్నందున సమీప గ్రామ ప్రజల అప్రమత్తం చేసి వారు పశువులను సమీప అడవిలోనికి పంపించవద్దని మరియు గ్రామ ప్రజలు గుంపులుగా తిరగవలెనని, ఎవరు కూడా ఒంటరిగా సంచరించవద్దని కరపత్రాలు పంపడమైనది. అదే విధంగా మండల తహసిల్దారులు ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇచ్చారు..



# రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి : తహసిల్దార్ పోతురాజు

**శంఖవరం , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**



రైతుల శ్రేయస్సు కోసం గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ గ్రామసభలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పోతురాజు కోరారు మండల కేంద్రమైన శంకవరంలో గల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో గల 14 పంచాయతీల్లో నేటి నుండి జనవరి 2 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు గ్రామ సభలు నిర్వహించినున్నామని పేర్కొన్నారు ఈ సభల్లో రెవిన్యూ సిబ్బంది అందరూ పాల్గొంటారని, రైతులు గతంలో జరిగిన రీ సర్వేలో ఎల్పిఎం నెంబర్లు తేడా పేర్లు మార్పు జాయింట్ ఎల్పిఎంలు తోపాటు భూములుకు సంబంధించిన సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకువస్తే, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన పరిష్కారం చూపించడం జరుగుతుందన్నారు. స్థానికంగా గల ప్రజా ప్రతినిధులు రైతులందరూ గ్రామ సభలకు హాజరై తమ సమస్యలను పరిష్కరించు కోవాలని ఆయన పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన సదస్సులో 512 సమస్యలు వచ్చాయని , సమస్యలు ఏమైనా ఉంటే రైతులు ఈ సదస్సుల దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రేవతి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ లో అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం విజయవాడలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలోపరిశీలించి ఫిర్యాదు దారులకు తగిన న్యాయంచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా దర్బార్ నిర్వహి స్తుం దని పేర్కొన్నారు. ప్రజలందరికీ న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు.

# సామర్లకోట లైన్స్ క్లబ్‌లో దళిత సోదరులు ఆత్మీయ సమావేశం

**సామర్లకోట , డిసెంబర్ 09 ( ప్రభాతవార్త )**



అఖిలభారత మాల సంఘాల జేఏసీ పెద్దాపురం నియోజకవర్గం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సామర్ల కోట లయన్స్ క్లబ్ లో దళిత సోదరులు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సమావేశం లో డిసెంబర్ 15వ తారీఖున గుంటూరులో జరిగే సమావేశానికి పెద్దాపురం నియోజవర్గం దళితులు భారీగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించుకున్నారు

# ఎక్సైజ్ దాడుల్లో వ్యక్తి అరెస్టు

**పెద్దాపురం , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**



పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో జరిపిన దాడులలో జగ్గంపేట మండలం మామిడాడ గ్రామం లో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 800 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ సీఐ అర్జున్ రావు తెలిపారు. జగ్గంపేట లో అక్రమ మద్యం సీసాలు అమ్ముతున్న ఒక వ్యక్తి వద్ద నుంచి 11 మద్యం సీసాలు స్వాధీన పరచుకుని అతని పై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీపుష్పయాగ మహోత్సవం..విశేషంగా పాల్గొన్న మహిళలు



**శంఖవరం , డిసెంబరు 09 ( ప్రభాతవార్త ) :**



శంఖవరం మండలం లోని కత్తిపూడి పంతం వారి మెట్ట వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి శ్రీ పుష్పయాగ మహోత్సవం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు స్వామి వారి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని పండితులు వేమ కోటి త్రినాథ్ శర్మ ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జీలకర్ర చందు సువర్ణ దంపతులు గౌతుపాలరావు లక్ష్మి దంపతుల చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు ముందుగా వివిధ రకాల సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన ఉయ్యాలపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలు వుంచి విఘ్నేశ్వర పూజ అష్టోత్తర శతనామావళి మంత్రపుష్పం జనం వేద స్వస్తి వంటి కార్యక్రమాలను నిర్వహించారు పుష్పయాగ మహోత్సవం ఒక విశిష్టత వేద పండితులు తెలియజేశారు స్వామివారికి తొమ్మిది రకాల స్వీట్లు వివిధ రకాల పండ్లతో పాటు చిలకలు పాలు కొబ్బరి బొండాలు పూజాకార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ముత్తైదువులకు దంపతుల తాంబూలాలు కల్యాణ దంపతుల చేతుల మీదుగా అందించారు స్వామి వారిని దర్శించుకునే మహిళలు అందరికీ స్వీటు బహుమతులు తాంబూలాలను అందించారు భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు ఈ కార్యక్రమంలో జీలకర త్రిమూర్తులు మాదేపల్లి మహేష్ కోలా దుర్గ జీలకర లక్ష్మణరావు జీలకర్ర చక్ర కామేశ్వరం ఎంపిటిసి జీలకర విష్ణు ఓరుగంటి శివ తోట మణికంఠ చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.


**మహారాజశ్రీ SC, ST కోర్టు మరియు 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**

**M.V.O.P. No. 748/2023**

*Between:*
1. Raandi Appa Rao
2. Raandi Kumari ...*Petitioners*

AND

Chinnabuddula Narasimha Swamy and Others ...*Respondents*

*R-2:* M/s. Sri Surya Milk & Milk Products, Rep. by B.Surya Chalapati Rao, Male, Hindu, aged not known, Owner of Milk Tanker Van bearing No: AP 39 TU 9198, R/o. D.No. 69-4-26, AP Dairy Development Corporation, Kakinada Urban, Kakinada District - 533005.

...*2nd Respondent*

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **06-01-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 09-12-2024

బి.మహేష్‌కుమార్ అడ్వకేట్, రాజమండ్రి సెల్: 8885551188



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

**టు, ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీమతి మామిడి వీర చంద్ర కుమారి, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క ప్రొప్రయిటర్,** భర్త : కామేశ్వరరావు, డి.నెం. 7-164, షాపు నెం.1, మెయిన్ రోడ్డు, మార్కెట్ సెంటర్, ఉప్పాడ యు కొత్తపల్లి మండలం - 533448, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా: శ్రీమతి మామిడి వీర చంద్ర కుమారి, మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క ప్రొప్రయిటర్,** భర్త : కామేశ్వరరావు, డి.నెం.10-1-111, తిమ్మరాజు వీధి, పిఠాపురం - 533450, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.02-12-2022**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.01-12-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.25,88,256/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది.02.12.2022** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.07.02.2023**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.12-02-2023న (సాక్షి : పిఠాపురం జోన్ (తూర్పుగోదావరి జిల్లా) ఎడిషన్ (తెలుగు)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.02-12-2022**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం.2674/2018, తేది.07.05.2018 ప్రకారం శ్రీమతి మామిడి వీర చంద్ర కుమారి, భర్త: కామేశ్వరరావు గారి పేరున గల ఆస్తి :** తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం ఎస్ఆర్ఓ, పిఠాపురం మండలం, జాములపల్లి గ్రామ పంచాయితీ, గ్రామం, జిరాయితీ వెట్ ఎస్.నెం.73-1బి, డి.నెం.3-142 దగ్గర ఇంటి ప్లాట్లుగా విభజించబడిన భూమి మొత్తం ఎ.1.00 సెంట్లు, దీనిలో 726 చు॥గ॥లు లేదా 607 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఆస్తి. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** అంబటి రామిరెడ్డి మరియు ఇతరుల భూమి, **పడమర:** హక్కుదారుని భూమి, **ఉత్తరం :** అన్నీ ఈజిమెంటరీ హక్కులతో, మార్గం యొక్క హక్కులు, మొ॥వాటితో గల 12 అ॥ల వెడల్పు నడక మార్గం.

తేది: 09-12-2024 ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా ..



అడవిని శాసించే పులులు... ఓ పక్క వేటగాళ్ల ఉచ్చులకు బలవుతామేమోనని బెదిరిపోతున్నాయి. ఇంకో పక్క పరిసర గిరిజనులేమో వ్యాఘ్రం తమ దేవత అంటూ వాటి వెంట పరుగులు తీస్తున్నారు. ఈ సమయంలో అటు వన్యప్రాణికి రక్షణ కల్పిస్తూ, ఇటు ప్రజలకూ ప్రాణహాని కలగకుండా సమయస్ఫూర్తిని ప్రదర్శించారు బీట్ ఆధికారి సంధ్యారాణి.

బాధ్యతని ఎప్పుడూ భారంగా భావించకూడదు. దాన్ని నిర్వర్తించేటప్పుడు భయం అడ్డుపడకూడదు. అన్న అభిప్రాయమే... ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా నా గుర్తింపును తెచ్చిపెట్టింది. బోథ్ మండలం సోనాల మా స్వగ్రామం. పదేళ్ల నుంచి బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాను. చింతల్బోరి, మర్లపల్లి సమీప ప్రాంతంలో పదుల సంఖ్యలో ఆదివాసీ గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ ఎప్పుడూ పులి జాడ కనిపించలేదు. చిరుతలు, ఎలుగుబంట్లు మాత్రం ఉండేవి. కానీ, దీపావళికి కొద్దిరోజుల ముందు... మహారాష్ట్రలోని వార్ధా ప్రాంతం నుంచి ఓ పులి వచ్చింది. గిరిజన పల్లెల్లో తిరుగుతున్న దాన్ని గుర్తించాం. వెంటనే స్థానికులను అప్రమత్తం చేశా. అయితే, ఊహించని విధంగా స్థానికులు... దీపావళి సమయం కావటట్టి... తమ దేవతలు జంగుబాయి, పెర్సపెంటి ఆ బెబ్బులి రూపంలో వచ్చారని భావించారు. పులి గురించి సమాచారం ఇచ్చిన నన్ను సైతం అమితంగా అభిమానించడం ఆరంభించారు. కానీ, తిప్పేశ్వర్, తడోబా, వార్ధా అభయారణ్యాల నుంచి తప్పించుకుని వస్తున్న ఈ పులులు మనుషుల్ని తినడానికి అలవాటు పడిపోయాయి. అంతేకాదు, వాటికి హాని కలుగుతోందని భావించి దాడి చేస్తుంది. అది ప్రజల ప్రాణాలకే ముప్పు... అందుకే దాన్ని ట్రాక్ చేయడం ప్రారంభించా. ప్రజలకు జాగ్రత్తలు. సూచించా .



**పాక్కుంటూ వచ్చేశాం...** విధుల్లో భాగంగా అడవులను పెంచడం, విలువైన సంపదను కాపాడటమే కాదు... కొన్నిసార్లు క్రూరమృగాలతోనూ సావాసం చేయాలి. వేటగాళ్లకు చిక్కకుండా వాటిని రక్షించడంతో పాటు... ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలి. ఈ కోరికని చింతల్బోరి ప్రాంతంలో పులి ఉందని తెలిశాక నా పని మొదలయ్యింది. ఒంటరిగా బయటికి వెళ్లొద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ చేయడం, రైతులు తమ పొలాల్లోకి అడవిపందులు రాకుండా పెట్టిన సోలార్ ఫెన్సింగ్ వల్ల బెబ్బులికి హాని కలగకుండా ఉండేలా వాటిని తీయడం జరుగుతోంది. అలానే ఉదయం, సాయంత్రం ఆ పులి కదలికలకు అనుగుణంగా... ట్రాప్ కెమెరాలు పెట్టేదాన్ని. ఆ సమయంలో ఏ మాత్రం అదమరిచి ఉన్నా... ప్రాణాలే పోతాయి. అలాంటి సందర్భమూ ఎదురైంది. ఓ రోజు నాకు కేవలం రెండు మీటర్ల దూరంలో పులి నిలబడి ఉంది. ఇంకొక్క అడుగు ముందుకు వేస్తే ప్రాణాలే పోయేవి. వెంటనే అప్రమత్తమై రెండడుగులు వెనక్కి వేశా. అక్కడి నుంచి నేను, ట్రాకర్ నేలపై పాక్కుంటూ వెనక్కి వచ్చేశాం. రెండో రోజు అక్కడే ఉండి కానీ ఆ తరవాత అది పెన్‌గంగ దాటి మహారాష్ట్రకు వెళ్లింది. మళ్లీ వచ్చే అవకాశం ఉన్నా... స్థానికులకు రక్షణ కల్పిస్తూ దాని మనుగడకూ ఇబ్బంది లేకుండా చూసుకుంటా, ◻


# ఇన్ఫోసిస్ అవార్డు గ్రహీతలు..

**గణితంలో ఘనాపాఠి ....**

సంఖ్యామానానికి పట్టుగొమ్మ... సున్నాని ఆవిష్కరించిన ఆర్యభట్ట భారతీయుడని తెలుస్తోంది. 1943లో మోర్గాన్ ఆల్జీబ్రాయిక్ జామెట్రీ రూపకర్త ఆస్కార్ జరిస్కి లెక్కను 15 ఏళ్ల తర్వాత పరిష్కరించింది కూడా ఇండియనే అదీ ఓ మహిళ అనే విషయం మాత్రం కొద్దిమందికే తెలుసు. ఆమె కోల్‌కతాకు చెందిన నీనా గుప్తా 2014లో ఈ లెక్కను పరిష్కరించింది. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ యంగ్ సైంటిస్ట్ అవార్డు, 2013లో శాంతి స్వరూప్ భట్నాగర్ బహుమతి, 2021లో రామానుజన్ ఫ్రైజ్ అందుకున్నారు. తాజాగా ప్రతిష్ఠాత్మక ఇన్ఫోసిస్ ఫౌండేషన్ నుంచి



గుర్తింపు దక్కింది. గణితంపై ఉన్న ఆసక్తితో నీనా తల్లి... కూతురుకి ఆటపాటలతోనూ లెక్కలు నేర్పించేవారట. ఈ పాఠశాల వయసు నుంచే ఈ రంగంలో ప్రతిభ చూపించేది నీనా,గణితంపై ఆసక్తి నీనాతోపాటు క్రమంగా పెరిగి పెద్దదయ్యింది. దీంతో ఈ రంగంలోనే కెరియర్‌ని వెతుక్కోవాలనుకున్నారట. బెతునే కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్ చేశారు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌లో పీజీ చేయడానికి వెళ్తే... తరగతిలో నీనా ఒక్కరే ఆడపిల్ల. పీహెచ్ తర్వాత కొన్నాళ్లు అక్కడే విజిటింగ్ సైంటిస్ట్‌గా చేరారు. ఆపై ముంబయి టాటా ఇన్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ ఫెలోషిప్ చేసి ఆపై మళ్లీ అక్కడే ఫ్యాకల్టీ మెంబరుగా చేరారు. ఈ స్థాయికి చేరుకున్నానంటే కారణం అమ్మానాన్నే. ఆడపిల్లలకు చదువుకోవడానికి అని ఎంతమంది వారించినా నన్ను చదివించారు. నైపుణ్యానికి లింగవివక్ష ఉండదు అని గుర్తిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అంటారామె. బీజగణితంలో నీనా పరిశోధనలు కొనసాగుతున్నాయి. ప్రతిభకు సానపెట్టుకోవడమే తన ప్రత్యేకత. 'ఈ గుర్తింపు నా బాధ్యతను మరింత పెంచింది' అంటున్న నీనాగుప్తా గణితంపై భయాలను తొలగించి, అందరికీ చేరువ చేయడానికి అవసరమైన భవిష్యత్ ప్రణాళిక రూపకల్పన చేస్తున్నారు. ఇన్ఫోసిస్ అవార్డు నా ప్రతిభకు గుర్తింపు మాత్రమే కాదు... భారతీయులకు గణిత శాస్త్రంలో మరింత పరిశోధన చేసే ప్రేరణ కూడా అంటారామె.



వేదిక

**భౌతిక శాస్త్రంలో శోధిస్తూ..** శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతగా అభివృద్ధి చెందుతున్నా... వీటిల్లో ఆడవాళ్ల ఉనికి మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. అయినప్పటికీ కొందరు మహిళలు ఏటికి ఎదురీదుతూ తమ లక్ష్యాన్ని చేరుకుంటున్నారు. తమ ప్రతిభను చాటుకుంటున్నారు. తాజాగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ 2024 అవార్డులు ఆరుగురిలో ఇద్దరు మహిళలే. వేదిక గ్రామానీ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త ఆమె పరిశోధనలు క్వాంటమ్ ఫిజిక్స్‌లో కీలకంగా మారాయి. మరెన్నో ఆధునిక సాంకేతిక పరిశోధనలకు మార్గం చూపించింది నాన్ ఈక్విలిబ్రియం క్వాంటమ్ మ్యాటర్‌లో చేసిన రిసర్చ్, టైం క్రిస్టల్‌ని గుర్తించడంలోనూ వేదిక కృషి ప్రశంసనీయం. దీనికే తాజాగా ఇన్ఫోసిస్ అవార్డు లభించింది. వేదిక కోల్‌కతాలో జన్మించారు. ఇక్కడే మార్టినియార్ పాఠశాలలో హైస్కూలు విద్య పూర్తి చేశారు. ఫిజిక్స్‌పై ఆసక్తితో అమెరికాలోని హార్వర్డ్ కాలేజీలో భౌతికశాస్త్రం చదివారు. ఆపై 2016లో ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పీహెచ్ చేశారు. తర్వాత హార్వర్డ్ సొసైటీ ఆఫ్ ఫెలోస్‌లో జూనియర్ ఫెలోగా చేరారు. ఆపై గ్రావిటేషనల్ హోలోగ్రఫీపై థీసిస్ పూర్తిచేశారు. ప్రస్తుతం స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూనే ప్రతిభగల పోస్ట్ డాక్టోరల్ విద్యార్థులకు వేదిక మెంటారింగ్‌నీ చేస్తున్నారు. ఇప్పటిదాకా అమెరికన్ ఫిజికల్ సొసైటీ, జర్మన్ ఫిజికల్ సొసైటీ, ఇంటర్నేషనల్ థియరాటికల్ ఫిజిక్స్ సెంటర్ వంటి ప్రతిష్టాత్మక వేదికలపై మాట్లాడారు. 'భౌతిక శాస్త్ర పరిశోధనల్లోకి అడుగుపెట్టే మహిళల సంఖ్య మరింత పెరగాలి. అప్పుడే సరికొత్త విషయాలెన్నో తెలుసు కోగలం నూతన మార్గాల్లో వినియోగం' అంటారామె. ◻

# డెమెన్షియా దూరం !



వీటితో గుండెకు మంచి ఆహారం... మెదడుకి మేలు చేస్తుందని పరిశోధనలు. హార్వర్డ్ యూనివర్సిటీ, చైనాలోని పలు విద్యా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు కలిసి ఓ పరిశోధన చేశారు. దీనికోసం 35ఏళ్లు ఆపై వయ సున్న 10వేల మంది డేటాని అయిదేళ్లపాటు గమనించారు. రోజులో మూడు అంత కంటే ఎక్కువ రకాల కూర గాయలు, రెండు అంతకంటే ఎక్కువ పండ్లూ తీసుకున్నవాళ్లు... మెదడు పనితీరుపై నిర్వహించిన పరీక్షల్లో మెరుగ్గా ఉన్నారట. అంతేకాదు, అదే రక్షణ తర్వాత కాలంలోనూ కొనసాగిందట. క్రూసిఫెరస్ రకాలైన క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ, ముల్లంగి, టర్నిప్స్‌తోపాటు ఆకుకూరలూ, ఎరుపు, పసుపు రంగుల్లోని కూరగాయలను ఆహారంలో తీసుకుంటే మెదడుకు దృఢమైన రక్షణ కల్పిస్తున్నట్లు తేల్చారు. మరో అధ్యయనంలో ఆలివ్ నూనె ఎక్కువగా తీసుకున్న అమెరికన్ల కు డెమెన్షియా సంబంధమైన మరణం ముప్పు తక్కువ. మరెందుకు ఆలస్యం, మీ వంటకాల్లో ఆ విధంగా మార్పులు చేర్పులు చేసుకోండి, డెమెన్షియాని దూరం పెట్టండి... మరచిపోరుగా. ◻

# నిమ్మ చెక్కలతో ఇలా..



నిమ్మకాయల మంచి రసం పిండుకున్న తర్వాత వాటి చెక్కలను చాలామంది పడేస్తా" కానీ వాటిని కూడా పలు రకాలుగా ఉపయోగించు కోవచ్చంటు న్నారు నిపుణులు.

- బీట్రూట్, స్ట్రాబెర్రీ, నేరేడు వంటి పండ్లను కట్ చేస్తున్నప్పుడు చేతులు రంగు మారుతుంటా ఆ మరకలు పోవా లంటే నిమ్మ చెక్కతో రుద్దు కుంటే సరిపోతుంది.
- జిడ్డుగా మారిన వంటింటి సింకును నిమ్మ చెక్కతో రుద్ది చూడండి.. తళతళ మెరిసిపోతుంది దుర్వాసనలూ దూరమవుతాయి.
- చెమట వల్ల షూస్ దుర్వాసన వస్తుంటాయి. అలాగని ప్రతిసారీ వాటిని శుభ్రం చేయలేం. అలాంటప్పుడు ఎండబెట్టిన నిమ్మచెక్కలని షూస్లో వేసి ఉంచితే దుర్వాసన రాకుండా ఉంటుంది
- . టవల్స్పై పడిన కొన్ని మరకలు ఓ పట్టాన వదలవు. ఇలాంటప్పుడు నిమ్మతొక్కలు, వంటన నీటిలో వాటిని నానబెట్టి ఉతికితే ఎంత మొండి మరకైనా తొలగిపోతుంది.
- . వాడేసిన నిమ్మచెక్కలని ఉప్పులో ముంచి వాటితో కాయగూరల బోర్డుని రుద్దితే.. అది శుభ్రపడుతుంది. అలాగే వాటిపై కొన్ని మరకలున్నా అవి తొలగిపోతాయి.
- వెనిగర్లలో నిమ్మతొక్కలను వేసి రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజున కాసిన్ని నీళ్ల కలిపి సీసాలో పోసుకోవాలి. ఈ మిశ్రమంతో అద్దాలు, బాత్రూమ్ గోడలు శుభ్రం చేసుకోవచ్చు. ◻

# కొరియన్ హెడ్ స్పాతో నిగనిగలాడే జుట్టు

జుట్టు ఆరోగ్యానికి తరచూ హెయిర్ స్పా చికిత్స చేయించు కోవడం చాలామందికి అలవాటే. అయితే ఈ కోరిక కుదుళ్ల కంటే జుట్టు పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టడం చూస్తుంటాం. కానీ, 'కొరియన్ హెడ్ స్పా' దీనికి భిన్నం. జుట్టు ఆరోగ్యంగా ఎదగాలంటే కుదుళ్లే కీలకమని నమ్మే కొరియన్లు.. ఈ స్పా ట్రీట్‌లో భాగంగా కుదుళ్ల పైనే ఎక్కువ దృష్టి పెడతారు! మసాజ్ దగ్గర్నుంచి క్లెన్సింగ్ దాకా.. ప్రతి దశలోనూ కుదుళ్లను దృఢంగా మార్చేందుకే వివిధ రకాల శిక్షణని ఫాలో అవుతారు! అందుకే అక్కడి వారి జుట్టు నల్లగా నిగనిగలాడుతూ కనిపిస్తుంది. బహుళ ప్రయోజనాలున్న ఈ హెడ్ స్పా ట్రెండ్.. ప్రస్తుతం భారత్ సహా ఇతర దేశాలకూ విస్తరించింది. సెలబ్రిటీలు మొదలు సామాన్యుల వరకు.. ఇలా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోన్న ఈ కొరియన్ హెడ్ స్పా ఎలా చేస్తారు? దీనివల్ల ప్రయోజనాలేంటో తెలుసుకుందాం ..



హెయిర్ స్పా చికిత్స చేయించుకునేలా కుదుళ్లకు మసాజ్ చేయడం మినహా.. క్లెన్సింగ్, కండిషనింగ్, మాస్క్, స్టీమింగ్.. ఇలా ప్రతి దశలోనూ జుట్టు ఆరోగ్యం పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టడం మనకు అనుభవమే! అయితే 'కొరియన్ హెడ్ స్పా'లో భాగంగా కుదుళ్ల ఆరోగ్యం పైనే పూర్తి దృష్టి పెడతారట అక్కడి స్పా నిపుణులు. ఎందుకంటే కుదుళ్లు దృఢంగా ఉన్నప్పుడే జుట్టు ఆరోగ్యంగా ఎదుగుతుందని, జుట్టు సమస్యలేవీ ఎదురుకావని చెబుతున్నారు..



**ఎలా చేస్తారంటే**? అయితే ఈ చికిత్స చేయాలంటే కుదుళ్లను దృఢంగా మార్చేందుకు వివిధ రకాల సాంకేతిక పరిజ్ఞానాన్ని పాటిస్తారట కొరియన్లు! సహజసిద్ధంగా దొరికే ఉత్పత్తుల్నే ఉపయోగించడం ఈ స్పాట్రీట్ మెంట్ మరో ప్రత్యేకత.

కొరియన్ హెయిర్ స్పాలో భాగంగా ముందుగా కుదుళ్ల పరిస్థితిని తెలుసుకుంటారు. అంటే. కుదుళ్ల చర్మం పొడిగా/జిడ్డుగా ఉందా? లేదంటే సున్నితమైన చర్మమా?, చుండ్రు ఉందా? జుట్టు రాలే సమస్యేమైనా ఉందా?.. ఇలా ఈ అంశాలన్నీ కనిపిస్తున్నాయి.

ఎందుకంటే దీన్ని బట్టే స్పాలో వాడే పదార్థాలను ఎంచుకుంటారన్నమాట ఇప్పుడు కుదుళ్లలోని చర్మతత్వానికి నప్పే షాంపూను ఏంచుకొని.. దాంతో కుదుళ్లను శుభ్రం చేస్తారు. ఈ ప్రక్రియలో భాగంగా కుదుళ్లలోని దుమ్ముధూళి, జిడ్డుదనం.. వంటివన్నీ తొలగిపోతాయి. ఇలా షాంపూ చేస్తేనే వేళ్లతో కుదుళ్లను కూడా మసాజ్ చేస్తారు. దీనివల్ల రక్త భాగంలోప్రసరణ మెరుగుపడుతుంది. ఆపై అక్యుప్రెజర్ విధానంలో కుదుళ్లను మర్దన చేయడం ఈ స్పా ట్రీట్ మెంట్‌లో కీలక భాగం. దీనివల్ల రక్తప్రసరణ మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుంది. ఇక కొంతమంది ఇదే మెడ, భుజాల పైనా సుతారంగా మసాజ్ చేస్తారట.

ఇప్పుడు కుదుళ్ల చర్మతత్వం, అవసరాలను బట్టి మాస్క్, సీరం, అత్యవసర నూనెలు.. కుదుళ్లకు అప్లై చేస్తారు. ఈ కోరనూ గ్రీన్ టీ, హెర్బల్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్స్, జిన్సెంగ్ (ఇదో రకమైన దుంప తరహా మూలిక).. వంటి సహజసిద్ధమైన పదార్థాలే ఉపయోగిస్తుంటారట.అయితే ఇప్పటిదాకా ఈ స్పా ట్రీట్ మెంట్లో ఉపయోగించిన పదార్థాలన్నీ కుదుళ్లలోకి లోతుగా ఇంకేందుకు, చేసిన చికిత్సలన్నీ కుదుళ్ల ఆరోగ్యానికి సమర్థంగా ఉపయోగపడేందుకు స్టీమింగ్ చేస్తారు. ఈ ప్రక్రియ కుదుళ్ల చర్మ రంధ్రాల్ని తెరుచుకునేలా చేస్తుంది. అవసరమైన పదార్థాలు: చర్మంలోకి ఇంకుతాయి.

**జుట్టు ఒత్తుగా...** హెచ్ స్పాట్రెచ్. ప్రస్తుతం మన దేశంతో సహా ఇతర దేశాలకూ విస్తరించింది. ఆయా స్పా సెంటర్లలోకి ఆదరణ పెరుగుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. ఈ స్పా చికిత్స వల్ల కుదుళ్లకు, జుట్టుకు బహుళ ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు. ఈ ప్రక్రియ కుదుళ్లలో సీజం ఉత్పత్తిని క్రమబద్ధీకరిస్తుంది. నుండి కురువు జిడ్డుగా మారకుండా, వృతకణాలు ఏర్పకకంతా జాగ్రత్తపడచ్చు. కుదుళ్లలో తేమ పెరిగి జుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తుంది. ఈ స్పా పల్ల కుదుళ్లు దృఢంగా మారతాయి కాబట్టి జుట్టు ఊడిపోవడం, పోషణ అందక తెగిపోవడం, చివర్లు చిట్లిపోవడం.. వంటి సమస్యలన్నీ తొలగిపోతాయి.కొరియన్ హెడ్ స్పాలో భాగంగా చేసే మసాజ్ వల్ల కుదుళ్లలో రక్తప్రసరణ మెరుగవుతుంది. ఇది కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. అలాగే జుట్టు రాలడాన్ని అరికడుతుంది. ఫలితంగా వెంట్రుకలు ఒత్తుగా కనిపిస్తాయి. కుదుళ్లలోని మృతకణాలు, దుమ్ము దూళి తొలగిపోవడం వల్ల. దురద, చుండ్రు, ఇతర ఇన్ఫెక్షన్లు తదితర సమస్యలకూ చెక్ పెట్టవచ్చని నిపుణులు భావిస్తున్నారు.ఈ స్పాట్రీట్ మెంట్ లో భాగంగా సహజసిద్ధమైన పోషకాలన్నీ కుదుళ్లకు అందుతాయి కాబట్టి దాని ఫలితంగా జుట్టు ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ◻

# ముల్లంగి పరోటా



**కావలసిన పదార్థాలు**

గోధుమ పిండి: రెండు కప్పులు, ముల్లంగి తురుము: ఒక కప్పు, పచ్చిమిర్చి: రెండు, అల్లం: అంగుళం ముక్క, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్ మసాలా: ఒక టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా, నూనె: సరిపడా.

**తయారీ విధానం:**

ముందుగా గోధుమ పిండిలో ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ నూనె వేసి తగినన్ని నీళ్లుపోసి చపాతీ పిండిలా కలిపి అరగంట పాటు నానబెట్టు కోవాలి. ముల్లంగి తురుములోని నీళ్లను గట్టిగా పిండి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ముల్లంగి తురుము, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, అల్లం, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్ మసాలా, తగినంత ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు గోధుమపిండిని కొద్దిగా ఒత్తుకుని.. మధ్యలో ముల్లంగి తురుము పెట్టి అంచులు మూసి పరోటాలా చేసుకోవాలి. పెనం మీద రెండువైపులా నూనెవేసి కాల్చుకుంటే ముల్లంగి పరోటా సిద్ధం. ◻

**చెలి చిట్కా**

- చలిగాలి ప్రభావం వల్ల జుట్టుకూడా పొడిపొడిగా నిస్సారంగా వుంది. వెంట్రుకలు కొసలు చిట్లుతాయి. అలావున్నప్పుడు వెంట్రుకలకు కొబ్బరినూనె పట్టించండి.
- కొబ్బరి పట్టించిన తర్వాత వెచ్చటి తుండుగుడ్డతో కప్పి నూనె ఇంకేవరకు అరగంట వుంచి తర్వాత సీకాయతో వెంట్రుకల్ని శుభ్రం చేసుకోవాలి. ◻

# పాప నర్సరీలో ఉందా?

వర్క్ ఫ్రమ్ హోమ్ ముగిసి... ఆఫీసుకి వెళ్లాల్సి వచ్చింది. వారానికి రెండు రోజులే! కానీ ఇంట్లో పదిహేను నెలల పాపాయి. చూసుకునేవాళ్లూ ఎవరూ లేరు. చేసేదేమీలేక ఓ మంచి నర్సరీ కోసం వెతికిందా ఓ తల్లి. రేటింగ్స్, రివ్యూలన్నీ చదివి డబ్బులు కాస్త ఎక్కువైనా మంచి సంస్థలోనే చేర్చింది. కానీ అక్కణ్నుంచి చిన్నారిని తీసుకొచ్చి నప్పుడల్లా ఆ తల్లి మనసులో తెలియని భయం, అలజడి తొలిరోజుల్లో పాపని వదిలి ఉండటం కొత్త కదా... అందుకేనేమో అని సర్దిచెప్పుకొన్నా... అమ్మ మనసు స్థిమితపడలేదు. ఓరోజు లోపలికి వెళ్లి పరిస్థితి చూద్దామను కుంటే 'కొవిడ్ తరవాత ఎవరినీ లోపలికి అనుమతించలేదు' అన్నారు. ఎప్పట్లాగే ఆరోజు పాపని తీసుకురావడానికి నర్సరీకి వెళ్లిందా తల్లి. అయితే గుమ్మం దగ్గరికెళ్లి బెల్ కొట్టలేదు. పక్కకి వెళ్లి కిటికీని తెరిచింది. లోపల చూస్తే ఓ చిన్నారి ఏడుస్తూ కనిపించింది. తీరా చూస్తే అది ఆమె కూతురే. అంతలా గుక్కపట్టి ఏడుస్తున్నా ఎవరూ పట్టించుకో వట్లేదు. తట్టుకోలేక పోయిన ఆ తల్లి గబగబా బెల్ కొట్టింది. కొద్దిసేపు వేచి ఉండమని చెప్పి పాపని తీసుకొచ్చి చేతిలో పెట్టారు. ఖీఈరోజు చాలా బాగా ఆడింది. ఏమీ అల్లరి చేయ లేదు అని మరీ చెప్పారట. తను చూసినదానికీ వాళ్లు చెప్పిన దానికీ పొంతన లేకపోవడం తో ఆలోచనలో పడిందా అమ్మ. మరుసటిరోజు పాప తీసుకెళ్లే బొమ్మలో రికార్డింగ్ పరికరాన్ని ఉంచింది. పాప వచ్చాక వినడం మొదలుపెట్టింది. మొత్తం ఎనిమిది గంటల రికార్డింగ్. పావు వంతైనా పూర్తికాలేదు... కానీ అక్కడివాళ్ల ప్రవర్తనకు ఆమెకు కన్నీళ్లు ఆగలేదు. ఇలాంటి నర్సరీ గురించి అందరికీ తెలియాల్సి ఉంది. నర్సరీల్లో పిల్లలను చేర్చేముందు అక్కడి పరిస్థితులను గమనించుకుంటూ తన అనుభవాన్ని సోషల్మీడియాలో పెడితే వైరలైంది. ఇదంతా జరిగింది. యూకేలో కానీ అమ్మానాన్నలిద్దరూ ఉద్యోగాలు చేస్తున్న రోజులివి. పిల్లల రక్షణ కోసం ఖినచ్చిరీఖిలపై ఆధారపడుతున్నవారే ఎక్కువ. అందుకు ఎంత ఖర్చయినా వెనకాడట్లేదు. అయితే... అని ఎంతవరకూ వారికి మేలు చేస్తున్నాయి... ఏమేరకు రక్షణనిస్తున్నాయో పరిశీలించుకోవాలన్నా అవసరాన్ని మాత్రం ఈ సంఘటన చెబుతోంది. మీరూ మీ పాపాయిని నర్సరీలో చేరుతున్నారా? మరి మీరూ గమనించుకున్నారా? ◻



# కరుణించే దైవం వరుణుడు


సకల జీవరాశికీ మేలుచేసేది భగవంతుడు ఒక్కడే కరువు కాటకాలు సంభవించే దేవుడికే మొర పెట్టు కుంటారు. చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణుడే ఈ లోకాన్ని సదా సంరక్షి ంచే వరుణదేవుడి కరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాల్లో కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంలో ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించడంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిరక్ష ్యంచేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని వాటితో విశ్వాన్ని గమనిస్తూ, ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తే పురాణ కథలు చెబుతు న్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదేరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మహే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణః ప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు... వరుణుడి సంతానం. వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శన మిస్తాడు. భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టి, అనావృష్టి ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూరు తాయి. ◻



ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం

**ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.**



**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

**ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.**

**Gmail: cheli@vaartha.com**

# 'ఫియర్' ట్రైలర్ విడుదల



హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70 కి పైగా అవార్డ్స్‌లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు "ఫియర్" మూవీ ట్రైలర్ ను హీరో మాధవన్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. "ఫియర్" ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉందన్న మాధవన్..ట్రైలర్ థ్రిల్ చేసిందని చెప్పారు. "ఫియర్" టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు."ఫియర్" ట్రైలర్ ఎలా ఉందో చూస్తే సింధు(వేదిక)ను చిన్నప్పటి నుంచి మానసిక సమస్యలు వేధిస్తుంటాయి. ఎవరో తనను వెంటాడుతున్నట్లు భయపడుతుంటుంది. కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఎంత ధైర్యం చెప్పినా సింధును ఈ ఫియర్ వదలదు. ఆమె జీవితంలో కొన్ని ఘటనల తర్వాత చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పిస్తారు. సింధును వెంటాడుతున్న ఆ బూచోడు ఎవరు, ఆమెను ఎందుకు భయపెడుతున్నాడు అనేది ట్రైలర్ లో ఆసక్తి కలిగించింది. ట్రైలర్ చివరలో నాయికను ద్విపాత్రాభినయంలో చూపించడం థ్రిల్ చేసింది సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను చూడబోతున్న ఫీలింగ్ "ఫియర్" ట్రైలర్ క్రియేట్ చేస్తోంది.

# "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీజర్ రిలీజ్



**నేషనల్ క్రష్** రష్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్" ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు "ది గర్ల్ ఫ్రెండ్‌చి" సినిమా టీజర్ ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ స్పందిస్తూ "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీజర్‌లోని ప్రతి విజువల్ ఆకట్టుకుంది. ఈ మూవీని చూసేందుకు వెయిట్ చేస్తున్నా. 8 ఏళ్ల క్రితం రష్మికను సెట్ లో కలిశా. ఎన్నో గొప్ప విజయాలు సాధిస్తున్నా రష్మిక వ్యక్తిగతంగా ఇప్పటికే అంతే హంబుల్‌గా ఉంది. నటిగా ఆమెకు "ది గర్ల్ ఫ్రెండ్" మరింత బాధ్యతను ఇచ్చింది. సక్సెస్ ఫుల్‌గా రష్మిక ఆ బాధ్యత వహిస్తుందని ఆశిస్తున్నా. ప్రతి ప్రేక్షకుడినీ కదిలించే మంచి కథను ఈ సినిమాతో డైరెక్టర్ రాహుల్ చూపిస్తాడని నమ్ముతున్నా. "ది గర్ల్ ఫ్రెండ్" టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

"ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే కాలేజ్ హాస్టల్ లోకి రష్మిక అడుగుపెడుతున్న సీన్‌తో టీజర్ మొదలైంది. హీరో దీక్షిత్ శెట్టి, రష్మిక క్యారెక్టర్స్ పరిచయం, వారి మధ్య బ్యూటిఫుల్ రిలేషన్‌ను చూపించారు. ఆ కాలేజ్‌లో లీడ్ పెయిర్ చేసిన జర్నీ ఎంతో ఎమోషనల్ గా ఉంది. 'నయనం నయనం కలిసే తరుణం, ఎదనం పరుగే పెరిగే వేగం' అంటూ విజయ్ దేవరకొండ ఇచ్చిన వాయిస్ ఆకర్షణగా నిలుస్తోంది. 'రేయి లోలోతుల సితార'.. అనే పాట బీజీఎం, ఇదేదో పికప్ లైన్ అయితేకాదుగా.. అస్సలుపడను అంటూ రష్మికటీజర్ చివరలో చెప్పిన డైలాగ్ ఆకట్టుకున్నాయి. వైవిధ్యమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.

# రామ్ చరణ్ చేతుల మీదుగా 'ఎస్‌డిటి18' కార్నేజ్ లాంచ్



**మెగా సుప్రీమ్ హీరో** సాయి దుర్గ తేజ్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌డిటి18 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. డెబ్యు టెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హను మాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఎస్‌డిటి18 ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. "ఇంట్రూడ్ ఇంటు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ" గ్లింప్స్ సినిమా కోసం క్రియేట్ చేసిన అద్భుత ప్రపంచంలోకి స్నీక్ పీక్ ఇచ్చింది. ఇప్పుడు, మేకర్స్ బిగ్ అప్‌డేట్‌తో వచ్చారు. ఎస్‌డిటి18 కార్నేజ్ డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. యూసుఫ్‌గూడ లోని శౌర్య కన్వెన్షన్ సెంటర్, పోలీస్ ఇండోర్ గ్రౌండ్స్‌లో జరిగే గ్రాండ్ ఈవెంట్‌లో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ఎస్‌డిటి18 కార్నేజ్‌ని లాంచ్ చేయనున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ కూడా ముఖ్య అతిథిగా హాజరుకానుండడంతో ఇది మ్యాసీవ్ ఈవెంట్‌గా ప్రేక్షకులను అలరించనుంది.



సంయుక్త మేనన్

# 27న రానున్న 'లీగల్లీ వీర్



**సిల్వర్ కాస్ట్** బ్యానర్ మీద స్వర్గీయ ఎం. వీరనారాయణ రెడ్డి సమర్పణలో వీర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, ఢిల్లీ గణేశన్, గిరిధర్ ప్రధాన పాత్రల్లో 'లీగల్లీ వీర్' అనే చిత్రం రాబోతోంది. ఈ చిత్రానికి శాంతమ్మ మలికిరెడ్డి నిర్మాతగా వ్యవహరించగా.. రవి గోగుల దర్శకత్వం వహించారు. సోమవారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో..

హీరో, వీర్ రెడ్డి మాట్లాడుతూ, నాకు సినిమా బ్యాక్ గ్రౌండ్ ఏమీ లేదు. కరోనా టైంలో పాడ్ కాస్ట్ చేయాలని అనుకున్నాను. ఆ టైంలో నాకు సినిమా వాళ్లతో పరిచయం ఏర్పడింది. మంచి సినిమా చేద్దాం అనుకున్న, లీగల్ లాయర్‌ను కాబట్టి నాకు ఈ పాత్రను చేయడం సులభంగా అనిపించింది. ఇంతవరకు మన దగ్గర లీగల్ థ్రిల్లర్ సినిమాలు అంతగా రాలేదు. రియల్ కోర్టు డ్రామా ఎలా ఉంటుందో చూపించాలని అనుకున్నాను. నటనకు కొత్త కావడంతో నాకు చాలా కష్టంగా అనిపించింది. చాలా టేక్స్ తీసుకున్న. డబ్బింగ్‌లో ప్రాబ్లం వచ్చింది కానీ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. డిసెంబర్ 27 విడుదల చేస్తున్నా అని తెలిపారు. డైరెక్టర్ రవి మాట్లాడుతూ, వీర్ గారు నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని అనిపిస్తుంది. గ్లింప్స్ చూశాకా నాకు మాటలు రావడం లేదు. మా సినిమాకి మీడియా ప్రోత్సహించి, ఆదరించాలి అని అన్నారు. కొరియోగ్రాఫర్ వల్లం కళాధర్ మాట్లాడుతూ, నిర్మాత వీర్ సార్ చాలా కూల్‌గా ఉంటారు.. ఇందులో నేను ఒక పాటకు కొరియోగ్రఫీ చేశాను. అది అద్భుతంగా వచ్చింది అని అన్నారు. నటుడు గిరిధర్ మాట్లాడుతూ, కొత్త టీం అయినా కూడా సినిమాని చాలా బాగా అద్భుతంగా చిత్రీకరించారు. నేను ఇండస్ట్రీకి వచ్చి చాలా ఏళ్లు అవుతోంది కానీ ఇలాంటి టీం ఇంత వరకు చూడలేదు అని అన్నారు. నటీనటులు : వీర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, ఢిల్లీ గణేశన్, గిరిధర్, జబర్దస్త్ అప్పారావు, జయశ్రీ రాచకొండ, కల్పలత, లీలా శాంసన్, మిర్చి హేమంత్, ప్రీతి సింగ్, వీర శంకర్,వినోద్

# సోనూసూద్ 'ఫతే' టీజర్ విడుదల



**విభిన్న పాత్రలతో** దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు సోనూసూద్ కథానాయకుడిగా నటిస్తూ, రచనదర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఫతే'. సోనూ సూద్ దర్శకత్వంలో వస్తున్న తొలి చిత్రం కావడంతో పాటు, ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో ఫతే చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పుడు ఆ అంచనాలను రెట్టింపు చేస్తూ, ఫతే నుంచి టీజర్ విడుదలైంది.

80 సెకన్ల నిడివి గల ఫతే టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. బుల్లెట్ల వర్షం కురిపించి, గన్ పట్టుకొని నిల్చొని ఉన్న సోనూ సూద్ పాత్రను పరిచయం చేస్తూ టీజర్ ప్రారంభమైంది. ప్రతి ఫ్రేమ్ లోనూ భారీతనం కనిపిస్తోంది. యాక్షన్ సన్నివేశాలు అదిరిపోయాయి. వయలెన్స్ ఓ రేంజ్‌లో ఉండబోతుందని టీజర్ స్పష్టం చేసింది. విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ టాప్ క్లాస్‌లో ఉన్నాయి. సోనూ సూద్ స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. మొత్తానికి టీజర్ చూస్తుంటే, వయలెన్స్ తో కూడిన అదిరిపోయే యాక్షన్ థ్రిల్లర్ తో సోనూ సూద్ బిగ్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేయబోతున్నారని అర్థమవుతోంది. దర్శకుడిగా చేస్తున్న తొలి చిత్రానికి, సోనూ సూద్ బలమైన కథను ఎంచుకున్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయి. అలాంటి ఆసక్తికరమైన సైబర్ క్రైమ్ అంశాన్ని కథా వస్తువుగా తీసుకొని, దాని చుట్టూ బలమైన కథను అల్లుకున్నారు సోనూసూద్. సైబర్ క్రైమ్ సిండికేట్‌ను ఢీ కొట్టి, ఆ చీకటి సామ్రాజ్యంలోని రహస్యాలను ఛేదించి, ఎందరో జీవితాల్లో వెలుగులు నింపే వ్యక్తిగా సోనూ సూద్ కనిపిస్తున్నారు.

దర్శకుడిగా మొదటి సినిమాతోనే సోనూసూద్ తన ప్రతిభను చాటుకోబోతున్నారని టీజర్‌తో స్పష్టమవుతోంది. ప్రారంభం నుంచి చివరి వరకు.. తర్వాత ఏం జరుగుతోందన్న ఉత్కంఠను రేకెత్తిస్తూ, ప్రేక్షకులు సీట్ ఎడ్జ్‌లో కూర్చుని చూసే సినిమాగా సోనూ సూద్ ఫతే చిత్రాన్ని మలుస్తున్నారు. టీజర్ విడుదల సందర్భంగా సోనూ సూద్ మాట్లాడుతూ, "ఎన్నో సంవత్సరాలుగా ప్రేక్షకుల నుండి నేను అందుకున్న ప్రేమ అసాధారణమైనది. ఇప్పుడు ఫతే టీజర్‌తో మరోసారి ప్రేక్షకుల నుండి వెల కట్టలేని ప్రేమను చూస్తున్నాను. ఈచిత్రం నాకు చాలా ప్రత్యేకమైనది. ఇది దర్శకుడిగా నా అరంగేట్రం మాత్రమే కాదు.. మనలో చాలా మంది తక్కువగా అంచనా వేసే భయంకరమైన ముప్పు అయినటు వంటి సైబర్ ప్రపంచంలోని అదృశ్య, చీకటి శక్తులకు వ్యతిరేకంగా ఇది ఒక వాయిస్. రియల్‌కి, వర్చువల్‌కి మధ్య జరిగే ఆసక్తికర ఆటను, సీట్ ఎడ్జ్‌లో కూర్చుని చూసేలా చేసే యాక్షన్ థ్రిల్లర్ ఇది. మనలో చాలా మంది చూడని యుద్ధాలను ధైర్యంగా ఎదుర్కొనే హీరోలందరి కోసం ఈ చిత్రం చేశాను." అన్నారు. సోనూ సూద్‌తో పాటు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, విజయ్ రాజ్, లెజెండరీ యాక్టర్ నసీరుద్దీన్ షా ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియోస్, శక్తి సాగర్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై సోనాలి సూద్, ఉమేష్ కెఆర్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫతే చిత్రం జనవరి 10, 2025న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# 'డ్రింకర్ సాయి' ట్రైలర్ లాంచ్



**ధర్మ, ఐశ్వర్య శర్మ** హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు "డ్రింకర్ సాయి" సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి మాట్లాడుతూ "డ్రింకర్ సాయి' ' సినిమాకు వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. చాలా బ్యూటిఫుల్ మూవీ ఇది. ఈ నెల 27న థియే టర్స్‌కు వెళ్లి తప్పకుండా చూడండి. మీరంతా ఎంజాయ్ చేస్తారు. అన్నారు.

నిర్మాత ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ "డ్రింకర్ సాయి" సినిమా కథను ఎంతబాగా చెప్పారో అంతకంటే బాగా రూపొందించారు మా డైరెక్టర్ కిరణ్. చంద్రబోస్ ఆరు పాటలను అద్భుతంగా రాశారు. ధర్మ ఎంతో డెడికేటెడ్‌గా వర్క్ చేశాడు. అడిగి మరీ రీటేక్స్ చేసేవాడు. "డ్రింకర్ సాయి" వంటి ఒక మంచి మూవీతో మీ ముందుకు ఈ నెల 27న వస్తున్నాం అన్నారు. నిర్మాత లహరిధర్ మాట్లాడుతూ, "డ్రింకర్ సాయి" సినిమా ట్రైలర్‌లో ఎలాంటి ఇంట్రెస్టింగ్ కంటెంట్ ఉందో సినిమా లోనూ అలాంటి కంటెంట్ చూస్తారు. థియేటర్‌లో మా మూవీని ఎంజాయ్ చేస్తారు. ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు యూత్‌కు బాగా నచ్చేలా సినిమా ఉంటుంది. మాటీమ్ అందరికీ థ్యాంక్స్. అన్నారు. నటి కిర్రాక్ సీత మాట్లాడుతూ, "డ్రింకర్ సాయి" సినిమాలో ఒక మంచి రోల్ లో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ కిరణ్‌కి థ్యాంక్స్. నేను ఇప్పటిదాకా చేసిన క్యారెక్టర్స్‌కు భిన్నమైన రోల్ ఈ చిత్రంలోచేశాను. హీరో ధర్మ, హీరోయిన్ ఐశ్వర్య.. ఆకట్టుకునేలా పర్ ఫార్మ్ చేశారు. అన్నారు.

డైరెక్టర్ కిరణ్ తిరుమలశెట్టి మాట్లాడుతూ, "డ్రింకర్ సాయి" ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నా. ఈ సినిమా ప్రొడ్యూసర్ బసవరాజు లహరిధర్ వాళ్ల నాన్నగారు శ్రీనివాస్‌కి మెగాస్టార్ చిరంజీవి మంచి మిత్రులు. నేను ఈ కథను శ్రీనివాస్‌కి చెప్పినప్పుడు చిరంజీవికి చెబుదాం ఆయన ఒపీనియన్ తీసుకుందాం అన్నారు. అప్పుడు నేను కథలో సోషల్ ఎలిమెంట్ యాడ్ చేస్తూ రీరైట్ చేశాను. ఆ తర్వాత "డ్రింకర్ సాయి' ' కథ చాలా బాగుందని జీకే మోహన్ చిరంజీవికి మెసేజ్ పంపిస్తే ఆయన ఓకే అని రిప్లై ఇచ్చారు. అలా మెగాస్టార్ గారి అంగీకారంతో "డ్రింకర్ సాయి" సినిమా మొదలైంది. ఈ సినిమాకు ధర్మ ఎంతో డెడికేటెడ్‌గా వర్క్ చేశాడు. హీరోయిన్ ఐశ్వర్యను చూడగానే నా కథలోని బాగీ క్యారెక్టర్‌కు సరిగ్గా సరిపోతుంది అనిపించింది. ఎడిటర్ మార్తాండ్ కె వెంకటేష్ గారు, లిరిసిస్ట్ చంద్రబోస్ మాకు ఎంతో సపోర్ట్ చేశారు వారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమా చూశాక ఒక మంచి మూవీ చేశావని మీడియా మిత్రులు తప్పకుండా నన్ను ప్రశంసిస్తారు అన్నారు.

హీరోయిన్ ఐశ్వర్య శర్మ మాట్లాడుతూ "డ్రింకర్ సాయి" సినిమా ట్రైలర్ మీ అందరి సమక్షంలో రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. నాకు ఈ మూవీలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్స్ థ్యాంక్స్‌అన్నారు. హీరో ధర్మ మాట్లాడుతూ ,"డ్రింకర్ సాయి" సినిమాలో అవకాశం వచ్చినప్పుడు హ్యాపీగా ఫీలయ్యా. మా మూవీ ట్రైలర్ చూసి నన్ను కొంతమంది తిడుతున్నారు. కానీ సినిమా చూస్తే ఒక్కరు కూడా తిట్టరు. డ్రింకర్ సాయి మీకు నచ్చుతాడని బల్లగుద్ది చెబుతున్నా.ఇంతమంచి మూవీ నాకు ఇచ్చినందుకు మా మూవీ టీమ్ అందరికీ థ్యాంక్స్ అన్నారు.

# 'హరికథ' వెబ్ సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్



**సరికొత్త కంటెంట్‌ను** ఎప్పటికప్పుడు ఓటిటి లవర్స్‌కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ 'హరికథ' అనే మరో సరికొత్త వెబ్ సిరీస్‌ను తీసుకొస్తోంది. హాట్ స్టార్ స్పెషల్స్‌గా ఈ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. మ్యాగీ "హరికథ" సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి "హరికథ" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ రోజు "హరికథ" సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైటర్ సురేష్ జై మాట్లాడుతూ, కొన్నేళ్ల క్రితం నా మనసులో మొదలైన ఆలోచన ఇప్పుడు "హరికథ" సిరీస్ రూపంలో మీ ముందుకు వస్తుండటం సంతోషంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన హాట్ స్టార్‌కు డైరెక్టర్ మ్యాగీ, పీపుల్ మీడియాకు థ్యాంక్స్. రాజేంద్రప్రసాద్‌ని దృష్టిలో పెట్టుకునే ఈ కథను రెడీ చేశాను. మీ అందరికీ ఒక కొత్త అనుభూతిని కలిగించేలా సిరీస్ ఉంటుంది. అన్నారు. సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ "హరికథ" సిరీస్ కు వర్క్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. మ్యాగీ అన్న అద్భుతంగా ఈ సిరీస్ ను తెరకెక్కించారు. ఇటీవల కాలంలో నేను చూసిన వెబ్ సిరీస్‌లలో ఒక మంచి స్టాండర్డ్, క్వాలిటీతో ఉన్న సిరీస్ "హరికథ" అనిపించింది. "హరికథ" పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.

ఎడిటర్ జునైద్ సిద్ధిఖీ మాట్లాడుతూ "హరికథ" పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న ఒక గొప్ప ప్రాజెక్ట్. హాట్ స్టార్‌కు మరింత మంది ప్రేక్షకుల్ని దగ్గర చేస్తుంది. నా ఫేవరేట్ యాక్టర్ రాజేంద్రప్రసాద్ గారితో ఈ సిరీస్ కు వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. అన్నారు.

రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీలో నాది 48 ఏళ్ల నట జీవితం. నటుడిగా నాకు ఇప్పటికీ "హరికథ" లాంటి గొప్ప స్క్రిప్ట్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సిరీస్ ను చూశాక థియేటర్‌లో ఎందుకు రిలీజ్ చేయలేదు అని అడుగుతారు. ఈరోజు సినిమా థియేటర్ నుంచి ఇంటికి వచ్చేసింది. అలాంటప్పుడు కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉండాలి. అలాంటి స్ట్రాంగ్ కంటెంట్‌ను "హరికథ"లో చూపిస్తున్నాం. ఈ అవకాశం నాకు ఇచ్చిన రైటర్స్, డైరెక్టర్ మ్యాగీకి, మా పీపుల్ మీడియా సంస్థకు, హాట్ స్టార్ కు థ్యాంక్స్. ఏఎన్నార్, ఎన్టీఆర్ చేయాల్సిన రోల్ నాకు దక్కడం సంతోషంగా ఉంది. హరికథలు చెబుతూ జీవితాంతం హరి నామస్మరణ చేసే రంగాచారి పాత్రలో మీకు"హరికథ"లో కనిపిస్తాను. నటీనటులు శ్రీరామ్, దివి..ప్రతి ఒక్కరూ బాగా నటించారు. "హరికథ" టీమ్ అంతా ఫ్యాషన్ తో హార్డ్ వర్క్ చేశారు. "హరికథ" సిరీస్ ను మీరంతా ఎంతగానో ఇష్టపడతారు. అన్నారు. ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, మా పీపుల్ మీడియా సంస్థలో వస్తున్న రెండో వెబ్ సిరీస్ "హరికథ". శశి ఈ స్క్రిప్ట్ మా దగ్గరకు తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఈ ప్రాజెక్ట్‌ను ఆమె ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ స్క్రిప్ట్ ను సినిమాగా కూడా చేయొచ్చు. తెలుగు వెబ్ సిరీస్‌లలో ఒక స్టాండర్డ్ క్రియేట్ చేసేలా "హరికథ" ఉంటుంది. హాట్ స్టార్ ద్వారా ఈ సిరీస్ మీ ముందుకు వస్తుండటం హ్యాపీగా ఉంది. తప్పకుండా ప్రతి ఒక్కరికీ "హరికథ" నచ్చుతుంది. తెలుగులోనే కాదు ప్రతి భాషలోనూ ఆడియెన్స్‌కు రీచ్ అవుతుందని నమ్ముతున్నాం అన్నారు. డైరెక్టర్ మ్యాగీ మాట్లాడుతూ "హరికథ" ప్రాజెక్ట్ డిస్కషన్స్‌లో ప్రొడ్యూసర్ విశ్వప్రసాద్ నాతో చెప్పిన మాటేటంటే..నీకొక అద్భుతమైన స్క్రిప్ట్ ఇచ్చా, రాజేంద్రప్రసాద్ లాంటి గొప్ప నటుడిని ఇచ్చా, అంతే అద్భుతమైన ఔట్ పుట్ నువ్వు ఇవ్వాలి అన్నారు. బడ్జెట్ గురించి ఏ రోజూ రెస్ట్రిక్షన్స్ పెట్టలేదు. సీజీ వర్క్ ఎంతో క్వాలిటీగా చేయించారు. విశ్వప్రసాద్‌కి ఈ వేదిక మీద నుంచి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ స్క్రిప్ట్ చాలా వైవిధ్యమైనది, చాలా పెద్ద స్క్రిప్ట్. ఈ కథను వెబ్ సిరీస్‌గా పర్ఫెక్ట్‌గా చేయాలంటే దర్శకుడిగా నా ఒక్కడి వల్ల కాదు. నా యూనిట్ లోని ప్రతి ఒక్కరూ నాఅంత ప్యాషనేట్‌గా వర్క్ చేసి సక్సెస్ ఫుల్ గా మీ ముందుకు వచ్చేలా చేశారు. అలా వర్క్ చేసిన నా టీమ్ అందరికీ థ్యాంక్స్. రాజేంద్రప్రసాద్ తర్వాత నాకు బాగా నచ్చిన యాక్టర్ శ్రీరామ్ . ఆయనతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది అన్నారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ "హరికథ"లాంటి గొప్ప సిరీస్‌లో నటించే అవకాశం రావడం మాలాంటి యాక్టర్స్‌కు ఒక బ్లెస్సింగ్ లాంటిది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిజంగానే ఫ్యాక్టరీనే. ప్రాజెక్స్ వస్తూనే ఉంటాయి. వాళ్లు చేస్తున్న బిగ్ ప్రాజెక్ట్స్‌లో "హరికథ" కూడా ఒకటి. సముద్రం నుంచి ముత్యాలు దక్కించుకున్నట్లు మంచి స్క్రిప్ట్స్, ప్రాజెక్ట్స్‌ను పీపుల్ మీడియా, హాట్ స్టార్ అందుకుంటాయి. "హరికథ"లో రంగాచారి, చామంతి, ఈరమ్మ..నేను చేసిన విరాట్ క్యారెక్టర్స్ ప్రేక్షకులకు గుర్తుండిపోతాయి. "హరికథ"లో డివోషనల్, యాక్షన్, క్రైమ్, డ్రామా ప్రతి ఎలిమెంట్ లేయర్స్‌గా ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఈ స్క్రిప్ట్ కు కనెక్ట్ అవుతారు. మా టెక్నికల్ టీమ్ అందరికీ థ్యాంక్స్ అన్నారు.

# రైతు సమస్యలపై రోడ్డు ఎక్కుతున్న వైఎస్సార్సీ

## 13న అనంతపురంలో ర్యాలీ, వైఎస్ జగన్ పర్యటన లేనట్లే?

**అనంతపురం, డిసెంబర్ 9 పభాతవార్త బ్యూరో** రైతు సమస్యలపై రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు.. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో ఎక్కడికి ఎక్కడ ర్యాలీ నిర్వహించి ఆయా జిల్లా కలెక్టర్లకు రైతు సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వనున్నారు. అందులో భాగంగా వైసిపి సీనియర్ నేత అయినా అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి తనదైన శైలిలో జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాల వైసీపీ సమన్వయకర్తల సహకారంతో వైసిపి నాయకులను, కార్యకర్తలను, ముఖ్యంగా రైతులను ఎక్కువగా సమీకరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగుసార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసి సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న అనంత వెంకట్రామిరెడ్డి ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల హోదాలో యాక్టివ్ గా ఉన్నారు.



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలను, ఆయా నియోజకవర్గాల్లో ప్రజా ప్రతినిధుల తీరును ఎప్పటికప్పుడు ఎండ కడుతున్నారు. టిడిపి ప్రజా ప్రతినిధుల తీరు పలు అంశాల్లో ను ఎక్కడికక్కడ ప్రశ్నిస్తున్నాడు. మద్యం షాపుల నిర్వహణలో టిడిపి ఎమ్మెల్యేలు వ్యాపార వ్యాపారస్తులను బెదిరించి మద్యం షాపుల్లో పర్సెంటేజ్ కావాలని అడిగిన తీరును అనంత తప్పు కొట్టారు. ఇదేవిధంగా అక్రమంగా ఇసుక, మట్టి తదితర వాటి విషయంలో ఎమ్మెల్యేల జోక్యం ఎక్కువైందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీరిని కట్టడం చేయాలని గట్టిగా ప్రశ్నించారు.. అదే సమయంలో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వాటి అమలు తీరుపై పలు సందర్భాల్లో వైసీపీ జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి గట్టిగానే ప్రశ్నిస్తూ ముందుకు వెళ్తున్నారు.. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవంతో ప్రస్తుతం వైసీపీ తరపున పోరాటాలకు సిద్ధమవుతున్నారు. అనంతపురం జిల్లాలోని తాడ పత్రి, గుంతకల్లు, సింగనమల, ఉరవకొండ, కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం , అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లోని వైసీపీ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకెళ్లేందుకు ప్రయ త్నాలు చేస్తున్నారు. ఇందుకు ఆయా నియోజకవర్గ నేతలు కూడా కలిసి వచ్చి అందరూ ఐక్యంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయి అని వైసిపి కార్యకర్తల ఆశిస్తున్నారు.

### తిరుమలలో మరో సినీవివాదం

### ఆలయం ముందు రీల్స్‌పై భక్తుల ఆగ్రహం

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం హిందువుల ఆధ్యాత్మికకేంద్రం తిరుమల ఇటీవల వివాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికే పలురకాలుగా అన్యమతస్తులు, సినిమాపాటల రీల్స్ తో హల్‌చల్ చేసిన యువతీయువకులు ,షికారీలు తాజాగా ఓ సినిమాకు సంబంధించి పాటల రీల్స్ దేవుని ఆలయం ముందు చేయడంతో పెద్ద సంచలనంగా మారింది. 35చిన్నకతకాదు చిత్రంలో తిరుమలలో సీన్లు చిత్రీకరించడం, ఆలయానికి ఎదురుగా అఖిలాండం వద్ద కూర్చుని ఉన్న సీన్లు రీల్స్‌చేసినట్లు ఉండటంతో భక్తులు మండిపడుతున్నారు. తిరుమల ఘాట్‌రోడ్ల సీన్లుకూడా చిత్రంలో చూపించిన దర్శకుడిపై మండిపడుతున్నారు. కాగా పుణ్యక్షేత్రం తిరుమలలో, తిరుమల ఘాట్‌రోడ్లపై షూటింగ్‌లు చేయడం నిషేధం, ఆ చిత్రాలను కూడా తీయరాదు,. అలాంటిది ఏకంగా ఆలయం ముందు రీల్స్‌చేయడంతో విజిలెన్స్ నిద్రావస్థను వెక్కిరిస్తున్నారు.

# ఎపి క్యాబినేట్‌లోకి కొణిదెల నాగబాబు

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు కేబినెట్‌లో చోటు దక్కింది. ఆయన్ను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. జనసేనలో చురుగ్గా పనిచేస్తోన్న నాగబాబు ప్రస్తుతం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజా ఈ నిర్ణయంతో నాగబాబు త్వరలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పొత్తుల్లో భాగంగా జనసేనకు 4 మంత్రి పదవులు: రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్యను అనుసరించి 25 మంత్రి పదవులకు అవకాశం ఉంది. కానీ, ప్రస్తుత మంత్రివర్గంలో 24 మంది ఉన్నారు. ప్రస్తుతం జనసేన పార్టీ నుంచి మంత్రులుగా పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్ మాత్రమే ఉన్నారు. కానీ, కూటమి పొత్తుల్లో భాగంగా జనసేనకు 4, బీజేపీకి ఒక మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంది. భర్తీ కావాల్సిన ఆ ఒక్క స్థానం జనసేన నుంచి ఖరారు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నాగబాబును మంత్రిమండలిలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడిన 3 రాజ్యసభ స్థానాలకు బీజేపీ నుంచి ఒకరిని, టీడీపీ నుంచి ఇద్దర్ని ఎంపిక చేయాలని కూటమి అధిష్ఠానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆర్. కృష్ణయ్య పేరును బీజేపీ ఇప్పటికే ఖరారు చేయగా తాజాగా టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్ పేర్లు ఖరారయ్యాయి. ఇటీవల బీద మస్తాన్ రావు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయగా మళ్లీ ఆ స్థానాన్ని టీడీపీ ఆయనకే కేటాయించింది. మోపిదేవి వెంకటరమణ స్థానాన్ని భర్తీ చేసేందుకు సానా సతీష్‌ను టీడీపీ అభ్యర్థిగా నిలబెట్టింది.

ఈ ముగ్గురు కూటమి అభ్యర్థులు మంగళవారం

నామినేషన్ వేయ నున్నారు. సంఖ్యా బలం ఎక్కువగా ఉండటంతో ముగ్గురూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది.

# ప్రత్తిపాడు సబ్‌ప్లాన్‌లో పులి కలకలం - అప్రమత్తంగా ఉండాలంటూ అటవీశాఖ ప్రకటన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ప్రత్తిపాడు సబ్‌ప్లాన్ ప్రాంతాల్లో పులి సంచరిసు _న్నట్లు కాకినాడ జిల్లా అటవీశాఖాధికారి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీన ప్రత్తిపాడు సబ్‌ప్లాన్ బాపన్నదార గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఒక మగదూడను చంపి తిన్నట్లుగా సెల్‌ఫోన్‌లో ఫోటోలు కార్యాలయంకు చేరడంతో ఏలేశ్వరం అటవీశాఖ ఆ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలు పెట్టడంతో ఈనెల 8, 9 తేదీల్లో పరిశీలించగా ఏవిధమైన రికార్డు కాలేదని ప్రకటనలో వెల్ల_డించారు. కాని ఆ ప్రాంతంలో పాద ముద్రలను నిపుణులతో పరిశీలించగా పెద్దపులి పాద ముద్రలుగా ఇటీవల వారం రోజులుగా రాజవొమ్మంగి మండలంలోని సంచరించిన పులి వచ్చినట్లు అనుమానిసు _న్నట్లుగా ప్రకటనలో వెల్లడించారు. సబ్‌ప్లాన్ ప్రాంతాలైన దారపల్లి, కొండపల్లి, బురదకోట, బాపన్నదార, వంతాడ, లింగంపర్తి, భ ద్రవరం, సిరిపురం, పేరవరం, కొండ తిమ్మాపురం, పొదురుపాక, పాండవులపాలెం, తాడువాయి, పెదమల్లాపురం, వేలంగి, అనుమర్తి, ఆవేల్తి _, ఒంగ్రగుల గ్రామాలకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచరించే అవకాశం ఉన్నందున సమీప గ్రామ ప్రజలు అప్రమత _ ం చేసి



వారు పశువులను సమీప అడవిలోనికి పంపించవద్దని మరియు గ్రామ ప్రజలు గుంపులుగా తిరగవలెనని,

ఎవరూ కూడా ఒంటరిగా సంచరించవద్ద _ని విన్నవిసూ _ కరపత్రాలు పంపారు. అదేవిధంగా మండల తహసల్దార్లు ప్రత్తిపాడు ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించారు.

# సోనియాగాంధీ వల్లే తెలంగాణ స్వప్నం సాకారం

### ప్రతిపక్షనేత కుట్రలను తిప్పకొడుతూ దిగ్విజయంగా యేడాది పాలన

### గాంధీభవన్‌లో సోనియా జన్మదిన వేడుకల్లో పిసిసి అధ్యక్షుడు మహేష్



**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** సోనియా గాంధీ వల్లే తెలంగాణ స్వప్నం సాకారం అయిం దని టిపిసిసి చీఫ్ బండి మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మాజీ పిసిసి చీఫ్ హను మంతరావు నేతృత్వంలో జరిగాయి. మెగా రక్త దాన శిబిరం కూడా నిర్వహించారు.

79 జన్మ దిన వేడక సందర్భంగా భారీకేక్ కట్ చేశారు. ఏఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్య మంత్రి భట్టివిక్రమార్క, పొన్నం ప్రభాకర్, ఎంపి అనిల్‌యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, శివసేనారెడ్డి, మెట్టు సాయికుమార్ వికలాంగుల చైర్మన్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాల కుట్రలు తిప్పికొడుతూ దిగ్విజయంగా ఏడాది పాలన చేసుకుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పునర్వికాసంవైపు పయనిస్తుననదని ఆయన అన్నారు.

మాటకు కట్టుబడి తెంగాణతల్లి సోనియా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చినదని అన్నారు. తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉందని ఆయన అన్నారు. తెలంగాణ పాలన విజయోత్సవాలు సోనియా జన్మదిన ఉత్సవాలు ఒకేరోజు జరగడం గొప్ప అంశం అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ నాయ కులు గజ్జెల కాంతం కూడా భారీ కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు జరిపారు. మల్‌రెడ్డి రాంరెడ్డి, కల్వల సుజాత కొనగాల మహేష్ పాల్గొన్నారు.

# కొడంగల్ కోర్టుకు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

### భారీ బందోబస్తు మధ్య చర్లపల్లి జైలుకు తరలింపు

**కొడంగల్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** లగచర్ల ఘటనలో ఏ1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. పట్నం నరేందర్‌రెడ్డిని కస్టడీకి ఇవ్వా లని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా రెండు రోజుల పాటు పోలీసు కస్టడీ న్యాయమూర్తి అనుమతించిన క్రమంలో శని, ఆదివారం రెండు రోజుల పాటు వికారాబాద్ జిల్లా కేంద్రంలో పట్నం తరపు నా యయవాది సమక్షంలో పోలీసులు విచారించారు. అనంతరం సోమవారం పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య మాజీ ఎమ్మెల్యేను కొడంగల్‌కకు తరలించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పట్నంకు వైద్య పరీక్షల అనంతరం ప్రత్యేవ పోలీసు వాహనంలో కొడంగల్ కోర్టు న్యాయ స్థానంలో హాజరుపరిచారు. అనంతరం భారీ పోలీసు బందోబస్తు మధ్య చర్లపల్లి జైలుకు తరలిం చారు. ఇదిలా వుండగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తరపు న్యాయవాదులు సైతం హాజరై మాట్లాడారు. రెండు రోజుల పాటు పోలీ సులు పట్నం నరేం దర్ రెడ్డిని విచా రించగా లగచర్ల కేసులో తన ప్రమేయం లేదని, రాజకీయ కక్షతోనే మాజీ ఎమ్మెల్యేను కేసులో ఇరికించారని పోలీసుల విచారణలో ఆయన తెలిపినట్లు న్యాయవాదులు తెలిపారు.



కొడంగల్ కోర్టు ముందు పోలీసుల బందోబస్తు

లగచర్ల కేసును నాంపల్లి కోర్ట_కు బదిలీ చేయడంతో అక్కడే మాజీ ఎమ్మెల్యే బేయిల్ పిటి షన్‌పై వాదనలు వినిపి స్తామని తెలిపారు.

## ఎన్‌ఆర్‌ఐ అకౌంట్ నుంచి కోట్లాది రూపాయలు గోల్‌మాల్

**హైదరాబాద్ (పంజగుట్ట), డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఓ ఎన్నారై అకౌంట్‌లోంచి బ్యాంక్ సిబ్బంది కోట్లాది రూపాయలను తస్కరించిన సంఘటన పంజగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు..విదేశాలలో నివశించే తెలుగు వ్యక్తి ఒకరు బాగా సంపాదించి హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ రోడ్డులో గల యాక్సిస్ బ్యాంక్‌లో పెద్ద మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేశారు. దాదాపు 6 కోట్ల రూపాయల వరకు డిపాజిట్ చేయడం జరిగింది. బ్యాంక్ మేనేజర్ ఇతర సిబ్బంది పథకం ప్రకారం ఆ డబ్బును కాజేయడానికి వ్యూహం రచించి సక్సెస్ అయ్యారు.



నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

# దుర్గమ్మ ప్రచార రథానికి విశేష నీరాజనాలు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 9, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నేతృత్వంలో శ్రీ దుర్గమ్మవారి ప్రచార రథం పలు గ్రామాలకు చేరుకోగా సోమవారం ఆయా పల్లెలకు చెందిన భక్తులు విశేష ఆదరణ కనబరిచారు. శ్రీ అమ్మవారి రథానికి మంగళ హారతులు సమర్పించారు. శ్రీ అమ్మవారి రథం సాగుతుండగా భక్తులు రథం వెంబడి నడుస్తూ పలు ప్రదర్శనలు నిర్వహించారు. దోసరపాము, రాజవొమ్మంగి, రంపచోడవరం తదితర గ్రామాల్లో అమ్మవారి ప్రచారరథం సోమవారం భక్తులకు సమాచారం అందిస్తూ ముందుకు సాగింది. - నిత్యాన్నదానానికి విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రు.1,15,000లను విరాళంగా సోమవారం తిరుపతికి చెందిన ఎం సుబ్రహ్మణ్యరెడ్డి, కుసుమాంబ లు అందించారు. వైజాగ్‌కు చెందిన మరోదాత ములగడ వాణి జానకీలక్ష్మి రు.1,00,116లను విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనా నంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. - దుర్గమ్మసేవలో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ : దుర్గమ్మవారిని రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. - దుర్గమ్మకు నృత్య నీరాజనం: దుర్గమ్మకు సోమవారం మంగళగిరికి చెందిన శ్రీ ఉమామహేశ్వర కళాక్షేత్రం నాట్యాచార్యులు కందికట్టు వాసుదేవరావు నేతృత్వంలో బిందుయోషిత, హర్షిణి, సుప్రియరెడ్డి, చైత్రిక, రీతిక, హరిణి తదితర 6 మంది కళాకారులు వినాయకకౌతం, హిమగిరి తనయ, భో శంభో, అయిగిరి నందిన, కృష్ణం కలయసఖి, నవదుర్గాస్వరూపిణి, తాండవ నృత్యగణపతి, జతిస్వరం, శివతాండవం నమః, శివాయతే, అఖిలాండేశ్వరి లకు అనుగుణంగా కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి దుర్గమ్మవారి నృత్యనీరాజనాలర్పించారు. కళాకారులకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించారు.

# శివనామస్మరణతో పునీతం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్స వం కన్నుల పండువ కల్గించింది. నిత్యకళ్యాణోత్స వం జరిపించుకునే భక్తులే కాకుండా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే వారు కూడా పరవశించారు.



పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తు తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వ రాయలంలో సోమవారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు .భారత దేశంలోని శివభక్తులే కాకుండా విదేశాల నుంచికూడా భక్తుల కదలి వస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు. ఇక్కడ నిర్వహించే పంచకాల పూజలు, అభిషేకాలపై ఎంతో నమ్మకంతో శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. ఈ ఏడాది కూడా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.దాంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాట తొక్కిసలాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న ఇఓ టి.బాపిరెడ్డి సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్‌అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు.దాంతో భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకున్నారు. ఎటు చూసినా శివనామస్మరణే: సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడా వీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో వరదనీటిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. నాలుగు గంటలకే ఇఓ టి.బాపిరెడ్డి ఆలయంలో గోపూజను పర్య వేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమ తించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామి అమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయం లోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు.

ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

# చిన్న కొడుకు మనోజ్, కోడలు మౌనికపై మోహన్‌బాబు ఫిర్యాదు

### తనకు ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలని వినతి

**సరూర్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** టాలీవుడ్ సీనియర్ నటుడు, నిర్మాత, మాజీ రాజ్యసభ సభ్యుడు మంచు మోహన్‌బాబు తన చిన్న కుమారుడు మంచు మనోజ్, కోడలు మౌనికలపై రాచకొండ పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన తన లెటర్ హెడ్‌పై రెండు పేజీల ఫిర్యాదు లేఖను కమీషనర్ సుధీర్‌బాబుకు పంపారు. తన కొడుకు, కోడలుతో పాటు సంఘ విద్రోహ శక్తులైన వారి మనుష్యుల నుండి తనకు ప్రాణహాని ఉందనీ మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో కోరారు. ఈ లేఖ ప్రతులను పహాడీషరీఫ్ ఎస్‌హెచ్‌ఓ, పహాడీషరీఫ్ ఎసిపి, మహేశ్వరం డిసిపిలకు సైతం మోహన్‌బాబు పంపారు. తన చిన్న కుమారుడైన మనోజ్ నాలుగు నెలల క్రితం నా ఇంటిని విడిచి మళ్ళీ తిరిగి వచ్చాడనీ అయితే తనే కొంత మంది సంఘ విద్రోహ వ్యక్తులతో కలిసి తన ఇంటి వద్ద అలజడి సృష్టించి తర్వాత తన భార్య మౌనికతో కలిసి వెళ్ళాడని మోహన్‌బాబు లేఖలో పేర్కొన్నారు. మనోజ్, మౌనిక సూచనల మేరకు కొంత మంది వ్యక్తులు మాదాపూర్‌లోని తన కార్యాలయంలోకి బలవంతంగా ప్రవేశించి సిబ్బందిని బెదిరించారని తెలిపారు. అంతే కాకుండా తన నివాసాన్ని ఆక్రమించడానికి పని చేస్తున్న ఉద్యోగులను సైతం బెదిరిస్తూనే ఉన్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. వీరందరి వల్ల తనకు తన ఇంట్లో ఉన్న వారికి ఆందోళన, ప్రాణహాని ఉందన్నారు.

# హెచ్‌ఎల్‌సి కాలువకు గండి, వృథాగా పోతున్న నీరు, రైతుల ఆందోళన


**పుట్లూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త** మండలంలోని చింతకుంట గ్రామ సమీపంలోని 15వ కిలోమీటర్ వద్ద హెచ్‌ఎల్‌సి కాలువకు గండి పడడంతో నీరంతా వృథాగా పోతోంది. సుబ్బరాయసాగర్ నుండి పుట్లూరు, కోమటికుంట్ల, గురుచింతలపల్లి చెరువులు నింపడానికి ఈ నెల 3న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేతుల మీదుగా నీటిని విడుదల చేయడం జరిగింది. కాగా నీటి సరఫరా సజావుగా జరుగుతుందని రైతులు సంతోషంగా వున్న సమయంలో కాలువకు ఒక్కసారిగా గండి పడడంతో రైతుల ఆవేదన వర్ణణాతీతం. గత రెండు నెలల నుండి ఎంతో కష్టపడి చెరువులకు నీరు నింపితే తాగునీటి కొరత వుండదని భావిస్తే ఈ దుర్ఘటన చోటు చేసుకోవడంతో వారి బాధలు చెప్పలేనివి. నీరు అంతా వంకలపాలు కావడం చూసి కష్టపడిన దానికి ఫలితం లేకుండా పోయిందని పలు వురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రైతులు, హెచ్‌ఎల్‌సి అధికారులు శ్రీనివాసులు, నాగేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. తక్షణమే సుబ్బరాయసాగర్ గేట్లు దించివేశారు. రెండు రోజుల లోపు బ్రిడ్జి మరమ్మతులు చేయించి తిరిగి నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.



# తెలంగాణ తల్లి విగ్రహాన్ని గ్రామగ్రామాన ప్రతిష్టించాలి

### శాసనసభలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. సోమవారం సచివాలయంలో తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టపై మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడం చారిత్రక ఘట్టమన్నారు. అంతకు ముందు శాసన సభలో ఇదే అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన మాటలను ఊటంకిస్తూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని గ్రామగ్రామాన ప్రతిష్టించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ విగ్రహాలను ప్రతి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లలో, పోలీస్ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని



అభిప్రాయపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. కోట్లాది ప్రజల తెలంగాణ రాష్ట్ర సాధన కలను నెరవేర్చింది సోనియా గాంధీయేనని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును కూడా రాజకీయం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉం చుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**సాంభల్పూర్-ఈరోడ్-సాంభల్పూర్**

సాంభల్పూర్ నుంచి ఈరోడ్ వెళ్లే నంబర్ 08311 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11నుంచి 2025మార్చి 5వరకు ప్రతి బుధవారం ఉదయం 11-35గంటలకు సాంభల్పూర్ నుంచి బయలుదేరి గురువారం రాత్రి 8.30గంటలకు ఈరోడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈరోడ్ నుంచి సాంభల్పూర్ వెళ్లే నెంబర్ 08312ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి 2025మార్చి 7వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 2-45గంటలకు ఈరోడ్ నుంచి బయలుదేరి శనివారం రాత్రి 11-45 గంటలకు సాంభల్పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలలోని అన్ని ప్రధాన స్టేషన్లతో పాటు రాష్ట్రంలోని పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, భీమావరం, కైకూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు స్టేషన్లలో నిలుస్తాయి.

**సికిందరాబాద్-విశాఖ-సికిందరాబాద్ ప్రత్యేక రైళ్లు**

ఈ నెల 15,22,29వ తేదీల్లో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 07097 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆదివారాల్లో సాయంత్రం 4-35గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 6-30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07098 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,16,23,30వ తేదీల్లో సోమవారాల్లో సాయంత్రం 7-50గంటలకు విశాఖపట్నం నుంచి బయ లుదేరి మంగళ వారం ఉదయం 11-15గంటలకు సికింద్రాబాద్ చేరు కుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, సత్తెన పల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజ మండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో నిలుస్తాయి. భువనేశ్వర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 02811ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 2025ఫిబ్రవరి 22వరకు ప్రతి శనివారం సాయంత్రం 7-15గంటలకు భువనేశ్వర్ నుంచి బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 12-15 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02812ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 2025 ఫిబ్రవరి 24వరకు ప్రతి సోమవారం తెల్లవారుజామున 4-30గంటలకు యశ్వంతపూర్ నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 12-15గంటలకు భువనేశ్వర్ చేరు కుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో ఖుర్దారోడ్, బరంపురం, పలస, శ్రీకాకుళం, విజయ నగరం, కొత్తవలస, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్, ధర్మవరం, సత్యసాయి, ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-చెన్నై-విశాఖ ప్రత్యేక రైళ్లు**

విశాఖపట్నం నుంచి చెన్నై ఎగ్మోర్ వెళ్లే నెంబర్ 08557 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ 2025మార్చి 1 వరకు ప్రతి శనివారం సాయంత్రం 7గంటలకు విశాఖ నుంచి బయలుదేరి ఆదివారాల్లో ఉదయం 8-45గంటలకు ఎగ్మోర్ చేరుకుంటుంది.



## డేవిడ్ వార్నర్ నుంచి డీకాక్ వరకూ

# వీడ్కోలు

## అంతర్జాతీయ మ్యాచ్‌లకు రిటైర్‌మెంట్

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ నుంచి పలువురు క్రికెటర్లు రిటైర్‌మెంట్ ప్రకటించారు. అంతర్జాతీయ క్రికెట్ లో తమదైన ముద్ర వేసిన ఆటగాళ్లు కన్నీళ్లతో మైదానాన్ని వీడారు. డేవిడ్ వార్నర్ నుంచి మ్యాథ్యూ వేడ్ వరకూ ఎందరో 2024లో క్రికెట్ కు గుడ్ బై చెప్పేశారు. ఆ విదేశీ ఆటగాళ్లలో డేవిడ్ వార్నర్ అన్ని ఫార్మట్ల అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. స్వదేశంలో పాకిస్తాన్‌తో తన చివరి టెస్ట్ సిరీస్ అని చెప్పిన వార్నర్, ఆ సిరీస్ ముగిశాక రిటైరైపోయాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో వార్నర్ పాకిస్తాన్‌తో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. వార్నర్ తన చివరి వన్డే 19 నవంబర్, 2023న భారత్‌పై ఆడాడు. వార్నర్ తన కెరీర్‌లో 112 టెస్టు మ్యాచ్‌లు ఆడి 8786 పరుగులు చేశాడు. వన్డేల్లో 161 మ్యాచ్‌లు ఆడి 6932 పరుగులు చేశాడు. వార్నర్ మొత్తం 48 సెంచరీలు చేశాడు. అలాగే దక్షిణాఫ్రికా వికెట్ కీపర్, దిగ్గజ బ్యాటర్ క్వింటన్ డి కాక్ కూడా వన్డేలకు వీడ్కోలు పలికాడు. ఇక న్యూజిలాండ్ లెఫ్ట్ ఆర్మ్ సీమర్ నీల్ వాగ్నర్ కూడా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. వాగ్నర్ 2012 నుంచి 2024 వరకు న్యూజిలాండ్ తరపున 64 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 260 వికెట్లు తీశాడు. అతను ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021 ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన న్యూజిలాండ్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. కాగా దక్షిణాఫ్రికాకు చెందిన మరో ఆటగాడు ఓపెనర్ డీన్ ఎల్గర్ కూడా తన కెరీర్ కు వీడ్కోలు పలికాడు. దక్షిణాఫ్రికా తరపున 86 టెస్టులు, 8 వన్డేలు ఆడిన డీన్ ఎల్గర్ భారత్‌పై చివరి మ్యాచ్ ఆడాడు. డీన్ ఎల్గర్ 86 మ్యాచ్‌ల టెస్ట్ కెరీర్‌లో 14 సెంచరీలు, 23 అర్ధ సెంచరీలు చేశాడు. 37.92 సగటుతో 5347 పరుగులు చేశాడు. ఎల్గర్ 18 టెస్ట్ మ్యాచ్‌లలో దక్షిణాఫ్రికాకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. కాగా దక్షిణాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ కూడా టెస్టులకు వీడ్కోలు పలికాడు. వన్డే, టీ 20లపై ఎక్కువ దృష్టి పెట్టేందుకు టెస్టులకు క్లాసెన్ వీడ్కోలు పలికాడు. అక్టోబరు 2019లో భారత్‌పై టెస్టుల్లో అరంగేట్రం చేసిన క్లాసెన్, మూడు మ్యాచులు ఆడాడు. టెస్టుల్లో 108 పరుగులు చేశాడు. అంతేకాకుండా టీ 20 ప్రపంచకప్ 2024 జట్టులో చోటు దక్కకపోవడంతో న్యూజిలాండ్ ఓపెనర్ కోలిన్ మున్రో అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు.

మున్రో కివీస్ తరపున 65 టీ 20 మ్యాచులు ఆడాడు. ఇంగ్లాండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ కూడా అంతర్జాతీయ క్రికెట్ లో అన్ని ఫార్మట్లకు గుడ్ బై చెప్పేశాడు. మేలో అండర్సన్ రిటైర్మెంట్ ప్రకటించాడు మరియు అతని చివరి టెస్ట్ మ్యాచ్ జూలై 2024లో ఇంగ్లాండ్‌కి వచ్చింది. 2009లో చివరి T20 మ్యాచ్, 2015లో చివరి వన్డే ఆడిన అండర్సన్, టెస్టు కెరీర్ ను 2024లో ముగించాడు.



## ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మినీ ఆక్షన్‌లో భారీ పోటీ..

**ఢిల్లీ:** బెంగళూరులో ఈనెల 15న జరిగే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుపిఎల్) మినీవేలంలో 120మంది ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వీరిలో 91 మంది భారతీయులు, 29 మంది విదేశీ ప్లేయర్లతో పాటూ మూడు అసోసియేట్ నేషన్లకు చెందిన క్రీడాకారిణులు ఉన్నారు. ఐదు ఫ్రాంచైజీలు 19 స్లాట్‌లను నింపే క్రమంలో పెద్ద వ్యూహాలతో వేలంలో పాల్గొననున్నాయి. వేలానికి ముందుగా గుజరాత్ జెయింట్స్ వద్ద భారీగా రూ.4.4కోట్ల పర్సుతో సిద్ధంగాఉంది. వీరికి మినీవేలంద్వారా నలుగురు ప్లేయర్లు, అందులో ఇద్దరు విదేశీయులు కావాలి. యూపీవారియర్స్ 3స్లాట్‌లను భర్తీ చేయాల్సి ఉండగా, ముంబై ఇండియన్స్,రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు స్లాట్‌ల కోసం పోటీ పడతాయి.అయితే మరోవిదేశీ క్రీడాకారిణిని తీసుకోవడానికి ఎటువంటిస్లాట్‌లులేవు. వేలంలో ప్రధాన ఆకర్షణగా భారత క్రీడాకారిణి స్నేహ్ రాణా నిలిచారు, ఆమె బేస్ ప్రైస్ రూ.30 లక్షలు. అలాగే వెస్టిండీస్ క్రీడాకారిణి డియాంద్రా డాటిన్ కూడారూ.50 లక్షలబేస్ ప్రైస్‌తోఅందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. డాటిన్ మొదటి ఎడిషన్‌లో గుజరాత్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహించకపోవడంతో రెండవ సీజన్‌లో అమ్ముడుపోలేకపోయారు. ఇంగ్లాండ్ కెప్టెన్ హీథర్ నైట్ కూడా రూ.50 లక్షల బేస్ ప్రైస్‌తో వేలం మొదటి సెట్లోఉన్నారు.గతవేలాల్లో వైదొలగిన నైట్, ఈసారిపెద్ద మొత్తానికి కొనుగోలు కావడంపై ఆసక్తి నెలకొంది. అయితే, ఇంగ్లండ్ బౌలర్ ఇస్సీ వాంగ్, న్యూజిలాండ్ ప్లేయర్ లేహ్ తహుహు లాంటి కీలక ప్లేయర్లు జాబితాలో చోటు దక్కించుకోలేకపోయారు. వాంగ్‌ను మూడవ సీజన్‌కు ముందు ఆమె ప్రాతినిధ్యం వహించిన ఫ్రాంచైజీ విడుదల చేసింది. ఈ మినీ వేలం జట్లకు కీలకమైన మార్పులను తీసుకురావడమే కాకుండా, జూశిలిలో కొత్త వ్యూహాలకు తెరతీస్తుందని భావిస్తున్నారు.

## తనీషా, అశ్వినికి డబుల్స్ టైటిల్

### పురుషుల సింగిల్స్ విజేతగా సతీశ్

### మహిళల సింగిల్స్ రన్నరప్‌గా అన్మోల్



**ఢిల్లీ:** సొంతగడ్డపైజరిగిన గువాహటి మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-100 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ చివరి రోజు భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. గువాహటిలో జరిగిన టోర్నమెంట్ లోని మూడు విభాగాల్లో భారత ప్లేయర్లు ఫైనల్ చేరుకోగా, రెండు విభాగాల్లో టైటిల్స్ లభించాయి. మహిళల డబుల్స్‌లో భారత్ ద్వయం అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో టైటిల్ దక్కించుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో సతీశ్ కరుణాకరన్ విజేతగా అవతరించాడు. అలాగే మహిళల సింగిల్స్ ఫైనల్లో భారత రైజింగ్ స్టార్ అన్మోల్ ఖరబ్ తీవ్రంగా పోరాడినా చివరకు రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది. పురుషుల సింగిల్స్ తుదిపోరులో సతీశ్ 21-17, 21-14తో చైనీస్ క్వాలిఫయర్ జువన్ చెన్పై అలవోకగా గెలిచాడు. 44 నిమిషాల్లోనే ప్రత్యర్థి ఆట కట్టించి విజేతగా నిలిచాడు. సతీష్‌కు 7500 డాలర్ల (రూపాయల్లో 6 లక్షల 35 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 5500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

అలాగే మహిళల డబుల్స్ టైటిల్ పోరులో ప్రపంచ 16వ ర్యాంక్ జోడీ అశ్విని పొన్నప్ప-తనీషా ద్వయం 21-18, 21-12తో చైనాకు చెందిన లి హువా జౌ-వాంగ్ జి మెంగ్ జంటను కంగుతినిపించింది. తొలి గేమ్‌లో చైనా జోడీ నుంచి కాస్త పోటీ ఎదురైనప్పటికీ, రెండో గేమ్ ప్రత్యర్థులకు ఏ మాత్రం అవకాశమివ్వకుండా అశ్విని-తనీషా 43 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించారు. దీంతో అశ్విని-తనీషా జోడీకి 7900 డాలర్ల (రూపాయల్లో 6 లక్షల 68 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 5500 ర్యాంకింగ్ పాయింట్లు దక్కాయి. మరోపక్క మహిళల సింగిల్స్ ఫైనల్లో అన్మోల్ 21-14, 13-21, 19-21తో చైనాకు చెందిన కాయ్ ఎన్ యన్‌చేతిలో ఓడింది.

తొలి గేమును అవలీలగా గెలుచుకున్న భారత షట్లర్లుకు రెండో గేమ్ నుంచి సవాల్ ఎదురైంది. చైనా క్రీడా కారిణి పుంజుకొని రెండో గేమ్ గెలిచి మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణాయక మూడో గేమ్ హోరాహోరీగా జరిగింది. ఇద్దరు ప్రతీ పాయింట్ కోసం ధీటుగా పోరాడారు. అయితే కీలక దశలో చైనీస్ ప్లేయర్ పాయింట్లు నెగ్గి విన్నర్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రన్నరప్ అన్మోలుకు 3800 డాలర్ల (రూపాయల్లో 3 లక్షల 21 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 4680 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.



## టెస్టు సిరీస్ దక్షిణాఫ్రికా కైవసం

### 2-0 తేడాతో శ్రీలంక ఓటమి

**ఢిల్లీ:** శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో సౌతాఫ్రికా 109 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో కైవసం చేసుకుంది. గెబెర్హా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 5 వికెట్లు నష్టానికి 205 వద్ద ఐదో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక, ఓవర్‌నైట్ స్కోరుకు మరో 33 పరుగులు మాత్రమే జోడించి మిగతా ఐదు వికెట్లు కోల్పోయింది. ఛేదనలో శ్రీలంక 238 పరుగులకే చాప చుట్టేసింది. కేశవ్ మహారాజ్ ఐదు వికెట్లు తీసి లంక పతనాన్ని శాశించాడు. రబాడ 2 వికెట్లు, డేన్ పీటర్సన్ 2 వికెట్లు, జన్సెన్ ఓ వికెట్ పడగొట్టారు. లంక సెకెండ ఇన్నింగ్స్‌లో ధనంజయ డిసిల్వ 50 పరుగులు చేసి ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు. కుసాల్ మెండిస్ 46 పరుగులు, కమిందు మెండిస్ 35 పరుగులు, ఏంజెలో మాథ్యూస్ 32 పరుగుతో ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అంతకుముందు దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 317 పరుగులకు ఆలౌటైంది. ప్రభాత్ జయసూర్య 5 వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను దెబ్బకొట్టాడు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో మార్క్రమ్ 55 పరుగులు, బవుమా 66) పరుగులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. దీనికి ముందు శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 328 పరుగులు చేసింది. 89 పరుగులు చేసిన పథుమ్ నిస్సంక టాప్ స్కోరర్‌గా నిలిచాడు. డేన్ పీటర్సన్ 5 వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్లో 358 పరుగులు చేసింది. ర్యాన్ రికెల్టన్ 101 పరుగులు, కైల్ వెర్రిన్ 105 పరుగులు చేసి నాటౌట్ సెంచరీలతో కదం తొక్కారు. లంక బౌలర్లలో లహీరు కుమార అత్యధికంగా 4 వికెట్లు తీశాడు. కాగా, రెండు మ్యాచ్ల ఈ టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా తొలి టెస్టులోనూ గెలుపొందిన విషయం తెలిసిందే.



## వన్డే సిరీస్ ఆస్ట్రేలియాదే

### చిత్తుగా ఓడిన భారత్ మహిళా జట్టు

ఢిల్లీ: భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే ఆసీస్ 2-0తో గెలుచుకుంది. బ్రిస్బేన్‌లోని అలెన్ బోర్డర్ ఫీల్డ్ వేదికగా జరిగిన రెండో వన్డేలో భారత్ 122 పరుగుల తేడాతో చిత్తైంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 371 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆ జట్టు యువ ఓపెనర్ జార్జియా వోల్ (87 బంతుల్లో 101, 12 ఫోర్లు), సీనియర్ ఆల్‌రౌండర్ ఎల్లీస్ పెర్రీ (75 బంతుల్లో 105, 7 ఫోర్లు, 6 సిక్సర్లు)కి తోడు ఫోబె లిచ్‌ఫీల్డ్ (60), వికెట్ కీపర్ బ్యాటర్ బెత్ మూనీ (56) భారత బౌలర్లను ఆటాడుకున్నారు. ఆస్ట్రేలియా టాపార్డర్ బ్యాటర్లు భారీ భాగస్వామ్యాలను నెలకొల్పి మ్యాచ్‌ను లాగేసుకున్నారు. అనంతరం ఛేదనలో భారత అమ్మాయిలు 44.5 ఓవర్లలో 249 పరుగులకే ఆలౌట్ అయ్యారు. రిచా ఘోష్ (54), మిన్ను మణి (46), జెమీమా (43) ఫర్వాలేదనిపించారు. స్మృతి మంధాన (9) మరోసారి నిరాశపరిచింది. ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో వన్డే పెర్త్ వేదికగా బుధవారం జరగనుంది.



## మొబైల్ ముట్టుకుంటే ముప్పే..


**ముంబై, డిసెంబరు 9:** ప్రపంచంలోనే అత్యధికంగా మొబైల్ మాల్వేర్ దాడులు జరుగుతున్న దేశాల్లో భారత్ మొదటి స్థానంలో ఉంది. ఈ విషయంలో అమెరికా, కెనడాలను కూడా దాటిపోయింది. జీస్కెలర్ థ్రెట్ ల్యాబ్ రూపొందించినమొబైల్, ఐవోటీ, ఓటీ థ్రెట్ నివేదికలో ఈ విషయం వెల్లడైంది. 2023 జూన్ నుండి 2024 మే వరకు 2000కోట్ల పైచిలుకు మాల్వేర్ ముప్పు సంబంధిత మొబైల్ లావాదేవీలు, ఇతరత్రా సైబర్ ముప్పుల ఆవిష్కరణను కను గొన్న మీదట ఈ రిపోర్ట్ రూపొందించబడింది. అంతర్జాతీయంగా మొబైల్ మాల్వేర్ దాడుల విషయంలో భారత్ టాప్ టార్గెట్‌గా మారింది. మూడో స్థానంలో ఉన్న భారత్ ఈసారి మొదటి స్థానానికి చేరింది. ఇలాంటి మొత్తం అటాక్స్‌లో 28 శాతం దాడులు భారత్ లక్ష్యంగా జరుగుతున్నాయి. అమెరికా (27.3 శాతం), కెనడా (15.9 శాతం) ఆ తర్వాత స్థానాల్లోఉన్నాయి. డిజిటల్ పరివర్తన వేగవంతమవు తుండటం, సైబర్ ముప్పులు పెరుగు తుండటం వంటి పరిస్థితుల నేప థ్యంలో భారత సంస్థలు మరింత పటిష్టమైన భద్రతాచర్యలు తీసుకోవా ల్సిన అవసరంఉందని నివేదించింది.




గూగుల్ ప్లే స్టోర్ లో 200పైచిలుకు హానికారక యాప్‌ను గుర్తించినట్లు, ఐవోటీ మాల్వేర్ లావాదేవీలు వార్షికంగా 45 శాతం పెరిగి నట్లు నమోదు. ఇది సైబర్‌దాడుల ముప్పు తీవ్రతను గుర్తించిందని వివరించింది. అత్యధికంగా సైబర్ దాడులకు కొనసాగుతున్నప్పటికీ, మాల్వేర్ ఆరిజన్ పాయింట్ (ప్రారంభ స్థానం) విషయంలో మాత్రం భారత్ తన ర్యాంకు మెరుగుపర్చుకుంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అయిదో స్థానం నుంచి ఏడోస్థానానికిచేరింది. బైల్ అటాక్స్లో సగభాగం ట్రోజన్ల రూపంలో (హానికర మైన సాఫ్ట్వేర్ను డౌన్లోడ్ చేసుకోవడం, రన్ చేసేలా ప్రేరేపించే మోసపూరిత మాల్ వేర్) ఉన్నాయి. ఆర్థికరంగంలో ఇలాంటి ఉదంతాలు జరుగు తున్నాయి. బ్యాంకింగ్ మాల్వేర్ దాడులు 29పెరగ డం, మొబైల్ స్పైవేర్ దాడులు ఏకంగా 111ఎగిశాయి. ఆర్థికంగా మోసగించే లక్ష్యంతోచేసే మాల్వేర్‌దాడులు, మల్టీ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్లాంటి (ఎంఎస్‌ఏ) వివిధ అంచెల భద్రతావలయాలను ఛేదించేవిధంగాఉన్నాయి. వివిధ ఆర్థిక సంస్థలు, సోషల్ మీడియా సైట్లు, క్రిప్టో వాలెట్లకు సంబంధించి ఫేక్ లాగిన్ పేజీలు సృష్టించి సైబర్ నేరగాళ్లు ఫిషింగ్ దాడులకు పాల్పడుతున్నారు. బ్యాంకు, ఐసీఐసీ బ్యాంకు, యాక్సిస్ వంటి దిగ్గజ భారతీయ బ్యాంకుల మొబైల్ కస్టమర్లను ఎక్కువగా టార్గెట్ చేస్తున్నారు.

## పిఎల్ఐ స్కీమ్ సూపర్ సక్సెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తిఅనుసంధాన ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం దేశంలో ఉద్యోగకల్పనలో నయా రికార్డును సృష్టించింది. జూన్ 2024 వరకు మొత్తం 5.84 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. వచ్చే ఐదేళ్లలో లేదా అంతటా సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్న మొత్తం 16.2 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాల్లో 36 శాతంగా ఉంది. ఇటీవల ఓ ఆర్‌టీఐ అప్లికేషన్‌కు సమాధానంగా వివిధ మంత్రిత్వ శాఖల నుంచి ఇంచుమించు 14 రంగాల్లో ఉద్యోగాల కల్పనలో పీఎల్ఐ కీలకపాత్ర పోషించింది. మొబైల్ ఫోన్లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాల్లో పీఎల్ఐ స్కీమ్ ద్వారా యువత భారీగా ఉద్యోగాలు పొందారు. ఈ మూడు రంగాల్లో సృష్టించిన మొత్తం ఉద్యోగాలలో 75 శాతానికిపైగా ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2026-27నాటికి 2.5లక్షల ఉద్యోగాలను సృష్టించేందుకు ఉద్దేశించిన ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించిన పీఎల్ఐ పథకం జూన్ 2024 నాటికి ఇప్పటికే 2.45లక్షల ఉద్యోగాలను సృష్టించింది. పీఎల్ఐ స్కీమ్ ఏప్రిల్ 2020లో ప్రకటించారు. దేశీయ తయారీని పెంచడంతో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా భారతప్రభుత్వ ఈ స్కీమ్‌ను లాంచ్ చేసింది. పీఎల్ఐ స్కీమ్ నిర్దిష్ట ఉత్పత్తి, పెట్టుబడి లక్ష్యాలను చేరుకునే అర్హత కలిగిన కంపెనీల కు ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఈ ప్రోత్సాహం సాధారణంగా పెరుగుతున్న అమ్మకాలలో 46శాతంగా ఉంటుంది. ఈస్కీమ్ ప్రారంభంలో ఎలక్ట్రానిక్స్ రంగం కోసం ప్రారంభించారు. క్రమేపి ఫార్మా స్యూటికల్స్, టెక్స్‌టైల్స్, ఆటోమోటివ్, పునరుత్పాదక శక్తితో సహా బహుళ పరిశ్రమలను కవర్ చేస్తుంది. ఈ పథకం పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఎగుమతులను మెరుగుపరచడం, ఉపాధిని సృష్టించడం, ప్రపంచ తయారీ కేంద్రంగా మారాలనే భారతదేశ లక్ష్యానికి అనుగుణంగా రూపొందించారు.




## మైలేజ్ ఇచ్చే కార్లు ఇవే..

**ముంబై, డిసెంబరు 9:** ఇండియాలో హై క్లాస్, లగ్జరీ, ఫైవ్ స్టార్ సేఫ్టీ ఉన్న వాహనాలకు రోజురోజుకు డిమాండ్ పెరుగుతుంది. మిడిల్ క్లాస్ మైలేజ్ కార్లకు కూడా అంతకుమించి సేల్స్ కనిపిస్తున్నాయి. ఫ్యామిలీతో బయటకు వెళ్లాలన్న, సొంత ఊర్లకు ప్రయాణం చేయాలన్న ఖచ్చితంగా ఓ కారు ఉండాలని ప్రతి కుటుంబం కోరుకుంటుంది. ఇందుకు బడ్జెట్‌లో కారు దొరకడంతో పాటు, అది ఇచ్చే మైలేజ్ కూడా కచ్చితంగా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఇప్పుడు ఇండియాలో మిడిల్ క్లాస్‌కి మోస్ట్ లైక్డ్ వెహికల్స్ గా ఏడు మోడల్స్ కనిపిస్తున్నాయి. ఇవి బడ్జెట్ ఫ్రెండ్లీ తో పాటు, మంచి మైలేజ్‌ని కూడా ఇస్తుండడంతో సేల్స్ కూడా అదే రేంజ్‌లో ఉన్నాయి. ఇండియన్ మార్కెట్లో మారుతి కార్ల కున్న డిమాండ్ అంతా ఇంతా కాదు. మారుతి సక్సెస్ మైలేజ్ మాత్రమే. అందులో చాలా మంది ఇష్టంగా కొంటున్న వెహికల్ స్విఫ్ట్ ఎల్ఎక్స్ఐ ఇది బేసిక్ వర్షన్ అయినా సాధారణ కుటుంబానికి సరిపడా ఫీచర్స్ ఉంటాయి. ఇక మైలేజ్ విజయానికి వస్తే హైవేలో 25 కిలోమీటర్లు ఇస్తుంది. ఇక షిఫ్ట్ డిజైర్ కూడా ఇంకా బడ్జెట్ పెట్టుకుంటే మిడిల్ క్లాస్ కు లగ్జరీ సెడాన్ కార్ దొరికినట్లే ఈ రెండు కార్లు కూడా 10 లక్షలలోపే అందుబాటులో ఉన్నాయి. టాటాలో అన్నిటికంటే చిన్న కారు టియాగో. ఇది బేసిక్ మోడల్ ఆరు లక్షల నుంచి టాప్ ఎండ్ పది లక్షలలోపే దొరుకుతుంది. ఇక మైలేజ్ విషయానికొస్తే 20 కిలోమీటర్ల పైనే.. ఇక సేఫ్టీ విషయంలో టాటా ఫైవ్ స్టార్ రేటింగ్.ఇక మూడో ప్లేస్‌లో మారుతి బెలెనో: ఇది కూడా 8 లక్షల్లో బేసిక్ మోడల్. 1200 సీసీతో 2 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. అయితే మిగతా కార్ల కంటే ఇందులో 88 బీహెచ్పీ తో కూడిన పికప్, 113 టార్క్ పవర్ కొంత బెటర్.ఆల్టో: ఇదే మారుతి కంపెనీకి చెందిన ఇండియన్ మిడిల్ క్లాస్ మోస్ట్ ఫేవరెట్ కార్ ఆల్టో. అతి తక్కువ బడ్జెట్లో ఐదు లక్షలకే ఈ కారు. పెట్రోల్‌తో పాటు సిఎన్జి ఆప్షన్ కూడా ఉంది. 1000 సీసీ ఇంజన్ తో 25 కిలోమీటర్లు. సిఎన్జీ మోడల్ అయితే 34 కిలోమీటర్ల మైలేజ్. రెనాల్ట్ క్విడ్: ఇక మరో చిన్న కారు రెనాల్ట్ క్విడ్. ఇది కూడా ఆరు లక్షల నుంచి బేసిక్ మోడల్ మొదలవుతుంది. రెనాల్ట్ కంపెనీ కూడా ఈ కారుపై 22 కిలోమీటర్ల మైలేజ్ ప్లాన్ చేస్తున్నారు. కస్టమర్ రివ్యూల ప్రకారం, చూస్తే 20 కిలోమీటర్లు మైలేజ్ ఇస్తున్నట్లుగా తెలుస్తుంది. టాటా పంచ్: ఇది మార్కెట్లోకి రిలీజ్ అయి నిజంగానే పోటీదారులకు పంచ్ ఇచ్చింది. కంపాక్ట్యు మోడల్‌లో రిలీజ్ అయిన ఈ కార్ 1200సిసి. అన్ని ఫీచర్స్‌తో 10 లక్షలు ఈ కారును కొనవచ్చు. ఫైవ్ స్టార్ రేటింగ్ ఉన్న పంచ్ 18 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. హుండాయ్: త్వరలో మార్కెట్లోకి రిలీజ్ కాబోతున్న హుండాయ్ కాస్పర్ కూడా మైలేజీలో నేను పోటీలో ఉంటానంటూ దూసుకొస్తుంది. ఇండియన్ మిడిల్ క్లాస్ బడ్జెట్ను దృష్టిలో పెట్టుకొని 1000సీసీలో హుండాయ్ ఈకంపెనీని తయారుచేసింది. 21కిలోమీటర్లు ఇస్తుందని ఇప్పటికే హుండాయ్ ప్రకటించింది. వచ్చే నెలలో ఈ కారు మార్కెట్లోకి రిలీజ్ కానుంది.



## యుపిఐ పేమెంట్లలో జాగ్రత్తలు మస్ట్!

**ముంబై, డిసెంబరు 9:** యూపీఐ ద్వారా చిల్లర ఇబ్బందులు లేకుండా సురక్షితంగా డబ్బులను పంపుకోవచ్చు. అయితే ఇదే సమయంలో యూపీఐ లావాదేవీలలో మోసాలు కూడా పెరిగిపోయాయి. వాటి నుంచి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 2016లో యూపీఐ లావాదేవీలు మొదలయ్యాయి. ప్రారంభంలో నామమాత్రంగానే ఉన్నా, ఆ తర్వాత కాలంలో విపరీతంగా పెరిగాయి. కాలక్రమేణా పెరుగుతూ 202425 నాటికి 34.5 శాతానికి పెరిగి, 90.7లక్షల నుంచి 1.22 లక్షల కోట్లకు చేరుకున్నాయి. యూపీఐ ద్వారా లావాదేవీలు చాలా సులభంగా చేసే వీలు ఉండడంతో ఎక్కువ మంది వినియోగిస్తున్నారు. ఇదే సమయంలో 2024 మొదటి అర్ధభాగంలో రూ.485 కోట్ల విలువైన 6.32 లక్షల యూపీఐ చెల్లింపు మోసాల కేసులు నమోదయ్యాయి. దాని ముందు ఏడాది 13.42 లక్షల కేసులు వెలుగులోకి వచ్చాయి. పెరుగుతున్న మోసాలను అదుపు చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పలు రకాల భద్రతా చర్యలు చేపడుతోంది. అయినా వీటిని పూర్తిస్థాయిలో నియంత్రించాలంటే ప్రజలకు అవగాహన పెంచుకోవాలి. డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకోవాలి. ముఖ్యంగా యూపీఐ విధానంలో డబ్బులను స్వీకరించడానికి మీరు ఎలాంటి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయనవసరం లేదు. యూపీఐ పిన్ కూడా నమోదు చేయకూడదు. డబ్బులు పంపించే వ్యక్తికి మీ ఫోన్ నంబర్ పంపిస్తే సరిపోతుంది. యూపీఐ లావాదేవీలు చేసేటప్పుడు సురక్షితమైన నెట్‌వర్క్‌ను ఉపయోగించండి. పేమెంట్లు చేయడం, బ్యాంక్ యాప్‌లను యాక్సెస్ చేసేటప్పుడు పబ్లిక్ వైఫై వాడకపోవడమే మంచిది. తద్వారా మన డేటా చోరీ కాకుండా జాగ్రత్త పడవచ్చు. విశ్వసనీయ యాప్‌లను మాత్రమే డౌన్‌లోడ్ చేయాలి. ప్రైవేటు యాప్ ప్రామాణికతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి. మీ ఫోన్‌కు వచ్చిన, ఆన్‌లైన్‌లో కనిపించిన అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకపోవడమే మంచిది. బ్యాంకు లేదా పేమెంట్ సర్వీస్‌ప్రొవైడర్‌కు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లోని ఫోన్‌నంబర్‌ను మాత్ర మే సంప్రదించండి. ఆర్థిక లావాదేవీ చేసేముందు గ్రహీత వివరాలను క్షుణ్ణంగా పరిశీలించండి. మీ ఫోన్‌కు వచ్చే యూపీఐ లింకులపై జాగ్రత్తగా ఉండాలి. కొన్ని మోస పూరిత లింకులు అచ్చం నిజమైనవిగానే ఉంటాయి. వాటి ద్వారా చెల్లింపులు జరిపితే నష్టపోతాం.



# వాణిజ్యం

## జాయింట్ అకౌంట్‌తో ప్రయోజనాలెన్నో..

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఉమ్మడి ఖాతాలను ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది దీన్ని ఉపయోగించుకోవచ్చు. ఇలాంటి ఉమ్మడి ఖాతాల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బ్యాంకులలో జాయింట్ ఖాతాలను జీవిత భాగస్వామితో కలిసి లేదా పిల్లలతో కలిసి తెరవొచ్చు. స్నేహితులు, వ్యాపార భాగస్వాములతో ప్రారంభించవచ్చు. భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం జాయింట్ ఖాతాలో సభ్యుల సంఖ్యపై నిబంధనలు లేవు. అయితే కొన్ని బ్యాంకులు నలుగురికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. వీటిలో పొదుపు, కరెంట్, ఫిక్సడ్ లేదా రికరింగ్ డిపాజిట్ ఖాతాలు ఉంటాయి. ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) కూడా దేశం



లోని పౌరులతో కలిసి ఉమ్మడిఖాతాను తీసుకునే అవకాశం కూడా ఉంది. జాయింట్ ఖాతాను దానిలోని సభ్యులలో ఎవ్వరైనా నిర్వహించవచ్చు. ఒకరు మరణించిన తర్వాత మరొకరు దాన్ని కొనసాగించే అవకాశం ఉంటుంది. ఖాతాలోని ఏ లావాదేవీకైనా సభ్యులందరి సంతకం తప్పనిసరిగా కావాలి. అలాగే ఖాతాలోని సభ్యులందరూ తమ ఆధార్, పాన్, పాస్ పోర్టు లేదా ఓటరు గుర్తింపు కార్డులను అందజేయాలి. అదనపు భద్రతకోసం ఉమ్మడి ఖాతాకు నామినీకి కూడా నియమించుకోవచ్చు. ఉమ్మడి ఖాతాకు సంబంధించి అందరు సభ్యులకు సమానంగా బాధ్యతలు ఉంటాయి. ఖాతాలోని ఓవర్ డ్రాఫ్టులు, రుణాలు ఇతర వాటికి బాధ్యులుగా ఉంటారు. ఖాతాలోని డిపాజిట్ల ద్వారా వచ్చిన వడ్డీ ఆదాయాన్ని పన్ను విధించడం కోసం ప్రాథమిక ఖాతాదారుకు ఆపాదిస్తారు. సభ్యుల మధ్య ఏమైనా వివాదాలు ఏర్పడితే ఆసమస్య పరిష్కారమయ్యే వరకూఖాతాను స్తంభించవచ్చు. అలాగే మూసివేయడానికి అందరి సమ్మతి అవసరం. ఉమ్మడి ఖాతాను ప్రారంభించడం చాలా సులభం. ముందుగాబ్యాంకుకు వెళ్లి, జాయింట్ ఖాతా దరఖాస్తును పూర్తి చేయాలి. ఖాతాదారులందరి గుర్తింపు, చిరునామా రుజువు, లేటెస్ట్ పాస్ పోర్టు ఫోటోలను అందజేయాలి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.